మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 13.09.2026 | సంపుటి : 01 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 13.09.2026 | Volume : 01 | Issue :255 | Pages : 12 | Cost : 2/- |

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

● నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం ● గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదారాబాద్,సెప్టెంబర్ 12 :** వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మిగతా2లో...



## ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

సర్కారుపై విమర్శలు, చురకలు, జోకులు

ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

సీఎం పాత్రలో తలసాని

మంత్రి ఉత్తమ్ పాత్రలో పల్లా

రెవెన్యూ మంత్రి పొంగులేటిని ఇమిటేట్ చేసిన గంగుల

**హైదారాబాద్,సెప్టెంబర్ 12:**
శాసనసభ నుంచి సస్పెండైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు పోటీగా మాక్ అసెంబ్లీని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం లోపాలను, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రధానంగా మాక్ అసెంబ్లీ ఫోకస్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారీనీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యంగా ఇది సాగింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మిగతా2లో...

# 'ఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదముద్ర

● బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం ● డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ ● పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన ● ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం ● భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు ● ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు ● పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం




**న్యూఢిల్లీ,12 :**భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మం డపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరే షన్ 2026కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావే శానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్‌కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. మిగతా2లో...

## సుద్దాల అశోక్ తేజకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం



2లో

# అందుబాటులోకి హైడ్రా అధికారిక పోర్టల్

ఒకే వేదికపై పౌర సేవల సమాచారం

వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదారాబాద్,సెప్టెంబర్ 12 :** హైడ్రా అందిస్తున్న సేవల వివరాలతో పాటు కార్యకలాపాల సమాచారాన్ని ఒకే వేదికపై తెలుసుకునేలా అధికారిక పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం అధికారిక వెబ్‌సైట్ (https:// hydraa.telangana .gov.in/) ప్రారంభించారు. హైడ్రాకు సంబంధించిన వివిధ సేవలు, అధికార పరిధి, చెరువుల హద్దులు, కాలువల వివరాలు, ప్రభుత్వ భూములు, విపత్తు నిర్వహణ సమాచారం, క్షేత్రస్థాయి కార్యకలాపాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. పోర్టల్‌లో

మిగతా2లో...

# రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు వర్షాలు



**హైదారాబాద్,సెప్టెంబర్ 12 :** తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ మిగతా2లో...

# దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం ● కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు ● ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ



**హైదారాబాద్,సెప్టెంబర్ 12 :** తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు

మిగతా2లో...

## సీఎం రేవంత్‌రెడ్డి అవినీతిని బయటపెడతా...

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదారాబాద్,సెప్టెంబర్12 :**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

మిగతా2లో...

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ



2లో

# ‘దిల్లీ డిక్లరేషన్’కు ఆమోదముద్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) సృష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ‘బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం’ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విబేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి. ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది. వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మాక్ అసెంబ్లీకి మాణిక్‌రావు స్పీకర్‌గా వ్యవహించారు. ఆయా పాత్రలు పోషించిన ఎమ్మెల్యేలు పదునైన విమ ర్శలు చేస్తూనే జోకులు వేస్తూ నవ్వులు కురిపించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాల అమలు చేయకపోవడంతో సీఎం, మంత్రులపై చురకలంటిం చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసారి శ్రీనివాసయాదవ్ ఒదిగిపోయారు. హైదరాబాద్ యాసలో సీఎంపై విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత కీలకమైన విషయాల్లో ఆయన చెప్పిన మాటల ను వ్యంగ్యంగా మాట్లాడుతూ నవ్వులు పూయించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాత్రలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మెరిశారు. ఒక సందర్భంలో ఉత్తమ్ తాను ప్రిపేర్ కాలేదంటూ చెప్పిన విషయాన్ని పల్లా జోకులు జోకులుగా చెప్పి నవ్వించారు. కాళేశ్వరం ప్రాజెక్టుల విషయంలోనూ ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. 22ఏపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రను మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోషించారు. భూములను కొల్లగొట్టేందుకు వేలాది ఎకరాలను 22ఏలో పెట్టారంటూ విమర్శలు గుప్పించారు. మాక్ అసెంబ్లీ లో సీఎం పాత్రధారి తలసాని మాట్లాడుతూ తాము 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నాం.. కానీ 25 ఏండ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని, ఈ సమయంలో ఎప్పుడైనా అమలు చేస్తామంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ తో సమస్య, పార్టీలోసమస్య, చివరకు బీఆర్ఎస్‌తోనూ సమస్యే ఉందన్నారు. ఇలా తనకు ఎన్నో సమస్యలు ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరంతో సహ ప్రాజెక్టులన్నీ నాటి ప్రధాని ఇందిరాగాంధీ నిర్మించినవేనని ఎద్దేవా చేశారు. అందర్నీ తొక్కుకుం టూ ముఖ్యమంత్రి వరకు ఎలా వచ్చాననే విషయాన్ని అడిగితే చెప్తానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. వేసవి కాలంలో ఎన్ని టన్నుల ధ్యానం వచ్చిందో తనకు తెలియదన్నారు. పొంగులేటి పాత్రధారి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును ఇప్పుడు సంపాధించుకోవాలి కదా? అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు తానొక్కడినే కమీషన్లు తీసుకుంటున్నట్టు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ భారతీ కాదు...భూ హారతి చేస్తామన్నారు. సమస్య ఏదైనా సెటిల్ మెంట్ లతోనే పరిష్కారమవుతుందని తెలిపారు. మాక్ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డితోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,

# అందుబాటులోకి హైడ్రా అధికారిక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్ 1070 వివరాలను పొందుపరిచారు. చెట్లు కూలిపోవడం, అగ్ని ప్రమాదాలు, రహదారులపై నీరు నిలవడం, వరదలు, సహాయక చర్యలు, ఇతర విపత్తు పరిస్థితులపై పౌరులు ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు. **ఫైర్ ఎన్‌వోసీకి ఆన్‌లైన్ దరఖాస్తు** హైడ్రా పోర్టల్ ద్వారానే ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. భవన యజమానులు, నిర్మాణదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతోపాటు తమ దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అధికారులు శాఖ డ్యాష్‌బోర్డు ద్వారా దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకునే వీలుంది. భారీ వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచే అవకాశం ఉన్న కీలక ప్రాంతాల వివరాలను అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఏఎంసీ కమిషనరేట్ల పరిధిలోని వాటర్‌లాగింగ్, వరద ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లను చూడొచ్చు. పోర్టల్ ద్వారా లైవ్ రైన్‌ఫాల్ మ్యాప్స్, రోజువారీ వర్షపాతం వివరాలు, వాతావరణ అంచనాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం అందుబాటులో ఉంటుంది. **ఎఫ్‌టీఎల్, చెరువులు, బఫర్ జోన్ల వివరాలు** హైడ్రా వెబ్‌సైట్ నుంచి ‘హెచ్ఎండీఏ లేక్స్ ప్రొటల్’ను నేరుగా సందర్శించి చెరువులకు సంబంధించిన ఫుల్‌ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) వివరాలను తెలుసుకోవచ్చు. చెరువులు, ఇతర జలాశయాల చుట్టూ అమల్లో ఉండే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిబంధనలపై పోర్టల్‌లో సమాచారం అందుబాటులో ఉంటుంది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం, తాజా వివరాలు కూడా పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. హైడ్రా అధికారిక ప్రకటనలు, ప్రెస్ రిలీజ్‌లు, క్షేత్రస్థాయి కార్యకలాపాలు, ముఖ్యమైన ప్రజా సమాచారం కోసం ప్రత్యేకంగా ‘న్యూస్, ఫ్లాస్ న్యూస్’ విభాగాలను ఏర్పాటు చేశారు. దాంతోపాటు భూ భారతి పోర్టల్‌కు హైడ్రా వెబ్‌సైట్‌లో నేరుగా లింక్ అందుబాటులో ఉంది. భూమి కొనుగోలు, ఇతర లావాదేవీలు చేపట్టే ముందు సర్వే నంబర్ లేదా పట్టాదారు వివరాల ఆధారంగా అందుబాటులో ఉన్న భూ రికార్డులను పరిశీలించుకునే అవకాశం ఉంటుంది.

# దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కువకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12** ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చి ంచారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసే ందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూ పకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్య ంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి అవినీతిని బయటపెడతా...

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు చేశారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాపాల చిట్టాను కొడంగల్ వేదిక గా బయటపెడతామని అన్నారు. 20న కొడంగల్‌లో పాం చజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నామని, అదే రోజు కొడంగల్ వేదికగానే ముఖ్యమంత్రి అవినీతిని ప్రజలు ముందు పెడతామని కవిత చెప్పా రు. సిఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతి లో రాటుదేలిన మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందు కంటూ కమల్ హాసన్ లెవల్‌లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆర్‌టిఐ చట్టాన్ని దు ర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సిఎం రేవం త్‌రెడ్డి, హరీష్‌రావు కుమ్మక్కయారని ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్ రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించారని, దానిపై చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా..? అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమ స్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. “స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది” అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... “మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి” అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. “హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది” అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# సుద్దాల అశోక్ తేజకు ‘తెలంగాణ తెలుగు తేజం’ పురస్కారం

**హైదరాబాద్ :సెప్టెంబర్ 12** రాష్ట్ర స్థాయి బుర్ర నర్సమ్మ–లింగారెడ్డి స్మారక ‘తెలంగాణ తెలుగు తేజం’ సాహిత్య పురస్కారం–2026కు ప్రముఖ కవి, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పురస్కార కమిటీ ఛైర్మన్ డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం వెల్లడించారు. ఈ నెల 22న కరీంనగర్‌లో పురస్కార ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టిబిడ్డలు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూ బ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

# హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి సంచలన ఆరోపణలు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 12** హరీశ్‌రావు తన పరపతిని ఉపయోగించి వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. సిద్ధిపేట జిల్లా వెలికట్టి గ్రామంలో హరీశ్‌రావు తన మామ హనుమంతరావు పేరిట 6 ఎకరాల 18 కుంటల అసైన్డ్ భూమిని కొనుగోలు చేశారని, రూ. 12 నుంచి 18 కోట్ల విలువ చేసే ఈ భూమిని 22–ఏ నుంచి తొలగించి పట్టా భూమిగా మార్చుకున్నారని ఆయన ఆరోపించారు. ఇదే భూమిలోనుంచి వెళ్లిన మిషన్ భగీరథ పైపులైన్‌లకు కూడా డబ్బులు తీసుకున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక మెదక్ జిల్లాలోనూ భారీ భూ కుంభకోణం జరిగిందని మంత్రి ఆరోపించారు. సికింద్రాపూర్ పరిధిలో వక్ఫ్ బోర్డు క్లెయిమ్ చేసిన 569 ఎకరాల్లో, 2023 ఎన్నికల షెడ్యూల్‌కు కేవలం 5 రోజుల ముందు 372 ఎకరాలకు పైగా భూమికి ఆర్డీఓ ద్వారా ఓఆర్సీలు ఇప్పించి ఆ భూములను కాజేశారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ఈ అక్రమ భూముల ద్వారా వచ్చిన సొమ్మును ఎన్నికల్లో ఖర్చు చేశారని మంత్రి ఆరోపించారు. నర్సాపూర్ మండలంలోనూ 22–ఏ నిబంధనల నుంచి 112 ఎకరాల భూములను తొలగించి ఒకే కుటుంబానికి కట్టబెట్టారని, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ గెలవకుండా కుట్ర పన్నారని పొంగులేటి తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## రైల్వే డిఆర్ఎం కు వినతి పత్రం అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 12 మన ప్రజా వాణి** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని డిఆర్ఎం కార్యాలయంలో గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు .గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రి కి వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని డిఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఎం ని కోరారు.

## అనారోగ్య బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అంద జేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష..

- 27 మంది లబ్ధిదారులకు రూ.19.62 లక్షల చెక్కుల పంపిణీ



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజక వర్గ ప్రజలకు వైద్యపరంగా ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష లబ్ధిదారులకు అందజేశారు. పలాసలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 19,62,767/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష మాట్లాడుతూ, "అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తాం" అని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని, అవసరమైన సందర్భాల్లో అర్హత కలిగిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూజారి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే శివాజీ అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే గౌతు శిరీష ..

- బాధిత కుటుంబానికి పరామర్శల్లో తండ్రి కుమార్తెలు వచ్చారు.
- అదే గౌతు కుటుంబము గొప్పతనము అని చెప్పక తప్పదు..



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గం పలాస మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ నాయుడు గారి బావగారైన శ్రీకాకుళంకు చెందిన పూజారి కిరణ్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు గౌతు శ్యామసుందర్ శివాజీ ,పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష శనివారము పూజారి కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పూజారి కిరణ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## దళితుల జీవితాలతో రాజకీయాలు చేస్తే సహించం

- ఎమ్మార్పీఎస్ దూలిమిట్ట మండల అధ్యక్షుడు నల్ల రాజేష్ మాదిగ



**మద్దూరు సెప్టెంబర్ 12, ప్రజా వాణి,**దూల్మిట్ట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజేష్ మాదిగ మాట్లాడుతూ దళితులు ఏ స్థాయిలో ఉన్న కులవ్యక్షతో దాడు చేస్తూనే ఉన్నారు దానికి నిదర్శనం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి నుండి నిన్న తెలంగాణ అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కు జరిగిన అవమానం ఎందుకు నిదర్శనం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కి జరిగిన అవమానాన్ని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ పక్షన తీవ్రంగా ఖండిస్తున్నాం నీచమైన చర్య అని భావిస్తున్నాం దళితుల జీవితాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని అధికారం కోసం రాజకీయ పార్టీల మధ్య ఏమైనా గొడవలు ఉంటే మీరు మీరు మాత్రమే చూసుకావాలన్నారు. మీ స్వార్థం కోసం మీ అధికారం కోసం దళితులను వాడుకొని రాజకీయాలు చేయకండి మరోసారి దళితుల ఆత్మగౌరవం దళితులను తక్కువ చేసే కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. తాత మధు నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే రాజకీయంగా బొంద పెడతామని హెచ్చరించారు.

## పైస లేనిదే ఫైలు కదలడం లేదు



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (ప్రజావాణి) మంచాల సెప్టెంబర్ 12** ప్రభుత్వ ఉద్యోగుల కనుసైగల్లో ప్రైవేటు ఉద్యోగులు. అర్హత లేని వారిని ప్రైవేట్ ఉద్యోగులుగా వారికి కనీస డిగ్రీ పాస్ కానీ వారిని నియమించుకోవడం అదేవిధంగా మధ్యవర్తుల బెడద ఎక్కువగా అయింది. ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి చిన్న పనికి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల కంటే ప్రైవేట్ ఉద్యోగులే చలామణి చేస్తున్నారు. డబ్బులు లేకుంటే పని కావడం.గగనమైంది. దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో మండల్ ఆఫీసులో. గ్రామపంచాయతీ మరియు విద్యుత్ ఆఫీసుల దగ్గర కు పేద మధ్యతరగతి వారు ఆఫీస్ లో చుట్టూ వెళ్లడానికి భయపడుతున్నారు. వీరి ఆఫీసులో చుట్టూ తిరగలేక. సామాన్య ప్రజలు. నానా ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది..ఈ విధంగా మధ్యవర్తులు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా చలామణి అవుతుంది...

# జడ్పీటీసి సభ్యులకు ఘన వీడ్కోలు

**చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రజావాణి** :చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జడ్పీటీసీ) సభ్యుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, సీఈవో రవి నాయుడు తదితరులు హాజరై జడ్పీటీసీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తవణంపల్లి జడ్పీటీసీ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ భారతి మధుకుమార్ ఐదేళ్ల పదవీకాలంలో చేపట్టిన ప్రజా సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి గ్రామీణ ప్రాంతాల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పలువురు అభినందించారు. తవణంపల్లి మండలంలోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతుల మెరుగుదల, పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు కూడా




భారతి మధుకుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మహిళా అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడంతో పాటు కుటుంబ, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజాప్రతినిధిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పలువురు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారని తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ భారతి మధుకుమార్ మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మండలంలోని ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించిన అధికారులు, సిబ్బంది, తోటి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మరియు తనపై నమ్మకంతో గెలిపించిన తవణంపల్లి మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సీఈవో రవి నాయుడు తదితరులు భారతి మధుకుమార్‌ను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. అలాగే జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులందరినీ సత్కరించి వారి సేవలను అభినందిస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నూతన చైర్మన్ మరియు పాలకమండలి సభ్యుల విలేకరుల సమావేశం

**పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 12 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలోని వేచి ఉన్న శ్రీ తిరుపతమ్మ గోపయ్య సమేత దేవస్థానం వారు ఏర్పడిన పాలక మండల చైర్మన్ సభ్యులు పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రానికి ముఖ్య అతిథిగా తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు. మరియు పాలక మండలి సభ్యుల పరిచయ వేదిక తిరుపతమ్మ దేవస్థానం సత్రాల నందు కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో సంబోధించిన విషయాలు

1.నూతనంగా ఏర్పడిన పాలకమండలి ఎక్కువ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి వచ్చు భక్తులు ఏ ఇబ్బందులు పడకుండా ఆత్మీయ వాతావరణం లో శ్రీ అమ్మవారి మరియు పరిసర సహ దేవతల దర్శించుకోను విధానం ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టుట

2.దాతల సహకారంతో శ్రీ అమ్మవారి దేవస్థానంలోని వెండి మకర తోరణాలు ఇత్తడి మరియు వెండి వాకీలు దాతలు సహకారాలతో మెరుగు పట్టించటం జరుగుతుంది

3.శ్రీ అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాసం నాలుగు శుక్రవారం సామూహిక 2500 మందితో. దాతలు మరియు ఆలయ సిబ్బంది సహకారాలతో సామూహిక వరలక్ష్మీ వ్రతం సుమారు 2000 మందితో నిర్వహించటం జరిగింది



4.శ్రీ అమ్మవారి గోశాలలో దాతలు నుండి వరిగడ్డి ఉచిత సేకరణ సేకరించడమైనది మరియు గోశాల లోని గోవులు అవసరమైన బోరు వేయడం జరిగింది గోవులకు సౌకర్యం గోవులు రుద్దుకునే బండలు వేయటం జరిగింది గోశాలలో గోవులు గోకుల సౌకర్యం కోసం కొబ్బరి మ్యాట్లువి వేయించడం జరిగింది దేవస్థానం సత్రాలలో భక్తులు సౌకర్య నిమిత్తము దేవస్థానం నిర్వహించడం జరుగుతుంది

5.అమ్మవారి దేవస్థానమునకు దాతలు సహకారంతో దేవస్థానము సంయుక్త రంగులు వేయించడం కార్యక్రమం సుమారు 80 లక్షల రూపాయలతో చేయటం చర్యలు చేపట్టుట

6.అమ్మవారి దేవస్థానం నందు రాత్రివేళ వివాహం చేసుకోను భక్తులు వారి సౌకర్యార్థం దేవస్థానం నందు మేడా మండపంలో వివాహం చేసుకొనుటకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.

7.అమ్మవారి దేవస్థానంలో ఉప ఆలయ సి ప్రతిష్టక అంకమ్మ అమ్మవారికి ఆలయం పై వెండి తపన ఏర్పాటు చేయటం తగు చర్యలు తీసుకోవడం ప్రణాళిక ఏర్పాటు చేయుట.

8.అమ్మవారి దర్శనార్థం విచ్చేసి భక్తులు ప్రధాన దేవత మూర్తులకు. ఎక్కువ సమయం దర్శనం చేసుకొనుటకు ప్రస్తుతము తాత్కాలికంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ని దాతల సహకారంతో శాశ్వత క్యూలైన్ ఏర్పాటు చేయుట తగు చర్యలు చేయుట.

9.ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ అమ్మవారి విశిష్ట విధంగా దాతల సహకారంతో 2027 క్యాలెండర్ భక్తులకు అందించటం తగు చర్యలు చేపట్టటం

ఈ విషయాలు మీద ఈరోజు పాలక మండల చైర్మన్ చుంచు రమేష్ బాబు సభ్యులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ పాలకవర్గ సభ్యులు. పాకాలపాట్టి. అనుసూర్య కల్లూరి శ్రీవాణి .కొలిపాక హైమావతి.పీ. జ్యోత్స్న ప్రియాంక.గుగులోతు .రమేష్ తన్నీరు గోపీనాథ్ శనగవరపు వెంకటేశ్వరరావు. గజ్జి పెద్ద ఆంజనేయులు ఓర్సు సూరమ్మ. కర్నాటి కవిత. సర్పినేనిఅప్పారావు. కాకులపాటి విజయలక్ష్మి. మద్రిబోయిన తిరుపతిరావు.. మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలి

- గత రెండు సంవత్సరాల నుంచి కూటమి ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేయలేదు
- ప్రజా వేదిక లో పెన్షన్లు ఇ స్తామంటే ఒప్పుకోం
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపిక చేయాలి
- చంద్రబాబు, అమి లినేని సురేంద్రబాబు లు తమ ఇంటి నుంచి పింఛన్లు ఇవ్వలేదు
- మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణ్ దుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య




**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 12 మన ప్రజా వాణి** అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కూటమి ప్రభుత్వ ప్రతినిధులకు హెచ్చరించారు. అనంతపురం నగరంలోని హెచ్ ఎల్ సి వద్ద ఉన్న వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ గతంలో గ్రామసభలు నిర్వహించి పెన్షనర్ను సెలెక్ట్ చేసే వారని తర్వాత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన విధంగా పెన్షన్లు ఇచ్చేవారని అది సమంజసం కాదన్నారు. ప్రజా వేదిక కాకుండా సచివాలయాల్లో, ఎంపీడీవో కార్యాలయాల్లో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పార్టీలకు అతీతంగా పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మాజీ ఎంపీ రంగయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికే పెన్షన్లు అందిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు పూర్తయిన అర్హులైన వారికి పింఛన్లు అందలేదన్నారు. కళ్యాణ్ దుర్గం లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గాని చంద్రబాబు గాని తమ ఇంటి నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఒకవేళ ఇవ్వాల నుకుంటే చంద్రబాబు కానుక, అమిల్నేని సురేంద్రబాబు కానుక అని పేర్లు పెట్టుకోవచ్చు అన్నారు. ఇది ప్రజల సొమ్మని ప్రజల కె అందజేయాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు, దీర్ఘకాలిక జబ్బులు తో బాధపడేవారికి, మంచానికి పరిమితమైన వారందరికీ పింఛన్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కూనవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్ణయించడం జరిగింది

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 12.**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం టేకుల బోరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కార్యకర్తల అత్యవసర సమావేశం జరుపుకోవడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి 16/9/2026 బుధవారం న మన కూనవరం మండలం లో పర్యటన ఉంది దాని గురించి ఈరోజు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో కార్యకర్తల నాయకుల సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది మన మండలంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లాలని కొందరు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కునవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు క్లక్టరి ఇన్చార్జి మోసం రాము కోశాధికారి సోమక సత్యనారాయణ కార్యదర్శి బట్టు భాస్కరరావు శ్రీమంతుల సతీష్ నియోజకవర్గ ఎస్టి కార్యవర్గ సభ్యులు సోడి



మధుసూదన్ రావు బండారు శివయ్య బూతు ఇన్చార్జి బోడ వెంకటేశ్వర్లు యూనిటీ ఇన్చార్జి దాసరి నాగేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు మునేశ్వరావు కో యూనిట్ సోడి వీరభద్రం కార్యదర్శి నాసుపల్లి వెంకటేశ్వర్లు బూతు ఇన్చార్జి ఎడ్ల రాంబాబు ఎడ్ల వెంకటేశ్వర్లు యూనిటీ ఇన్చార్జి దాసరి నాగేశ్వరరావు మండల ఎస్టి కమిటీ అధ్యక్షులు కరక సర్వేశ్వరావు



యూత్ ఎల్లంకి వెంకన్న గ్రామ కమిటీ అధ్యక్షులు చిచ్చడి అప్పారావు ప్రధాన కార్యదర్శి దర్మల లక్ష్మణరావు అంజన్ రావు చిన్నబి సోడి సీతయ్య మాడెం సీతారాములు శ్రీమంతుల శ్రీనివాసరావు ముచిక వెంకటేశ్వర్ల కారం రత్తయ్య పోడియం బుచ్చిరాజు నాగిరెడ్డి సింహాద్రి శీను అరవ శేఖర్ తెల్లం పోద్దయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 15 వరకు పెన్షన్ దరఖాస్తుల గడువు



**(ప్రజావాణి) ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12.** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించినటువంటి అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలను తెలిపారు. ఈ విధంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ దరఖాస్తుల సేకరణకు ఈనెల 15 వరకు గడువు ఉందని తెలిపారు అర్హత కలిగిన వారు ఈ అవకాశం వినియోగించుకోగలరని కోరారు...

# ప్రజల కోసం శ్రమిస్తున్న.. . ప్రజల నాయకుడు పోదెం వీరయ్య...

- ప్రజల అభివృద్దే ఆయన లక్ష్యం...
- భద్రాచలంలో ప్రజాదరణ పొందిన గిరిజన నాయకుడు.. వీరయ్య
- ప్రతిపక్షంమైనా.. ప్రజాప్రతినిధిగైన ప్రజాసేవే ఆయన మార్గం...



**భద్రాచలం/మన ప్రజావాణి (12 సెప్టెంబర్ 26):** భద్రాచలం ప్రాంతానికి చెందిన అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడుగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పోదెం వీరయ్య సేవలందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను ఏపీలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ, వాటిని తిరిగి తెలంగాణలో చేర్చాలనే ప్రజా ఆకాంక్ష కోసం ఆయన నిరంతరం పోరాడుతునే ఉన్నారు. ఐదు గ్రామా పంచాయితీల విలీనం కోసం రాజీలేని పోరాటం రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం డివిజన్‌కు చెందిన ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, పురుషోత్తపట్నం, గుండాల, అనే 5 గ్రామ పంచాయతీలను (19 రెవెన్యూ గ్రామాలున్న) పోలవరం ముంపు కారణాల రీత్యా, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసింది.

గతంలో భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలోనే కాకుండా, ఆ తర్వాత కూడా మన భద్రాచలానికి విచ్చేసినటువంటి కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి, ఆయన ఈ ఐదు గ్రామా పంచాయితీల కోసం మరో సారి భద్రాచలం నియోజకవర్గ ప్రజల పక్షాన నిలిచారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై, అలాగే కేంద్ర ప్రభుత్వంపై ఈ ఐదు గ్రామ పంచాయితీలను తిరిగి తెలంగాణలో కలపాలంటూ ఇప్పటి వరకు ఆయన నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. భౌగోళికంగా ఈ గ్రామా పంచాయితీలు భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్నప్పటికీ, పరిపాలనా పరంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం వల్ల స్థానిక గిరిజనులు పడుతున్న ఇబ్బందులను, (ఉదాహరణకు వరదల సమయంలో సహాయం అందకపోవడం, వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏపీ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి రావడం) ఆయన అటు ఏపీకి, ఇటు తెలంగాణ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తూనే ఉన్నారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన వందలాది ఎకరాల భూములు ఏపీ పరిధిలోకి వెళ్లిన పురుషోత్తపట్నంలోనే ఉన్నాయి. ఈ విలీనం వల్ల ఆలయ భూముల పరిరక్షణ, పట్టణ విస్తరణ (డంపింగ్ యార్డ్ వంటి కనీస సదుపాయాల కొరత) తీవ్ర సమస్యగా మారాయని వీరయ్య గతంలో గళమెత్తారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమైన తరుణంలో కూడా ఈ సమస్యను పరిష్కరించాలని ఇరు ముఖ్యమంత్రిలని పోదెం వీరయ్య పలుమార్లు కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున భద్రాచలం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించి, స్థానిక ఆదివాసీల గుండెల్లో చెరగని ముద్ర వేసి సాధారణ ప్రజల గొంతుకగా మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఎప్పటికైనా ప్రజల పక్షానే ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసమే నిలుస్తారు.

# డీజే వద్దు...బాజా ముద్దు

- గణేష్ నవరాత్రుల్లో డీజేలకు అనుమతి లేదు.
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
- గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు



**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 11** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాదరావు స్పష్టం చేశారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.గోదావరిఖని టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లు, యజమానులతో శుక్రవారం పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ మండపాల వద్ద సాధారణ సౌండ్ సిస్టమ్‌ను మాత్రమే వినియోగించాలని సూచించారు.మైక్ సిస్టమ్‌ను రాత్రి పది గంటల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు.పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే సంబంధిత డీజే ఆపరేటర్లు, యజమానులు,మండప నిర్వాహకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీజే ఆపరేటర్లు, యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు

.గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించాలని,అదే సమయంలో పోలీసుశాఖ సూచించిన నిబంధనలను పాటించి సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.డీజేకు దూరంగా ఉండి.. బాజాతో భక్తి భావాన్ని చాటుకుందాం.ప్రశాంత వాతావరణంలో గణనాథుని ఉత్సవాలను నిర్వహిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.

# అప్పుల బాధతో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, ఆర్ఎంపి వైద్యుడు జగన్ ఆత్మహత్య

- ఖర్చులు, ఈఎంఐలు పెరిగిపోవడమే కారణమని సూసైడ్ నోట్
- ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ నాయకులకు విజ్ఞప్తి
- జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తీవ్ర విషాదం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 12 (ప్రజావాణి):** తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, పెరిగిపోయిన అప్పుల భారం తట్టుకోలేక బిఆర్ఎస్ మండల తాజా మాజీ అధ్యక్షుడు, ఆర్ఎంపీ వైద్యుడు సింహాచలం జగన్ (49) ఈరోజు ఉదయం సుమారు 4 గంటల ప్రాంతంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో తీవ్ర శోకాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జగన్ ఆత్మహత్యకు ముందు రాసిన సుదీర్ఘమైన సూసైడ్ నోట్ పలువురు నాయకులకు వాట్సప్ ద్వారా షేర్ చేశాడు. 2019 నుండి 2022 వరకు వెల్గటూర్ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత మండల అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గంలో తిరగడం వల్ల నెలకు రూ. 30 వేల నుండి 35 వేల వరకు తెలియకుండానే ఖర్చు అయ్యేవని పేర్కొన్నారు. ప్రాక్టీస్ తగ్గడంతో ఆదాయం తగ్గి, అప్పులు పెరిగిపోయాయని తెలిపారు.

గత నాలుగేళ్లలో వడ్డీలతో కలిపి రూ. 14 లక్షలు, సర్పంచ్‌గా ఉన్నప్పటి అప్పులు రూ. 4 లక్షలు కాగా, వాటిని తీర్చేందుకు ఇల్లు, క్లినిక్, పర్సనల్ లోన్లు తీసుకున్నట్లు వివరించారు. నెలకు రూ. 70 వేలకు పైగా ఈఎంఐలు కట్టాల్సి రావడం, వాటి కోసం మళ్లీ బయట అప్పులు చేయడంతో ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించి న డబ్బును కుటుంబానికి, పిల్లల హాస్పిటల్ ఖర్చులకు ఉపయోగించలేకపోయానని, కేవలం పార్టీ తిరుగుళ్ళు, ఈఎంఐలకే ధారపోశానని సూసైడ్ నోట్‌లో తీవ్ర మనస్తాపం చెందారు.

నా కుటుంబాన్ని, పిల్లలను ఆదుకోండి:

నా భార్య పల్లవి ఆరోగ్యం బాగుండటం లేదు, నా పిల్లలు సంజన (11), సుధాంష్ (5) ఇంకా చిన్నపిల్లలు. నేను లేకపోతే వారు అనాథలవుతారు. దయచేసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సార్, కేసీఆర్, కేటీఆర్ గార్లతో మాట్లాడి నా కుటుంబాన్ని ఆదుకోవాలి అని జగన్ వేడుకున్నారు. అంతేకాకుండా, స్థానిక పార్టీ నాయకులు, గ్రామస్తులు, బంధువులు తన కుటుంబానికి అండగా నిలవాలని ప్రార్థించారు. తనకు అప్పులు ఇచ్చిన వారు కొంతకాలం ఓపిక పట్టాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

రాజకీయ ప్రస్థానం:

1998లో RMP వైద్యుడిగా సేవలు ప్రారంభించిన జగన్, 2001, 2006 లలో వార్డు మెంబర్‌గా, 2013లో గుల్లకోట సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుతం BRS) లో చేరారు. హుజూరాబాద్ ఉపఎన్నికల సమయంలో ఆయనకు ఎండపల్లి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఎంతో చురుగ్గా ఉండే జగన్ అకస్మాత్తుగా ఆత్మహత్యకు పాల్పడటంతో గుల్లకోట గ్రామంలో, ఎండపల్లి మండల బిఆర్ఎస్ వర్గాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మొక్కను కాదు... పర్యావరణాన్ని పెంచుదాం!

- ఇంటివద్దే వేప మొక్కల పెంపకం -- ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్న అడుగు
- పచ్చదనం కోసం ప్రతి ఇంటా మొక్కలు నాటాలని పర్యావరణ ప్రేమికుల పిలుపు



**కూకట్పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):** పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటాలని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. తాజాగా ఇంటి ఆవరణలో పెరుగుతున్న వేప మొక్కలు ఆకట్టుకుంటున్నాయి. చిన్న స్థలంలోనే పలు వేప మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతుండటంతో స్థానికులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు.వేప చెట్టు పర్యావరణానికి ఎంతో ఉపయోగకరమైన మొక్కగా గుర్తింపు పొందింది. ఇంటి పరిసరాల్లో వేప మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించవచ్చని పలువురు పేర్కొంటున్నారు."ప్రతి ఇంటా కనీసం ఒక మొక్క నాటాలి.. మొక్కను సంరక్షించడం మనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రజలు పచ్చదనం పెంపొందించేందుకు ముందుకు రావాలని కోరుతున్నారు.

# లింగాపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంపై అవగాహన

- అంగన్వాడి సూపర్వైజర్ రేణుక



**మద్దూరు సెప్టెంబర్ 12, ప్రజా వాణి,**లింగాపూర్ గ్రామంలో పోషణ మాసం ప్రోగ్రాం సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీలో అందించే బాలామృతాన్ని తప్పకుండా పిల్లలకు తినిపించాలని దానివల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని బరువు కూడా పెరుగుతారని తెలియజేశారు ప్రతిరోజు ఆకుకూరలు పండ్లు పాలు మరియు చిరుధాన్యాలు ఉపయోగించాలని తెలిపారు. మునగాకు కరివేపాకు లాభాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నా రెడ్డి నారాయణ రెడ్డి,సెక్రటరీ సెక్రటరీ స్వామినాథ రెడ్డి,వార్డ్ మెంబర్ దువ్వల జ్యోతి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఉమాదేవి,అంగన్వాడి టీచర్ జ్యోతి, విజయ,గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు దసరా నుంచి కొత్త పింఛన్లు?

- లబ్ధిదారులకు రేవంత్ సర్కార్ శుభవార్త.
- దరఖాస్తుల స్వీకరణ గడువు సెప్టెంబర్ 15 వ రకు పొడిగింపు.
- రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల కొత్త పింఛన్లు మంజూరు.
- దసరా నుంచి పింఛన్ల పంపిణీ..?
- వృద్ధుల-బీడీ కార్మికుల పింఛన్ల మాటేంటి.
- వృద్ధుల బీడీ కార్మికుల ఓట్లు ప్రభుత్వానికి అవస రం లేదా..?
- రాబోయే ఎన్నికలలో మా ఓట్లు కేసిఆర్ కే అంటున్న వృద్ధులు బీడీ కార్మికులు.

**సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న లబ్ధిదా రులకు రేవంత్ రెడ్డి , సర్కార్ శుభవార్త చెప్పింది. దసరా పండుగ కానుకగా అర్హులైన పేద లకు కొత్త పింఛన్లను అందించేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు తెలిసింది. ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేయాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర వ్యాప్తం గా సుమారు 2.50 లక్షల కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి నేరుగా అధికారుల బృందం వెళ్లనుంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి, నిజమైన అర్హతలను పరిశీలించి తుది జాబితా ను సిద్ధం చేయనున్నారు. ఆగస్టు 9




నుంచి ప్రారంభ మైన ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గడువు ను సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. వివిధ వర్గాల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు అధి కారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

దసరా నుంచి పింఛన్ల పంపిణీ...?

అర్హత సాధించిన లబ్ధి దారులకు దసరా పండుగ నుంచి పింఛన్ సొమ్మును అందించడానికి ప్రభుత్వం సర్వసన్నద్ధమైంది. దీని కోసం అవసరమైన బడ్జెట్ ను కూడా ఇప్పటికే కేటా యించారు. దివ్యాంగులు , డయాలసిస్ రోగులు , ఫైలేరియా బాధితులు , చేనేత అలాగే గీత కార్మికులు , వితం తువులు , ఒంటరి మహిళల దరఖాస్తులను ప్రాధాన్యత వారీగా పరిశీలిస్తున్నారు. వితంతు పింఛన్ల కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం , ఒంటరి మహిళలకు కోర్టు ఉత్తర్వులు లేదా ఏడాది కాలంగా ఒంటరిగా ఉంటున్నట్లు రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. అయితే కొన్ని వర్గాలకు ధ్రువీకరణ పత్రాల జారీలో ఎదురవుతున్న ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకుని , సర్టిఫికెట్లు లేకపోయినా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.

వృద్ధుల-బీడీ కార్మికుల పింఛన్ల మాటేంటి.




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలో వృద్ధుల బీడీ కార్మికుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల జాబితాలో వారికి స్థానం కల్పించకపోవడం పట్ల వృద్ధులు బీడీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధుల ఓట్లు అవసరం లేదా..? బీడీ కార్మికుల ఓట్లు కూడా అవసరం లేదా..? లేదా అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నారు. వృద్ధుల బీడీ కార్మికుల ఓట్లతో గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం. నూతన జాబితాలో వారికి స్థానం కల్పించి వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో వృద్ధుల బీడీ కార్మికుల ఏ ఒక్క ఓటు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యమని , గత ప్రభుత్వం కేసీఆర్ మమ్మల్ని గుర్తించి మాకు పెన్షన్లు మంజూరు చేశారు కాబట్టి కెసిఆర్ కే మా ఓటు వేస్తామని హెచ్చ రిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి కొడుకులు సరిగా పట్టించుకోని వృద్ధుల పట్ల ప్రభుత్వానికి ఇంత పక్షపాతం ఎందుకని ,అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీడీలు చేస్తూ జీవనం సాగిస్తున్న వేల కుటుంబాలు రోడ్డున పడతాయని , అలాంటి బీడీ కార్మికుల జీవితా లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బీడీ కార్మికుల కూడా నూతన పెన్షన్లు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా ఉద్యమాల ధృవతార సీతారాం ఏచూరి

- సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం బెజ్జంకి మండల కమిటీ నివాళులు



**బెజ్జంకి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి)**సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మహోన్నత నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా సీపీఎం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని సీపీఎం నాయకులు తెలిపారు. విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు.కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అద్భుతమైన వక్తగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ,సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంగా ఎల్లయ్య, బోనగిరి లింగం, బండి చంద్రయ్య, గాజ లక్ష్మణ్, కుంట సత్తయ్య, ఇంగే నర్సింగరావు, గాజ రాజు, రాయమల్లు, రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- బి జె వై ఎం నాయకులు మనోజ్ కుమార్




**మద్దూరు సెప్టెంబర్ 12, ప్రజా వాణి,** విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడంతో పూర్వ ఎబివిపి నాయకులు మనోజ్ కుమార్ ను పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజల గొంతులను ముందస్తు అరెస్టులతో నొక్కాలని చూస్తే ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.మద్దూరు పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరుసగా ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా విద్యార్థుల గొంతులను నొక్క లేరని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న వారి సంకల్పాన్ని నిర్బంధాలు ఎప్పటికీ దెబ్బతీయలేవనీ అన్నారు.ఎన్ని నిర్బంధాలు, అరెస్టులు చేసినా మేము వెనక్కి తగ్గేది లేదనీ స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఒక హక్కు అని,ఆ హక్కును ఎవరూ కాలరాయలేరనీ"ఆయన అన్నారు.ప్రభుత్వం అణచివేత ధోరణులను వీడనాడాలని అన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉడకని కోడిగుడ్లు!

- గర్భిణీలకు అందాల్సిన ఆహారంలో నిర్లక్ష్యం?
- తినలేక రోగులు డస్ట్ బిన్ లో పడేసిన వైనం.






**సిరిసిల్ల, ప్రజావాణి** సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, రోగులకు అందించాల్సిన ఆహారంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవ్వాల్సిన కోడిగుడ్లు సరిగా ఉడకకపోవడంతో రోగులు, గర్భిణీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆహారాన్ని నిర్ణీత మెనూ ప్రకారం సరైన సమయానికి, నాణ్యతతో అందించాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా, ఆహారం తీసుకోలేక కొందరు రోగులు కోడిగుడ్లను డస్ట్‌బిన్‌లో పడేసినట్లు సమాచారం. గర్భిణీలకు అందించే ఆహార విషయంలో ఇలాంటి నిర్లక్ష్యంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని మెనూ పాటిస్తూ ఆహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

### రోగులకు ఆహారం అందిచడం లో కాంట్రాక్టర్ విఫలం.



సిరిసిల్ల ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ లకు ఇవ్వాల్సిన కోడిగుడ్లలో నిర్లక్ష్యం వహిస్తూ ఉడికి ఉడకని కోడిగుడ్లు అందిస్తూ న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని అందులో కొంత మేరకు ఆహారాన్ని అందిస్తున్నారని ఆరోపించారు.కలెక్టర్ స్పందించి గర్భిణీ స్త్రీ లకు రోగుల కు అందిచల్సిన ఆహారం విషయం లో నిర్లక్ష్యం వహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాకేష్ కోరారు.

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్**

# లక్షెట్టిపేటలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12 (సక్రమ ప్రజావాణి):**లక్షెట్టిపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం లక్షెట్టిపేటలో నిర్వహించారు. ఈ సమావేశానికి లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, మండలంలోని సర్పంచులు కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, చల్ల నాగభూషణం, పయ్యాల దేవేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

- మండపాల నిర్వాహకులు పోలీసు, విద్యుత్ శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.
- సిరిసిల్ల పట్టణంలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్ లో పోలిసుల సమావేశం.





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజావాణి** గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సిరిసిల్ల పట్టణ పోలీసులు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో సిరిసిల్ల పట్టణంలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్‌లో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలకు,వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పూజా కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, సౌండ్ సిస్టమ్ వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్ణీత సమయం తర్వాత శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని స్పష్టం చేశారు.గణేష్ నిమజ్జన సందర్భంగా నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసు శాఖ సూచనలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్ఐ గణేష్‌తో పాటు విద్యుత్ శాఖ ఏ.డీ. అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తాళ్లపేటలో ప్రత్యేక విచారణ కార్యక్రమం



**దండేపల్లి, సెప్టెంబర్ 12 (సక్రమ ప్రజావాణి):**దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి శనివారం ప్రత్యేక విచారణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.ఆర్. ప్రసాద్, సీనియర్ సహాయకుడు అరుణ్, రెవెన్యూ పరిశీలకుడు భూమన్న, పంచాయతీ కార్యదర్శి స్వప్న గారు తాళ్లపేట ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, రాజుగూడ సర్పంచ్ జైనేని రాజవ్వ--భీమయ్య, గ్రామ పంచాయతీ అధికారి తిరుమల పాల్గొన్నారు.అలాగే గ్రామస్థాయి అధికారులు పుష్పలత, జ్యోతి, పద్మ, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నంగునూరు మండలం స్థాయి (ఎస్ జీ ఎఫ్) పోటీల్లో వివిధ పాఠశాలల క్రీడాకారుల సత్తా

**ప్రజావాణి,నంగునూరు సెప్టెంబర్ 12:**"చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి.. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతారు" అని నంగునూరు సర్పంచి మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులు పేర్కొన్నారు.

నంగునూరులో శుక్రవారం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి గందె రాజమౌళి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సనాదుల బాల పోచయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గాడిపల్లి వెంకటలక్ష్మి, పోటీల బహుమతులకు విరాళం అందించిన పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి, నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.

**క్రీడా ప్రతిభను వెలికితీయాలి**

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపే లక్ష్యంగా కాకుండా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని పేర్కొన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్రీడల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని కోరారు.

**విజేతలకు బహుమతులు**

రోజంతా ఉత్సాహంగా సాగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి నంగునూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల సత్తా**

కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖోలో పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు






పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నంగునూరు మండల స్థాయి క్రీడా పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలతో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ముగిశాయి. ఈ నెల ఒక్కో క్రీడను ఒక రోజు చొప్పున మూడు రోజులు నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ నెల రెండవ తేదీన వాలీబాల్ పోటీలను నర్మెట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రారంభించారు. ఈ నెల మూడవ తేదీన జరగవలసిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డాయి. తిరిగి ఈ పోటీలను శుక్రవారం నంగునూరులో నిర్వహించారు. అన్ని విభాగాల్లో కలిపి ఖోఖో పోటీలో 33 జట్లు, వాలీ బాల్ పోటీలో 28 జట్లు, కబడ్డీ పోటీలో 33 జట్లు పాల్గొన్నాయి. మండల క్రీడా సమాఖ్య కార్యదర్శి, నంగునూరు ఉన్నత పాఠశాల శారీరక విద్యా ంచాలకుడు(ఫిజికల్ డైరెక్టర్- పీడీ) గందె రాజమౌళి ఆధ్వర్యంలో పీడీలు లలితాభవాని(పాలమాకుల), దర్శనాల రాజ్ కుమార్ (గట్లమల్యాల), భాగ్యలక్ష్మి (నర్మెట) జ్యోతి(రాజగోపాలపేట), శారీరక విద్యా ఉపాధ్యాయులు(ఫిజికల్ విద్యా ఉపాధ్యాయులు- పీఈటీలు) తడకంటి రాజు(మగ్దుంపూర్), నరేశ్(టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి), కట్ట రమేశ్(బద్దిపడగ), శారద(కేజీబీవీ నర్మెట) ఈ క్రీడలను నిర్వహించారు.క్రీడలను పలు పాఠశాలల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.

**జూనియర్ విభాగం**

కబడ్డీలో..బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

వాలీబాల్:

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం పొందాయి.

ఖో-ఖో:

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నంగునూరు ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి.

**సీనియర్ విభాగం**

కబడ్డీ:

బాలుర విభాగంలో నంగునూరు ఉన్నత ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో కేజీబీవీ నర్మెట ప్రథమ స్థానం, రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

వాలీబాల్:

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

ఖో-ఖో:

బాలుర విభాగంలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత ద్వితీయ స్థానం పొందింది.

**విజేతలకు అభినందనలు**

మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు, జట్లకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలెప్పుడు...?

- పదవులు వచ్చేదెప్పుడు..?
- మండల జిల్లా స్థాయి నాయకుల ఎదురు చూపులు...!
- కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించింది మండల జిల్లా స్థాయి నాయకులే...!
- పదేళ్లుగా పార్టీని పట్టుకొని వున్నారు.
- కొంత మంది స్వార్థపరులు పదవుల కోసం వెళ్లిపోయారు.
- పార్టీకోసం ఏళ్లపాటు ఇబ్బందులు ఎదుర్కొంటోళ్లు ఎందరో..
- వాళ్లే పార్టీని అధికారం లోకి రావడంలో కీలక పాత్రదారులు.
- జిల్లా నాయకులు మండ లాల నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి.
- మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలే పార్టీకి బలం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడయ్యాక పకడ్బందీ పనులు.
- పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మూడేళ్ల కష్టం.
- పార్టీ అధికారంలోకి వస్తే 10 ఏళ్ల త్యాగానికి ఫలితంగా మరింత కృషి.
- ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్ల గడుస్తున్న పరిషత్ ఎన్నికలు లేక పోవడంతో ఆందోళన.
- ఎమ్మెల్యేలు గెలవడంలో మండల జిల్లా స్థాయి నాయకుల కీలక పాత్ర.




**సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి హైదరాబాద్ తన్న 32 జిల్లాల కాంగ్రెస్ నాయకులు ఎంతో కష్టపడ్డా పదేళ్ల బిఆర్ఎస్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను అనుసరించి ఆడు తీసుకెళ్లారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఆకట్టుకోగలిగారు. ముఖ్యంగా సిఎం, రేవంత్ రెడ్డి విన్నతంగా సేవలు చేశారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ మీద సమ్మకాన్ని పెంచారు. దాంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ను మట్టి కరిపించారు. పార్టీ గెలుపుకు జిల్లా , మండల స్థాయి నాయకులు సేవలందించారు. ఎలాగైనా పార్టీని గెలిపించాలన్న లక్ష్యంతోజిల్లా మండల గ్రామస్థాయి నాయకులు అహర్నిశలు కృషి చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రెండున్నరేళ్లు గడిచి పోయాయి. ఇప్పుడిప్పుడే పూర్తిస్థాయి పార్టీ పదవుల పంపకాలు పూర్తవు తున్నాయి. ఇంతకాలం పార్టీ పదవుల కోసం ఎదురుచూస్తున్న వారికి కొంత ఊరట కట్టినా, ప్రభుత్వ పరమైన పడవుల కోసం , జిల్లా మండల స్థాయి నాయకులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వానికి ఇంకా కేవలం రెండున్న సంవత్సరాల సమయం మాత్రమే ఉంది. వచ్చే ఎన్నికలలో కూడా గెలవాలంటే మండల జిల్లా స్థాయి నాయకులకు పదవులు అందాల్సిన అవసరం ఉంది. ఆరు నెలల క్రితం వంచాయితీ ఎన్నికలు. నిర్వహించి నప్పుడే పంచాయితీ, పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ ఊహించారు. కాని అది జరగలేదు. కేవలం పంచాయితీ ఎన్నికలు మాత్రమే నిర్వహించారు. నెల రోజుల వ్యవధిలోనే మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేశారు మరో నెల రెండు నెలలలో పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ప్రభుత్వం ఆలస్యం చేసింది. దాంతో తెలంగాణలో సర్ ప్రక్రియ మొదలైంది. అది ఇంకా పూర్తి కాలేదు. అది పూర్తయినట్లు ఎన్నికల సంఘం ఎప్పుడు ప్రకటిస్తుందో , ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తుందో అని నాయకులు ఎదురుచూస్తున్నారు. నిజానికి పంచాయతీ , మున్సిపల్ ఎన్నికలతో పాటే పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులు అందేవి. ఇంకా ఆలస్య మౌతుందడంతో నాయకులో నిస్తేజం ఆవహించే అవకాశం లేకపోలేదు. ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టాలంటే సర్ ప్రక్రియ పూర్తి కావాలి. తర్వాత మళ్లీ కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలి. ఆ తర్వాత గానీ పరిషత్ ఎన్నికలు నిర్వహించ లేము. అవన్నీ ఎప్పుడు పూర్తవుతాయి..? తమకు పదవులు ఎప్పుడు వస్తాయి..? అని కాంగ్రెస్ నాయకులు మధన పడుతున్నారు. పదేళ్ల పాటు కాంగ్రెస్ నాయకులు అధికారానికి దూరంగా వున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలు జరుగుతాయి , పదవులు అందుతాయని మండల , జిల్లా నాయకులు అశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి వైపుగా ఎలాంటి ప్రకటనలు రావడం లేదు. కనీసం పార్టీ వైపు నుండైనా భరోసా కల్పించడం లేదు. దాంతో పార్టీకోసం పని చేస్తున్న పదవులు అందుతాయా..? లేదా..? అనే అనుమానాలు తొంగి చూస్తున్నాయి. అసలు పంచాయితీ ఎన్నికల తోపాటే పరిషత్ ఎన్నికలు పూర్తి చేస్తే బాగుండేవన్న అభిప్రాయం వక్తమౌతోంది. పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం , కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు గెల్చు కోవడంతో కాంగ్రెస్ పార్టీలో ఎక్కడలేని ఉత్సాహం నిండింది. ఆ ఊపులో చేపట్టిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరశాతానికి పైగా మున్సిపాలిటీలు కైవశం చేసుకున్నారు.

కేవలం 15 మాత్రమే బిఆర్ఎస్ , బిజెలు గెలచుకున్నాయి. అదే సమయంలో మండల , జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగే కనీసం 25కు పైగా జడ్పీలు గెల్చుకునే అవకాశం వుండేవి. వుండేవి. 500 మండలాలైనా కాంగ్రెస్ గెల్చుకునేది. కాని ఇప్పుడు పరిస్థితులు ఎలా వున్నాయన్నది "నాయకులే అంచన వేయలేకపోతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణం కనిపించడం లేదు. పంచాయతీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ బిజెపిల మాటలు జనం పట్టించుకోలేదు పైగా కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులు పక్కన పెట్టిన రికార్డు స్థాయిలో వరి ఇతర పంటల దిగుబడి వచ్చాయి. కేవలం యూరియా కొరత ఎంత ఎదురైనా, పంటలు పుష్కలంగా పండడంతో ప్రభుత్వం మీద పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. పైగా ప్రభుత్వమే సన్నాలు పండించమని ప్రోత్సహించడంతో పాటు గిట్టుబాటు ధర ఇస్తూ అదనంగా రూ. 500 బోనస్ కూడా ఇచ్చింది. అప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేశారు. దాంతో తెలంగాణ పల్లె జనం రైతులు అంతా కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారు. పంచాయతీ ఎన్నికలు , మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారు. కాని ఇప్పుడు పరిస్థితులు కనిపించలేదు. ఓ వైపు రైతులు ఈసారి ఎల్ ని వో ప్రభావంతో నీళ్లు అందడం లేదు. కరంటు సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు. పైగా వరి వెయ్యొద్దని ప్రభుత్వం సూచించింది. ప్రత్నామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరింది. గతంలో బిఆర్ఎస్ అనే మాట చెపితే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకి వస్తే వరి రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఆ మాట ప్రజలు బాగా నమ్మారు. ఇప్పుడు రైతు భరోసా పూర్తి స్థాయిలో అందరం లేదు. రెండున్నరేళ్లలో రెండుసార్లు మాత్రమే రైతు భరోసా అందింది. ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదు. కనీసం పించన్లు పెంచలేదు. అయితే ఇందిరమ్మ ఇండ్లు గట్టెక్కిస్తాయన్న నమ్మకంతో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వ్యవ హారంలో ఏదైనా తేడాలు వస్తే మొదటికే మోసం వస్తుందని జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు ఆందోళన చెందు తున్నారు.

# హైదరాబాద్‌కు శాపంగా గత BRS ప్రభుత్వ పదేళ్ల పాలన...



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం (ప్రజావాణి) సెప్టెంబర్: 12** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే . మల్ రెడ్డి రంగారెడ్డి గారి. మాటల్లో డల్లాస్, లండన్ అంటూ అరచేతిలో వైకుంఠం చూపించారు..రాష్ట్రంలోని సగం జనాభా హైదరాబాద్, రంగారెడ్డిలోనే ఉంది... చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ తెచ్చిన "క్యూర్-2026" బిల్లు.. బిల్లులోని అంశాలన్నీ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి... సమన్వయ కమిటీ నెలరోజులకోసారి పర్యవేక్షించాల్సిన అవసరముంది...

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు...

క్యూర్ బిల్లుపై శాసనసభావేదికగా చర్చలో మాట్లాడిన ఎమ్మెల్యే.... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను లండన్ , డల్లాస్ చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు ఆరోపించారు. హైదరాబాద్ నగరం కోసం డెబ్భైఏళ్లలో ఎవరూ ఆలోచించని రీతిలో... ఎంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు క్యూర్ బిల్లు తెచ్చారని ఆయన చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చలో భాగంగా మల్‌రెడ్డి రంగారెడ్డి గారు మాట్లాడారు. డెబ్భై ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరం కోసం చట్టం చేసిన నాటికి, ఇప్పటికీ పదిరెట్ల జనాభా పెరిగిందని.... తెలంగాణ జనాభాలో సగం మంది హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే నివాసం ఉంటున్నారని ఆయన చెప్పారు. మారిన పరిస్థితులకనుగుణంగా ప్రజలకు సమగ్ర పరిపాలన అందించే లక్ష్యంతో సీఎం రేవంత్ గారు తెచ్చిన ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తే... నగర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. నగరం నలువైపులా విస్తరిస్తున్న తరుణంలో జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేయటం గొప్పనిర్ణయంగా మల్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ నాయకులు మాటలు చెప్పటానికే సరిపోయిందని... వారిలాగా కాకుండా తీసుకున్న ప్రతీనిర్ణయాన్ని పకడ్బందీగా అమలుచేయాల్సిన అవసరముందన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాలు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండదన్న మల్‌రెడ్డి... బిల్లులో పేర్కొన్నట్టుగా మూడ్నెళ్లకోసారి కాకుండా ప్రతీనెలా సమన్వయకమిటీ పర్యవేక్షిస్తే ఉత్తమమని సూచించారు. నిర్దేశించుకున్న సమన్వయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారయంత్రాంగాన్ని నడిపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ బిల్లులోని అంశాన్నీ పూర్తిస్థాయిలో అమలైతే నగరవాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు.

# ఓటర్ జాబితాలో తప్పులను తప్పక సవరించుకోవాలి

- బెజ్జంకి తహసీల్దార్ శ్రీకాంత్



**బెజ్జంకి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామం లోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ఓటర్ జాబితా సవరణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని తప్పులు ఉంటే సవరించుకోవాలని సూచించారు.18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆయేషా, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సర్పంచ్ కవిత-రత్నాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్, బీఎల్ఓలు వెంకటలక్ష్మి, వేణు, పాలకవర్గ సభ్యులు పాకాల శ్రీనివాస్ రెడ్డి, లింగాల అర్జున్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు ప్రసాదం పంపిణీ



**చిలిపి చెడు.సెప్టెంబర్ 12 ప్రజావాణి** మెదక్ జిల్లా చిలిపిచేడు మండలం చండూరు గ్రామంలో శనివారం ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామికి సింధూర కార్యక్రమం నిర్వహించారు శ్రావణమాసం ముగింపు సందర్భంగా హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది శ్రావణమాసంలో ప్రతిరోజు భజన మండలి వారు భజన కార్యక్రమం నిర్వహించారు శనివారం సింధూరం పూజలు తదితర కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో హనుమాన్ మండలి భజన మండలి సలహాదారుడు సాయి రెడ్డి గారి వెంకటరెడ్డి సర్పంచ్ శేషాద్రి ఉపసర్పంచ్ వెంకటేశం సభ్యులు శంకర్ రెడ్డి లింగం సాయిబాబా మల్లేశం రమేష్ విజయ్ దశరథ్ లక్ష్మణ రాజు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ప్రసాదం పంపిణీ నిర్వహించారు చండూరు గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంది

# ఓటు హక్కును కాపాడాలి 22A భూవ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలి

- మీడియాతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే





**కూకట్‌పల్లి విలేజ్, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):**కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ూ×= ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

దొంగ ఓట్లు, మరణించిన వ్యక్తుల పేర్లు ఉంటే నిబంధనల ప్రకారం తొలగించాలని, అయితే నిజమైన ఓటర్ల పేర్లను మాత్రం తొలగించవద్దని అన్నారు. గత రెండు నెలలుగా ఓటర్ల జాబితా విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా ఇంటింటికీ వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని, అవసరమైతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

22ఏ భూములపై సమగ్ర విచారణ

రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్, భూవ్యవహారాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో విలువైన ప్రైవేట్ భూములను 22ఏలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రైతుల భూముల హక్కులు, పత్రాలు, రిజిస్ట్రేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. భూ అక్రమాలపై విజిలెన్స్, సంబంధిత దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని అన్నారు. ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ ఆస్తులుగా చూపించే ప్రయత్నాలు జరిగాయా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు.

భూవ్యవహారాల్లో ఎవరి పాత్ర ఉంది, ఏ పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిగాయి, ఎవరి ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకున్నారనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందు వెల్లడించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులు ఎవరైనా ఉంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి విచారణకు ఆదేశించాలని కోరారు.

"ఓటు హక్కు అయినా.. భూమి హక్కు అయినా ప్రజలకు అన్యాయం జరగకుండా కాపాడటమే మా లక్ష్యం" అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.

# రైతులకు చేరువగా 'జైకిసాన్ జంక్షన్'

- చౌడేపల్లిలో జువారి కంపెనీ రిటైల్ ఔట్‌లెట్ ప్రారంభం.. వ్యవసాయ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లు



**మన ప్రజావాణి చౌడేపల్లి, సెప్టెంబరు 12** రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను ఒకే వేదికపై అందించేందుకు జువారి కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సొంత రిటైల్ ఔట్‌లెట్ 'జైకిసాన్ జంక్షన్' చౌడేపల్లిలో శనివారం ప్రారంభమైంది. మండల కేంద్రంలోని పుంగనూరు రోడ్డులో బోయకొండ ఆర్చ్ ఎదురుగా ఉన్న వరదా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఔట్‌లెట్‌ను జువారి డిప్యూటీ మేనేజర్ శివప్రసాద్‌రెడ్డి, నాన్ బల్క్ కో-ఆర్డినేటర్ లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, అవసరమైన సాంకేతిక సహకారం అందించడమే జైకిసాన్ జంక్షన్ లక్ష్యమన్నారు. డ్రిప్ ఎరువులు, మల్చింగ్ షీట్లు, డ్రిప్ లేటరల్స్‌తో పాటు వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా ఉత్పత్తులపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్లు కల్పించినట్లు వెల్లడించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంతో పంటలపై ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంటల సమగ్ర యాజమాన్యంపై దృష్టి సారించాలని సూచించారు. రసాయనిక, డ్రిప్ ఎరువులతో పాటు జువారి కంపెనీకి చెందిన శక్తిమాన్, బయో20, స్మార్ట్ సొల్యూషన్ వంటి సేంద్రియ ఉత్పత్తులు, న్యూట్రియంట్స్‌ను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన రైతులు, మీడియా ప్రతినిధులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేష్, అకౌంటెంట్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్పి "కవిత"కు ఉత్తమ విద్యా పురస్కారం..

- మేచరాజుపల్లి స్కూల్ కాంప్లెక్స్ లో ఘనంగా సన్మానం





**ప్రజావాణి,నెల్లికుదురు:**మండల కేంద్రం నెల్లికుదురు ఎమ్మార్సీ లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి) గా విధులు నిర్వహిస్తున్న బైరు కవితకు ఇటీవల జరిగిన గురుపూజోత్సవం పురస్కరించుకొని విద్యాశాఖ ఉత్తమ పురస్కారం ప్రకటించింది.ఈ మేరకు ఎంఈఓ ఆంగోతు రాందాస్ స్థానిక గౌట్ హైస్కూల్లో నిర్వహించిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో కవితను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి,మెమెంటో,ప్రశంసా పత్రం ఉత్తమ పురస్కారం అందజేశారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన కవిత విద్యాశాఖలో సి ఆర్పి గా 2012 నుంచి విశేష సేవలు అందిస్తోంది. మొదట రాజుల కొత్తపల్లి క్లస్టర్లో సిఆర్పి గా పని చేసిన కవిత ప్రస్తుతం మేచరాజుపల్లి హై స్కూల్ కాంప్లెక్స్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు విద్యాశాఖకు చెందిన డీఈవో ఎంఈఓ ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు విద్యాసంబంధ విషయాలు కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ, కాంప్లెక్స్ హెచ్ఎం కు సహాయకురాలుగా ఉంటూ, సమర్థవంతంగా విధులు నిర్వర్తించడంతో కవితకు విద్యాశాఖ ఉత్తమ పురస్కారానికి ఎంపిక చేసి అందజేసింది.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత సిఆర్పి కవిత మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్స్ పరిధి పాఠశాలల హెచ్ఎంలు,ఉపాధ్యాయుల సహకారంతో నే సిఆర్పి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించానని అవార్డు రాకతో సంతోషం వ్యక్తం చేస్తూ మరింత బాధ్యత పెరిగిందని వినమ్రతతో తెలిపారు.

కాంప్లెక్స్ లో కవితకు ఘన సన్మానం..

నెల్లికుదురు మండల స్థాయిలో ఉత్తమ సిఆర్పి గా ఎంపికై అవార్డు అందుకున్న కవితను ఆమె సి ఆర్ పి గా విధులు నిర్వర్తిస్తున్న మేచ రాజుపల్లి జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కవితను అభినందించారు. మరెన్నో అవార్డు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటే మన భవిష్యత్తు అధికారులుకు సహకరించి మీ ఓటు హక్కును కాపాడుకోండి: బిఎల్ఓలు సుహాసిని, లహరి



**కూకట్పల్లి విలేజ్ ( ప్రజావాణి) సెప్టెంబర్ 12** కూకట్పల్లి వార్ కార్యాలయంలో సార్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది, అందులో భాగంగా సార్ నోటీసులు అందుకున్న సిరగని ప్రసాద్, మద్దెల గిరి, కళ్లెం అరుణ లు ఓటుకు సంబంధించిన పత్రాలు సమర్పించి ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న బిఎల్ఓ లు లహరి, సుహాసిని, చందన,అనిత లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లహరి, సుహాసిని లు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ సార్ పక్రియలో నోటిసులు అందుకున్న ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అధికారులకు సహకరించి సరైన పత్రాలను సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# మంథని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడించిన రైతులు, బీజేపీ నాయకులు.....

- 24గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి7గంటలు కరెంటు ఇస్తున్న మంత్రిశ్రీధర్ బాబు రాజీనామా చేయాలనీ డిమాండ్
- మంథని విద్యుత్ డి. ఈ కి వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు, రైతులు



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంతని లో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్క సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా ఈరోజు మంథని పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , చల్లా నారాయణ రెడ్డి పాల్గొన్నారు ...

సునీల్ రెడ్డి మాట్లాడుతూ.....

రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతు గోస కనిపించడం లేదా, 24గం కరెంటు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7గంటల కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుంది, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం లో రైతులు నీళ్ల కోసం ధర్నా చేయడం సిగ్గు చేటు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు వెంటనే రాజీనామా చేయాలనీ, బీజేపీ పాలిత ప్రాంతాలను చేసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు వెంటనే రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు అనంతరం విద్యుత్ అధికారులకి వినతిపత్రం అందజేశారు.....

ఈకార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపక సత్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నియోజకవర్గ కో కన్వీనర్ నంపెల్లి రమేష్,మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్,కొయ్యడ సతీష్, పగే రంజిత్, కొండ్రు లక్ష్మణ్, సీనియర్ నాయకు రాపర్తి సంతోష్,మట్ట శంకర్, మల్లారపు అరుణ్,చిలువేరు సతీష్,విశ్వాతేజ,సామల అశోక్, భానుప్రకాశ్, తొట్ల రాజు రైతులు , సాదుల రమేష్, జాన్నె శ్రీనివాస్,రాజు,ఓదెలు, వెంకటేష్, రామూర్తి మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలి



**దండేపల్లి, సెప్టెంబర్ 12 (సక్రమ ప్రజావాణి):** మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు.గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నదులు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని, తద్వారా జలచరాలకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. గోదావరి నీటిని కలుషితం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.విగ్రహాల నిమజ్జనం కోసం గోదావరి సమీపంలో ప్రత్యేక నీటి గుంటలను ఏర్పాటు చేసి, వాటిలోనే నిమజ్జనం చేసేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే భక్తిని చాటుకునేందుకు భజనలు, సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించాలని, అధిక శబ్దంతో కూడిన వేడుకలు, భారీ విగ్రహాలకు దూరంగా ఉండాలని సూచించారు. పుడమితల్లికి హాని కలగకుండా ప్రకృతికి అనుకూలమైన రీతిలో గణపతి పూజలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోళ్ల రాజమల్లు, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు చెన్నవేణి భానుప్రసాద్, జిల్లా నాయకులు చౌదరి గంగమల్లు, వేముల లక్ష్మణ్, టేకుమట్ల గురువయ్య, అడెపు నాగేష్, అరిగెల సుధాకర్, సేన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి డివిజన్ దయర్ గుడాలో పర్యావరణ హితంగా బొట్టు విష్ణు ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- ముఖ్య అతిధిలుగా పాల్గొని విగ్రహాలను పంపిని చేసిన సీనియర్ నాయకులు తులసిరావు, నాగరాజు



**కూకట్పల్లి విలేజ్ : (ప్రజావాణి) సెప్టెంబర్ 12**
కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని అన్ని వార్డులలో బొట్టు విషు అధ్యక్షతన ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయినేని తులసిరావు, కంచన పల్లి నాగరాజు లు పాల్గొని ప్రతిమలను పంపిని చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, మనం జరుపుకోబోయే వినాయక చవితి వేడుకల్లో ప్రజలందరూ రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి గణేష్ విగ్రహాలనే ఉపయోగించి జలాశయాలను, ప్రకృతిని కాపాడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థనిక ప్రజలతో పాటు డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మరియు బిఆర్ఎస్ నాయకులు నాగరాజు, వెంకటేష్, చైతన్య యాదవ్, మహేందర్, శ్రీనివాస్, యాదగిరి, మహేష్, ప్రేమ్, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు

- కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ నుంచి 25 కుటుంబాల చేరిక



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**
ఖమ్మం రూరల్ కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై.. కాంగ్రెస్‌లో చేరికలకు సై అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పలివెల రైతువేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంప్



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి**
పలివెల రైతువేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంప్ ను నిర్వహించారు. క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులను ఫార్మర్ రిజిస్ట్రీ – రైతు గుర్తింపు కార్డులో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి కె. నిఖిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు కల్పించే పథకాల లబ్ధి పొందాలంటే రైతు గుర్తింపు కార్డులో నమోదు తప్పనిసరి అని తెలిపారు. ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోని రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని కోరారు.


CHANGE OF NAME

GOLIPELLI RAJU
S/O: CHANDRAIAH
R/O: YELLAREDDYPET
H. NO-8-65/A
DIST: RAJANNA SIRCILLA 505303

MY NAME CHANGED AS
GOLIPELLY RAJIREDDY
S/O CHANDRAIAH

NEW NAME FOR ALL PURPOSE


## విద్యా ప్రగతికి తెర వెనుక సాంకేతిక సారథులు

- ఎంఐఎస్ కోఆర్డినేటర్ల సేవలకు గుర్తింపు..
- ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం
- దశాబ్ద కాలంగా సేవలు అందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి





**ఓదెల, సెప్టెంబర్ 12:** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో సమగ్ర శిక్షా పరిధిలో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఓదెల మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ దబ్బెట వెంకటేష్ తెలిపారు. విద్యా శాఖకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, సక్రమంగా నమోదు చేసి, పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.
ప్రతి పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల వరకు విద్యార్థులకు సంబంధించిన సమగ్ర సమాచార సేకరణ, విద్యార్థుల యు-డైస్ నమోదు, పాఠశాలల మౌలిక వసతుల వివరాల నమోదు, విద్యా కార్యక్రమాల పురోగతి, వివిధ ప్రభుత్వ పథకాల సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు. చేయడం వంటి అనేక కీలకమైన బాధ్యతలను ఎంఐఎస్ కోఆర్డినేటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థలో ఆధునిక సాంకేతికత వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తమ సేవల ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు.
విద్యార్థుల సంఖ్య, పాఠశాలల అవసరాలు, మౌలిక వసతుల పరిస్థితి, ఉపాధ్యాయుల వివరాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వానికి చేరవేయడంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. విద్యాశాఖలో వివిధ పథకాల అమలు, నిధుల కేటాయింపులు, పాఠశాలల అవసరాలను గుర్తించడం వంటి అనేక అంశాలకు డిజిటల్ సమాచారమే ప్రాతిపదికగా మారుతున్న నేపథ్యంలో తమ బాధ్యత మరింత కీలకంగా మారిందని వివరించారు.
దశాబ్ద కాలంగా విశ్వసనీయ సేవలు
రాష్ట్రవ్యాప్తంగా ఎంఐఎస్ కోఆర్డినేటర్లు సుమారు దశాబ్ద కాలంగా విద్యాశాఖకు విశ్వసనీయమైన సేవలు అందిస్తున్నారని దబ్బెట వెంకటేష్ తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యా వ్యవస్థకు అవసరమైన సాంకేతిక సేవలను నిరంతరం అందిస్తూ విధులను నిర్వర్తిస్తున్నామని చెప్పారు. తమ అనుభవాన్ని, సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేస్తుందనే నమ్మకం తమలో ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం తమ సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరిస్తుందన్న పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్నారు.
ఆ హామీని అమలు చేసి తమ కుటుంబాలకు భరోసా కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
మూడు ప్రధాన డిమాండ్లు
దశాబ్ద కాలంగా విద్యా రంగానికి సేవలందిస్తున్న తమ అనుభవాన్ని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.
అదే విధంగా ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య కార్డులు అందించాలని,
ప్రతి నెలా వేతనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
తమ ప్రధాన విన్నపాలు:
దశాబ్ద కాలం అనుభవాన్ని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి.
ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భద్రత కల్పించాలి.
వేతనాలు ప్రతినెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.
ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం
ఈ నెల 11వ తేదీన ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓదెల మండల ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు తనను ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని దబ్బెట వెంకటేష్ తెలిపారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా తాను అందిస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం తనకు లభించిన ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నానన్నారు.తన సేవలను గుర్తించి అందించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తూ విద్యా వ్యవస్థ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు సాంకేతికంగా అండగా నిలవడం, విద్యాశాఖ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని దబ్బెట వెంకటేష్ పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి గౌరవించిన మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తమ సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.
ఇట్లు,దబ్బెట వెంకటేష్ ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఓదెల మండలం

## తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతోటి జరపాలి

- బూరుగు సురేష్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకుడు



**చేర్యాల సెప్టెంబర్ 12 ప్రజావాణి** తెలంగాణ విమోచన దినోత్సవం అధికార లాంచనాలతోటి రాష్ట్ర ప్రభుత్వం జరపాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బూరుగు సురేష్ డిమాండ్ చేశారు శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో అక్కడ అధికారంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమున అధికార లాంఛనాలతోటి విమోచన దినోత్సవం జరపడం జరుగుతుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆరోజు భారతదేశానికి 1947లో స్వతంత్రం వస్తే నైజాం పరిపాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి 19 48లో మనకు స్వతంత్రం రావడం జరిగింది ఆరోజు నైజాం అకృతాలను వారి యొక్క దోపిడీలను అడ్డుకొని ప్రాణాలర్పించిన వారందరినీ స్మరించుకోవలసిన అవసరం ఉన్నది వారి యొక్క త్యాగాలను భావితరాలకు అందించాలని భావన ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు చరిత్ర హీ ను లను ఈ దేశానికి ద్రోహం చేసిన ఈ దేశంలో ఉన్న మన సంస్కృతికి నిలయాలైన దేవాలయం భూస్థాపితం చేసిన ఔరంగజేబు యొక్క చరిత్రను అందిస్తున్న దీనస్థితి ఇక్కడున్న ప్రభుత్వాలది తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాటం చేసిన యోధులను మానప్రాణాలను త్యాగం చేసిన త్యాగమూర్తులను వీరి యొక్క ఘనతను భావితరాలకు అందించాలంటే పాఠ్యపుస్తకాలలో వీరి యొక్క త్యాగాలను వీరి యొక్క పోరాటాలను లిఖించవలసిన అవసరం ఉన్నది కానీ ఈ రాష్ట్రంలో అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న బి ఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరోజు కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారుల అంచనాలతోటి జరపలేదు తెలంగాణ విమోచన దినోత్సవం మతమురంగు పూసి రాజకీయ పబ్బం గడుపుతున్న ఈ రెండు పార్టీలను తరిమికొట్టవలసిన అవసరం ఉన్నది రానున్న రోజుల్లో ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు అదేవిధంగా బిజెపి గుర్జకుంట సర్పంచ్ కాసెట్టిపండు మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధులు బిజెపి పట్టణ నాయకులు ఎండి షాదుల్లా మరియు కొట్టే చంద్రమౌళి ఔషర్ల నరసింహులు పట్టణ ప్రధాన కార్యదర్శి మనిష్ బిజెపి సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకటేష్ బింగి శీను మరియు గుడ్ల ఆంజనేయులు బిట్ల వెంకటేశు మరియు ఇప్పకాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి ఉద్యమాల రథసారథి ఏఐఎస్ఎఫ్

- సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో ఛలో హన్మకొండ
- ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి
- వార్షికోత్సవాల గోడపత్రికను విడుదల.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**మేడిపల్లి సెప్టెంబర్ 12( మన ప్రజావాణి)**స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న.తెలంగాణ సాయుధ పోరాటంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఏకైక జాతీయ విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ మహాసభలను సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో హన్మకొండ జిల్లా వేదికగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పుట్ట లక్ష్మణ్ తెలియజేసారు. శనివారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయంలో వార్షికోత్సవాల "గోడ పత్రికను"విడుదల చేశారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ చదువు–పోరాటం:"చదువు! పోరాడు!!' 'అనే నినాదంతో విద్యార్థి లోకం పక్షాన నిలబడి పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ 90 ఏళ్ల ఘనమైన చరిత్రను పూర్తి చేసుకుంటోంది. సెప్టెంబర్ 28,29,30 తేదీలలో హన్మకొండ వేదికగా జరిగే ఈ వార్షికోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు,మేధావుల పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. పేదవాడు చదువు కోవాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చింది.పాలకుల విధానాల వలన దేశవ్యాప్తంగ ఉన్న బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా, మోసపూరిత మాటలతో తమ పబ్బం గడుపు కొంటున్నాయి. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యకు సరైన నిధులు కేటాయించకుండా, వసతులు కల్పించకుండా పేద,మద్య తరగతి విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల తమ వంతు సహకారాన్ని, ప్రోత్సహాన్ని అందించ కుండా సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయి.కేంద్రంలో మోడి ప్రభుత్వం 10o2o3 కి బదులుగా 5o3o3o4 నూతన జాతీయ విద్యా విధానం తీసుకవచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ,కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు.విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే, భగత్ సింగ్,అంబేద్కర్, పెరియార్,నారయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను,డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాం శాలనుంచి తొలగించి బ్రిటీష్ వారికి తొత్తుగా వ్యవహరించిని సావర్కర్ జీవిత చరిత్రలను చేర్చి, దేశ చరిత్రను వక్రీకరి స్తున్నారు.బాల్యం నుంచే విద్యార్థుల మెదుడుల్లోకి మతతత్వ భావజాలాన్నీ నింపుతున్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడు తున్నారు.జోతిష్యం, వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులలో మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్నారు.విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీ యడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పేరుతో పేద విదార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు.మెడికల్ ఎంట్రన్స్ (నీట్) ను ప్రాంతీయ భాషలలో నిర్వహించక పోవడం వలన దక్షణాదిన ప్రతిభవున్న విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. పరీక్ష పేపర్ల లీకుల వల్ల లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు.విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,భోదనేతర సిబ్బంది.లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, యూనివర్సిటీలు,సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాల్లో సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా,విద్యార్థి మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలోలేదు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయడం లేదు.రాష్ట్రంలో ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటూ విద్యా దోపిడి చేస్తూ విద్యను వ్యాపార మయంగా మార్చారని ప్రైవేట్,కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలు కావడంలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల కబంద హస్తాల్లో ఉంటూ వారు చేస్తున్న ఫీజుల దోపిడి పట్ల చూసి చూడనట్లు వ్యవహరి స్తుందని పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఆసరగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తెలియజేసారు.ఈ వార్షికోత్సవాల్లో విద్యారం గంలో ఎదురవుతున్న సవాళు ,,విద్యార్థుల సమస్యలు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్,ఉపాధ్యక్షులు హరీష్,జిల్లా నా యకులు దుర్గాప్రసాద్ , శ్రీకాంత్,గణేష్, కృపాకర్,వెంకట్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ నిధుల విడుదలలో జాప్యం.. రాజకీయ కక్షే కారణమా?

- పనులు పూర్తయి.. బిల్లులు మంజూరైనా చెల్లింపులు నిలిపివేశారని ఆరోపణలు -- కలెక్టర్ మరియు డీపీవోకు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఫిర్యాదు






**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో,తానూర్, సెప్టెంబర్ 12:-**-నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోరిగాం గ్రామపంచాయతీలో ఈజీఎస్ (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని మాజీ సర్పంచ్ బోదనపల్లి చంద్రకాంత్ యాదవ్ ఆరోపించారు. పనులు పూర్తిచేసి, బిల్లులు మంజూరైనప్పటికీ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ సిహెచ్ సుధాకర్ వ్యవహరిస్తున్న తీరుతో చెల్లింపులు నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోరిగాం గ్రామంలో చంద్రకాంత్ యాదవ్ చేపట్టిన సీసీ రోడ్డు పనులకు సంబంధించి రూ.40 లక్షల విలువైన ఈజీఎస్ పనులు 2024--25 ఆర్థిక సంవత్సరంలో మంజూరయ్యాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన బిల్లు ఎఫ్‌టీవో కూడా 2026 మే 28న జనరేట్ అయినప్పటికీ ఇప్పటివరకు తనకు చెల్లింపు జరగలేదని పేర్కొన్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యాలయంతో పాటు సంబంధిత ఎంపీవో, ఎంపీడీవో, డీఎల్‌పీవో అధికారులను పలుమార్లు సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదని చంద్రకాంత్ యాదవ్ తెలిపారు. నిధులు మంజూరై, బిల్లు ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా చెల్లింపును నిలిపివేయడానికి సరైన అధికారిక కారణం తెలియజేయలేదని ఆరోపించారు.తనపై రాజకీయ కక్షతోనే నిధుల విడుదలను కావాలనే అడ్డుకుంటున్నారని చంద్రకాంత్ యాదవ్ ఆరోపించారు. అదే 24--2025 సమయంలో సుమారు రూ.9 లక్షల విలువైన ఈజీఎస్ పని చేసిన ఉప సర్పంచ్‌కు అనుకూలంగా ఉన్న వ్యక్తికి నిధులు విడుదల చేసి, రాజకీయంగా ప్రత్యర్థి వర్గానికి చెందిన తన పనికి సంబంధించిన నిధులను మాత్రం నిలిపివేయడం వివక్షకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భోస్లే నారాయణరావు పాటిల్ నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,డీపీవో శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంజూరైన నిధులను వెంటనే విడుదల చేసి, చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై సమగ్రంగా విచారణ జరిపించాలని అధికారులను కోరారు. అయితే, ఈ ఆరోపణలపై పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ వర్గం నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది. నిధుల విడుదలలో జాప్యానికి అసలు కారణాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

- మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ విగ్రహాల ఇన్చార్జి మన్నెం వేణు యాదవ్



**గరిడేపల్లి సెప్టెంబర్ 12(ప్రజావాణి)**ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల బిఆర్ఎస్ నాయకులకు ఓజో ఫౌండేషన్ సభ్యులకు ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లుట్ల రఘు సారాధ్యంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్ విగ్రహాల ఇంచార్జ్ మన్నెం వేణు యాదవ్ పంపిణీ చేస్తున్న ఉచిత విగ్రహాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న S. ఎ.ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరణ చేయడం జరిగింది మండల పరిధిలో ఉన్న మండల ప్రజలకు అందరికీ పేరుపేరునా వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో గడపగడపకు పర్యటిస్తానని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పిల్లుట్ల రఘు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు మచ్చ ముత్తమ్మ మురళి సుధా నాగరాజు బొల్లెపల్లి రామనాథం మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి సింగల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ ధరావత్ నారాయణ ముంగి అచ్చయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి...

- భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఏం. రమేష్.



**సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** వినాయక (చవితి) పండుగ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో , ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఏం. రమేష్ భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరి గా పోలీసుల అనుమతులు తీసు కోవాలని , నిబంధనలకు విరుద్ధంగా హై-వాల్యూం డీజేలు , లౌడ్స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు , వృద్ధులు , ఆస్పత్రుల్లో ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా గణేష్ మండపాల నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని సీఐ రమేష్ కోరారు. ప్రజల సహకారంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా , విజయ వంతంగా నిర్వహిద్దామని ఆయన తెలిపారు.

# హై-వాల్యూం డీజేలకు చెక్...!

- ప్రతి మండపలలో డె సిబెల్ మీటర్లతో తనిఖీలు.
- రాత్రి 10 తర్వాత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే.
- అనుమతి సమయం శబ్ద పరిమితులు తప్పనిసరి.
- హై-వాల్యూం డీజేలు ఉపయోగిస్తే చర్యలే.
- 100 మీటర్ల సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి.
- ఫ్లయింగ్ స్క్వాడ్స్ తో మండపాల వద్ద పర్యవేక్షణ.
- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.






**సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
వినాయక మండపాల్లో హై-వాల్యూం డీజేలకు చెక్..! యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాలలోని వినాయక మండపాల వద్ద డీజే హై వాల్యూం సౌండ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ తెలిపారు. శనివారం రోజు ఆయన ఆదాబ్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు తో మాట్లాడుతూ ప్రస్తుత వినాయక చవితి పర్వదినాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం , సంబంధిత జిల్లా పోలీస్ కమిషనర్/ఎస్పీలు జారీ చేసిన తాజా ఆదేశాల్లో డీజేలపై ప్రత్యేక నిషేధం ఉందన్నారు. వినాయక చవితి సందర్భంగా డీజే , సౌండ్ బాక్స్ , లౌడ్ స్పీకర్ నిబంధనలు , అనుమతి విధానం , డెసిబెల్ పరి మితులు , రాత్రి సమయ నిబంధనలను మండపాల కార్యవర్గాలతో నిర్వ హించిన సమావేశాల్లో వివరించామని తెలిపారు. అనుమతి , సమయం , పరిమితి , డెసిబెల్ పరి మితి , పోలీస్ పర్య వేక్షణలోనే సౌండ్ సిస్టమ్ వినియోగం ఉంటుందన్నారు. వాయిస్ పొల్యూషన్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్-2000లోని రూల్ 8 ప్రకారం పబ్లిక్ ప్లేస్లలో లౌడ్ స్పీకర్ లేదా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వినియో గానికి సంబంధిత అధికారుల నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి అవసరమని జిల్లా ఎస్పీ తెలిపారు.
పోలీసులు జారీ చేసిన ఆదేశాల ప్రకారం అను మతి లేకుండా పబ్లిక్ ప్లేస్లో లౌడ్ స్పీకర్ డీజే విని యోగిస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. పోలీస్ శాఖ అనుమతి లేకుండా లౌడ్స్పీకర్లు/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వినియోగించడం, నిర్ణయించిన శబ్ద పరి మితులను మించడం , రాత్రి 10 గంటల తర్వాత ఉదయం 6 గంటల వరకు శబ్ద నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించకూడదన్నారు.మతపరమైన, సాంస్కృతిక పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం సౌండ్ సిస్టమ్ పరిమితులను విధిస్తూ ప్రత్యేకంగా అను మతిస్తుందని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల మేరకు మండపాల వద్ద 'హై వోల్టేజ్ డీజే' వాడటానికి అనుమతులు లేవని ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా జారీ చేసిన మార్గదర్శకాల్లో భాగంగా ప్రతి మండపానికి పరిమిత సంఖ్యలో బాక్స్ టైప్ సౌండ్ సిస్టమ్ ను వాడుకునేందుకు పోలీసుల క్లియరెన్స్ అనుమతులు కచ్చితంగా పొందాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధన లను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. సౌండ్ సిస్టమ్ ద్వారా వెలువడే శబ్దం ప్రాంతానికి నిర్దేశించిన అంబియంట్ వాయిస్ స్టాండర్డ్స్ ఉండాలన్నారు. అధిక డీజే శబ్దంతో ఇటీవల అనేకమంది యువకులు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందేనని జిల్లా ఎస్పీ
వివరించారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ నిబంధనల మేరకు వినాయక మండపాల వద్ద హై సౌండ్ డీజేలను ప్రభుత్వం అనుమతించలేదన్న విషయాన్ని మండపాల నిర్వాహకులు విధిగా పాటించాలని తెలిపారు.
తెలంగాణ ప్రభుత్వం , సంబంధిత జిల్లా పోలీస్ కమిషనర్/ఎస్పీలు జారీ చేసిన తాజా ఆదేశాల్లో డీజేలపై ప్రత్యేక నిషేధం ఉందన్నారు. పోలీసులు/స్థానిక అధికారులు విధించే ప్రత్యేక అను మతులు , సమయ పరిమితులు , సౌండ్ పరిమితులు లేదా ప్రత్యేకంగా విధించిన నిషేధాజ్ఞలను వినాయక మండపాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా పాటించాలన్నారు. పాఠశాలలు , కళా శాలలు , ఆసుపత్రులు , కోర్టులు వంటి సున్నిత మైన ప్రాంతాల చుట్టూ 100 మీటర్ల పరిధిని ప్రత్యేకంగా పరిగణించి శబ్ద నియంత్రణ చే పట్టాలని తాజా ఉత్సవ మార్గదర్శకాల్లో పోలీసులు దృష్టి పెట్టారని తెలిపారు.
శబ్ద కాలుష్యానికి ప్రాంతాన్ని బట్టి పరిమితులు ఉంటా యన్నారు. సాధారణ వాయిస్ పొల్యూషన్ స్టాండర్డ్స్ ప్రకారం నివాస ప్రాంతాల్లో పగలు 55 డెసిబెల్స్ , రాత్రి 45 డెసిబెల్స్ , వాణిజ్య ప్రాంతాల్లో పగలు 65 డెసిబెల్స్ , రాత్రి 55 డెసిబెల్స్ పరిమితులు ఉన్నాయని వివరించారు. డీజే బాక్స్ సామర్థ్యం ఎంత వాట్స్ అన్నదొక్కటే కాకుండా వాస్తవంగా ఉత్పత్తి అవుతున్న శబ్ద స్థాయి , ప్రాంతం , సమయం , అనుమతి , నిబంధనలు , షరతులను పాటించాలని ఆయన సూచించారు. వాయిస్ పొల్యూషన్ రూల్స్ ప్రకారం సాధారణంగా రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్స్పీకర్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వినియోగంపై నిషేధం ఉంటుందని ఎస్పి తెలిపారు. హై-వాల్యూం డీజేల పై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారని చెప్పారు. పోలీసుల అను మతి లేకుండా సౌండ్ సిస్టమ్ వినియోగం నిషేధమన్నారు. రాత్రి 10 తర్వాత పరిమితులు దాటితే డెసిబెల్ మీటర్లతో తనిఖీలు , ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా మండపాల పర్యవేక్షణ , అధిక శబ్దంపై చర్యలు ఉంటాయని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ తెలిపారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్

- గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు



**మేడిపల్లి సెప్టెంబర్ 12( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ నూనెముంతల రవీందర్ గౌడ్ పాల్గొని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్ ని నియమించారు. చెంగిచెర్ల,బోడుప్పల్ రెండు డివిజన్లకు ఉప్పరి విజయ్ ని కన్వీనర్ గా తీర్మానం చేశారు. అదేవిధంగా మరికొంత మంది సభ్యులను బోడుప్పల్ బాగ్ కో-కన్వీనర్లుగా నియమించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ బల్ల స్వప్న, సిలివేరు శంకర్,దేవరకొండ వెంకటాచారి,బజార్ కిరణ్ గౌడ్,రాసాల మహేష్ యాదవ్,దొంతి నవీన్ ముదిరాజ్,బోడుప్పల్ బాగ్ కో కన్వీనర్లుగా ఆసర్ల బీరప్ప,పొడిశెట్టి ప్రేమ్ కుమార్,కలకొండ సత్యం బారి,నూకల సాయి నరేందర్,ఎస్ఎం ప్రగతి, నర్సింగ్ నాయక్, గొల్లపుడి శ్రీనివాసరావు,వికాస్ గౌడ్, జడిగే మురళి యాదవ్, గద్ద తిరుపతి యాదవ్,పారిపెల్లి రాజేష్,జక్క అరుణ్ కుమార్,గడ్డి రమేష్,కొత్త శివ యాదవ్ తదితరులు నియమించ బడ్డారు. ఈ కార్యక్రమంలో చినింగళ్ళ అనిల్ చారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు,వినాయక మండపనిర్వాహకులకు సమన్వయపరుస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని వారు నిర్ణయించారు.

# ప్రజా సమస్యల పై స్పందించరా...!

- పడకేసిన పారిశుద్ధ్యం...?
- అధికారుల పనితీరు పై మండిపడ్డ మాజీ కార్పొరేటర్ తోట రామారావు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ లో పడకేసిన పారిశుధ్యం పై, కార్పొరేషన్ అధికారుల పని తీరు పై శనివారం మాజీ కార్పొరేటర్ తోట రామారావు మరో సారి మండి పడ్డారు.
48వ డివిజన్ ప్రాంత పరిధి పెద్దదని పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పారిశుద్ధ్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది పెంచాలని, విపరీతంగా పెరిగిన చెట్లు,చెత్తను పరిశుభ్రం చేసే విధంగా వారంలో మూడు రోజులు కేటాయించాలని అనేకమార్లు మాజీ ప్రజా ప్రతినిధిగా వినతి పత్రం ఇచ్చిన స్పందించే పరిపాలన లేదని సామాన్య మానవుని పరిస్థితి ఏంటి అని కార్పొరేషన్ అధికారులపై మండిపడ్డారు.
కార్పొరేషన్ అధికారులు స్పందించకపోయినా ఈ ప్రాంత మాజీ ప్రజా ప్రతినిధిగా వాళ్ళ సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత మాపై ఉందని. ప్రజా ఆరోగ్య దృష్ట మా సొంత నిధులతో అనేకసార్లు జెసిబి ఏర్పాటుచేసి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించామని ప్రస్తుతం మరల సొంత నిధులతోనే జెసిబి ఏర్పాటు చేసుకొని స్థానిక గణేష్ నగర్ ప్రాంతంలో డ్రైనేజు,విపరీతంగా పెరిగిన చెత్తాచెదారులను, వినాయక చవితి పండగను పురస్కరించుకొని గణేష్ మండపాల స్థలాలు కూడా పరిశుభ్రం చేస్తున్నట్టు తెలియజేశారు.
గత వారం భగీరథ పైపులైను నిర్మాణంలో కూడా మా సొంత ట్యాంకర్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరా చేయడం జరిగిందని
ఇలా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారంలో ఉన్న సందర్భంలో అనేకసార్లు కార్పొరేషన్ అధికారులకు సిబ్బంది విషయం, జెసిబి తదితర అవసరాల నిమిత్తం ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలియజేస్తూ
ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన పారిశుద్ధ్యం, మంచినీటిపై తగు చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలతో గల మెత్తారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బాబు, అంజయ్య,
గుణ గంటి శ్రీనివాస గౌడ్, యాసారపు ఉపేందర్ , తోట రమేష్, చేతి క్రిష్ణ, రమణ, ప్రభాకర్, నవీన్,కిషన్ నాయక్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జోన్ స్థాయి వాయిస్ ఆఫ్ గురు -- 2026 పోటీలు




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో ఖమ్మం జోన్ స్థాయిలో నిర్వహించిన "వాయిస్ ఆఫ్ గురు -- 2026" (ద టీచర్ స్పీకింగ్ ఛాంపియన్షిప్ ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయుల లోని వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసి వారి ఆలోచనలను సమాజానికి చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జోన్‌కు చెందిన వివిధ నారాయణ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్య, విలువలు , నాయకత్వం,విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను సమర్థవంతం గా వ్యక్తపరిచారు. పోటీలు అత్యంత ఆసక్తికరం గా సాగగా , ఉపాధ్యాయుల ప్రసంగ నైపుణ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి . జోన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను నిర్వాహకులు అభినందించి , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు , వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ.జి.ఎం ఎస్. రాంకీ ఆర్.ఐ క్రాంతి కుమార్ కోఆర్డినేటర్ వినోదలక్ష్మి పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నరేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కొండ విజయ్.. ప్రజలకు అండ

- జన్మదిన సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఘన సన్మానం..
- 201వ శనివారం అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్12 (మన సమగ్ర ప్రజావాణి):-**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ జన్మదిన సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సూర్యోదయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇప్పపల్లి నరసింహులు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 201వ వారానికి చేరుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొండ విజయ్‌కుమార్ సేవలను అభినందిస్తూ,ప్రజలకు అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బసవరాజ్,వీరన్న,అపర్ణ హిల్ పార్క్ లేక్ బ్రీజ్ సొసైటీ సభ్యులు ఎస్.శివప్రసాద్, వేణుగోపాల్,సారథి,దేవేందర్ రెడ్డి,అభినవ్ తదితరులు పాల్గొని కొండ విజయ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడాకారులను అభినందించిన టీపీసీసీ మెంబర్ డా.టి.రితిక్ రెడ్డి



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి ,సెప్టెంబర్ 12:** పరిగి పట్టణంలోని నంబర్ వన్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్,వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి యువ నాయకులు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి, అందజేశారు.ఈ సందర్భంగా విజేత జట్ల క్రీడాకారులను అభినందించిన డాక్టర్ టి.రితిక్ రెడ్డి,క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విజేత జట్లకు షీల్డులు, బహుమతులు అందజేసి క్రీడాకారులను అభినందించారు.

# తెలంగాణ కాపు జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా యర్రా అప్పారావు నియామకం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా శ్రీ యర్రా అప్పారావు ఏకగ్రీవంగా నియమితులయ్యారు . ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు శ్రీ చందు జనార్దన్ నియామక ఉత్తర్వులు ప్రకటించారు . జిల్లా అధ్యక్షుడిగా యర్రా అప్పారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు , ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు . ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో మున్నూరు కాపు జేఏసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అదే విధంగా సామాజిక వర్గ ఐక్యత సంక్షేమం హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు . జిల్లాలోని మున్నూరు కాపు సమాజాన్ని సంఘటితం చేస్తూ వారి సమస్యలను సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో నూతన జిల్లా అధ్యక్షుడు కీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా యర్రా అప్పారావుకు పలువురు నాయకులు , అభిమానులు , మున్నూరు కాపు జేఏసీ ప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . తనను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కు యర్రా అప్పారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలో జేఏసీని మరింత బలోపేతం చేయడానికి , మున్నూరు కాపు సామాజిక వర్గం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం







**పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 12** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో పనిచేస్తున్న జర్నలిస్టులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఫోరం ప్రతినిధులు సూచించారు.డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు కునుకుంట్ల రమేష్,ఉపాధ్యక్షుడు గద్దల అనిల్‌కుమార్, జనరల్ సెక్రటరీ మామిడి స్వామి, జాయింట్ సెక్రటరీ గుడినెల నంబయ్య,ట్రెజరర్ కన్నూరి జైష కుమార్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు చిల్లారపు శ్రీనివాస్,మోదం పల్లి నవీన్‌కుమార్ తదితరులు ఈ నిర్ణయాలను వెల్లడించారు.ఫోరం పరిధిలో పనిచేసే ప్రతి డిజిటల్ మీడియా ప్రతినిధి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని,జర్నలిజం విలువలు, వృత్తిపరమైన నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తులు, సంస్థలపై ఆరోపణలు చేస్తూ వార్తలు ప్రచురించడం, ఇతరుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫోరం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టుల సమస్యలపై పోరాడటంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు, పోలీస్ విభాగం,ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడమే ఫోరం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఫోరం ప్రతినిధులను సంప్రదించాలని కోరారు.

# రైతాంగ పోరాట అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేభోయిన శ్రీనివాస్







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజా వాణి )** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలోనే ఒక మహత్తరమైన ప్రజా పోరాటమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ అన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించనున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ విగ్రహ కూడలిలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి,వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా రైతాంగం ఎర్రజెండా నాయకత్వంలో వీరోచితంగా పోరాడిందని తెలిపారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు.దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గ్రామీణ పేద ప్రజలను ఏకం చేసి, భూమిపై హక్కు కోసం, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టు నాయకత్వం ప్రజలను చైతన్యపరిచిందన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా వెట్టి చాకిరీ నిర్మూలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం పెరిగిందని, ఆ పోరాట స్ఫూర్తి నేటి ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ, రైతులు, కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చి నేటి తరానికి తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని స్ఫూర్తిదాయకం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ధూపాటి జనార్దన్, భుక్య హరినాయక్ ధారావత్ వీరన్న, మాజీ ఉపసర్పంచ్ లావుడ్య భీముడు, కట్టబోయిన పిచ్చయ్య, బాదం రాజేష్,వెంకటేశ్వర్లు,గూగులోత్ సక్రు, దొడ్ల రాంబాబు, సర్వర్ మియ్య,చౌకాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్‌టైమ్ సేవకు పూర్తి స్థాయి గౌరవం..

- ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు
- కల్వల సంజీవ్, పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లి,
- క్యాతం లింగమూర్తి, జడ్పీహెచ్ఎస్ ఓదెల



**ఓదెల, సెప్టెంబర్ 12:** విద్యా వ్యవస్థలో గత 12 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లుగా, చిత్రలేఖన ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న తమను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించినందుకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులకు పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కల్వల సంజీవ్, పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లి, క్యాతం లింగమూర్తి, జడ్పీహెచ్ఎస్ ఓదెల మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా విద్యా రంగంలో భాగస్వాములుగా ఉంటూ వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనంతో పాటు సృజనాత్మకత, కళా నైపుణ్యాలను పెంపొందించే విధంగా తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు.పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్న తమ సేవలను కూడా గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తమను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేసి అభినందించడం తమ సేవలకు లభించిన ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.
తమ కృషిని గుర్తించి ప్రోత్సహించిన మండల విద్యాధికారి వై. రమేష్, జడ్పీహెచ్ఎస్ ఓదెల ప్రధానోపాధ్యాయురాలు వెంగళ పద్మ , పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లి ప్రధానోపాధ్యాయులు యేబూషి శ్రీనివాస్‌లకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.
ఉపాధ్యాయులుగా పనిచేసే ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి ప్రోత్సహించడం వల్ల మరింత బాధ్యతతో పనిచేయాలనే స్ఫూర్తి కలుగుతుందని వారు అన్నారు. విద్యార్థుల్లో కళా ప్రతిభను వెలికితీసి, వారి సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.
తమ సేవలను గుర్తించి ఇచ్చిన ఈ గౌరవం ఎప్పటికీ మరువలేనిదని, ఇది తమకు మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని కల్వల సంజీవ్, క్యాతం లింగమూర్తి తెలిపారు.

# ఎల్ ని నో మరింత భీకరం...!

- అంచనాలకు మించిన స్థాయిలో...!
- గట్టిగా దెబ్బకొట్టిన ఎల్ ని నో..!




**సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** పసిఫిక్ మహాసముద్రంలో చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులపై భారత అంతరిక్ష పరి శోధనా సంస్థ..ఇస్రో జరిపిన తాజా పరి శోధనల్లో కీలక విష యాలు వెలుగులోకి వచ్చాయి. పసిఫిక్ మహాసముద్ర పరిధిలో ఎల్ ని నో ప్రభావం ముందుగా అంచనా వేసిన దానికంటే తీవ్రంగా ఉన్నట్లు తేలింది. పసిఫిక్ మహాసముద్రం గగన తలంపై భారీగా మార్పులు చోటు చేసు కుంటోన్నాయని , ఇవి భవిష్యత్తులో గ్లోబల్ క్లైమేట్ వ్యవస్థ పై చూపించబోయే తీవ్ర పర్యావరణ ప్రభావాలకు కేంద్ర బిందువు అవు తుందని నాసా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సైంటిస్టులు తాజాగా ఎల్ ని నో పై ప్రత్యేకంగా శాటి లైట్ల ద్వారా అధ్యయనం చేశారు. గతంలో ప్రయోగించిన ఓషన్ శాట్ 3 , ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ డేటాను దీన్ని ప్రాతిపదికగా తీసు కున్నారు. ఓషన్ శాట్ కలర్ మానిటర్ 3 (ఓసిఎం-3) , ఈఓఎస్-6 స్కాటెరోమీటర్ ఉపగ్రహాల నుంచి సేకరించిన కీలక డేటాను విశ్లేషించారు. దీని వివరాలను తాజాగా తన అధికారిక ఎక్స్ అకౌంట్ లో పొందుపరిచింది ఇస్రో. ఇందులో భాగంగా 2023 నుంచి 2026 వరకు ఏప్రిల్ , మే , జూన్ నెలల్లో సముద్ర ఉపరితల గాలులు , క్లోరోఫిల్ ఎ పరిమాణంలో సంభ వించిన మార్పులను నిశితంగా అంచనా వేశారు. దీని ప్రకారం సాధారణంగా పసిఫిక్ రీజియన్‌లో తూర్పు దిశగా వీచే గాలులు ఒక్క సారిగా బలహీనపడి , పడమర దిశగా వీచడం ప్రారంభించాయి. దీనివ్ల సముద్ర గర్భంలో సహజంగా చోటు చేసు కునే అప్ వెల్లింగ్..అంటే కింది నీరు పైకి రావడం అనే ప్రక్రియ పూర్తిగా మందగించింది.
గట్టిగా దెబ్బకొట్టిన ఎల్ నినో–విస్తుపోయే వాస్తవాలు...
ఫలితంగా చల్లటి నీరు సముద్ర ఉపరితలానికి చేరట్లేదు. ఫలితంగా.. సముద్రంలో పెరిగే ఏకకణ సూక్ష్మజీవులైన ఫైటో ప్లాంక్టన్ వృద్ధి నిలిచి పోయింది. క్లోరోఫిల్ పరిమాణం భారీగా పడి పోయింది. సాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్న 2024 , 2025 జూన్ నెలలతో పోలిస్తే , ఎల్ నినో పరిస్థితులు ప్రారంభమైన ఈ ఏడాది జూన్ నాటికి క్లోరోఫిల్ స్థాయిలో విపరీతమైన వ్యత్యాసం కనిపించింది. ఆందోళనకరంగా దీని స్థాయి పడిపోయింది.ప్రత్యేకించి..పశ్చిమ , మధ్య పసిఫిక్ లోని భూమధ్యరేఖ ప్రాంతాల్లో ఈ మార్పు కొట్టొచ్చినట్లు కనిపించింది. సముద్ర ఉపరితల గాలులు , అక్కడ పెరిగే జీవజాతుల ఉత్పాదకతకు మధ్య ఎంతటి బలమైన పరస్పర సంబంధం ఉందో ఈ అధ్యయనం స్పష్టం చేసినట్టయింది. ప్రపంచ వాతావరణ సంస్థ గతంలో వెల్లడించిన అంచనాలకు అను గుణంగానే ఇస్రో ఉప గ్రహాలు సేకరించిన తాజా డేటా ఉండటం వంటి ప్రాధాన్యతను సంత రించుకుంది. అత్యంత తేజోమయంగా వెలిగిపోనున్న ఆ గ్రహం: నేరుగా చూసే అద్భుత అవకాశం. ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఎల్ ని నో పరిస్థితులు బలపడేందుకు దాదాపు 80 శాతం వరకు అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూఎంఓ ముందే హెచ్చరించింది. ఇదే విషయాన్ని ఇస్రో సేకరించిన తాజా డేటా నిర్ధారించింది. జూలై నెలా ఖరు నాటికి ఈ ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఒకవేళ ఎల్ ని నో ప్రభావం గనుక ఇంకా తీవ్రమైతే , క్లోరోఫిల్ తక్కువగా ఉండే ప్రాంతాలు మరింత ముప్పును ఎదుర్కొనడం ఖాయం.

# రాజకీయాలకతీతంగా 'కార్యకర్త' కుటుంబానికి అండగా.. సమ్మిగౌడ్ మానవత్వం!

- కల్వలలో కూన భద్రాద్రి, జర్నలిస్టు శ్రీను కుటుంబ సభ్యులకు పరామర్శ.
- మల్లమ్మ మృతి పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ప్రగాఢ సానుభూతి.







**కేసముద్రం, సెప్టెంబర్ 12,ప్రజావాణి.**పదవులు, పార్టీలు ఏవైనా కావచ్చు.. కానీ కష్టం వస్తే నేనున్నానంటూ ముందుండడమే నిజమైన నాయకత్వ లక్షణం అని కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ (సమ్మి గౌడ్) మరోసారి నిరూపించారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, నియోజకవర్గ ప్రజల సుఖదుఃఖాలలో పాలుపంచుకునే సమ్మిగౌడ్.. తాజాగా కల్వల గ్రామంలో జరిగిన ఒక విషాద సంఘటనలో బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలిచి తన పెద్ద మనసును చాటుకున్నారు.కల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి తల్లి, ప్రముఖ జర్నలిస్టు కూన శ్రీనివాస్ నానమ్మ అయిన కూన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందించారు.రాజకీయాలకు అతీతంగా, మానవీయ కోణంలో ఆలోచించి కల్వలలోని వారి స్వగృహానికి స్వయంగా తరలివెళ్లారు.మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన ఆయన, అనంతరం తీవ్ర శోకంలో మునిగిపోయిన కూన భద్రాద్రి, జర్నలిస్టు శ్రీనులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.నాయకుడి పిలుపుతో ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరియు స్థానిక ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమ్మిగౌడ్ వెంట సామల నరసయ్య, కూన సారయ్య, మంద విక్రమ్, నీలం సుమన్, రవి మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు తరలివచ్చి బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో పార్టీలకు తావులేకుండా ఒక సామాన్య కుటుంబానికి అండగా నిలిచిన సమ్మిగౌడ్ శైలిపై స్థానికంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# కోతుల బెడద ఇండ్లు గుల్ల

- ఊర్లలో ముప్పు తిప్పలు పడుతున్న ప్రజలు
- ఆదమరిస్తే అంతే
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, విద్యార్థులు
- ఏ ఊరు చూసినా, ఏ వీధి చూసినా మాదే రాజ్యం
- మేం వస్తే భయపడవలసిందే
- ఇండ్లలకు తలుపులు మూయాల్సిందే అంటూ గుంపులు ,గుంపులుగా విహరిస్తున్నాయి
- అంతే కాదండోయ్ చిన్నల నుంచి పెద్దల వరకు భయపడవలసిందే
- ఎవరో చెప్పలేదు కదా
- అదే మన వానర సైన్యం
- ఒకటా రెండా,మూడా గుంపులు గుంపులుగా ఊర్లలో తిరుగుతూ నానా హంగామా చేస్తున్నాయి
- అవి ఉండాలంటే అడవులు కనుమరుగవుతున్నాయి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజా వాణి)**మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కోతులు గుంపులు, గుంపులుగా వచ్చి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాయి.ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయో తెలియక స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్లలోకి, షాపుల్లోకి దూరి వస్తువులు ఎత్తుకెళ్తున్నాయి.వాటి దాడిలో ఇప్పటికే పలువురు గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. వాటికి భయపడి పరుగులు తీసి ప్రమాదాల బారిన పడ్డవారు పదుల సంఖ్యలో ఉన్నారు. రైతులు సాగు చేసిన వరి, కూరగాయలు పంటలను నాశనం చేస్తున్నాయి.కోతులకు భయపడి కొందరు అన్నదాతలు కూరగాయలు, ఇతర పప్పు దినుసుల పంటలు సాగు చేయడం లేదని వాపోతున్నారు. చిన్నారులు ఇంటి బయట ఆడుకోవడమే మానేశారు. వృద్ధులు ఆరు బయట కూర్చోవాలంటేనే జంకుతున్నారు. దుకాణదారులు భయపడి ఇనుప జాలీలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వానర బెడద నుంచి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వినాయక నామస్మరణతో మార్మోగనున్న చౌడేపల్లి

- 14 నుంచి ఉత్సవాలు.. 20న నిమజ్జనం
- ప్రతిరోజూ భక్తులకు అన్నదానం

**మన ప్రజావాణి చౌడేపల్లి:** వినాయక చవితి ఉత్సవాలకు చౌడేపల్లిలో సందడి మొదలైంది. స్థానిక శ్రీ మృత్యుంజేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో శ్రీ వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాల పోస్టర్‌ను కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలు 20వ తేదీన వినాయక నిమజ్జనంతో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను పోస్టర్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.




ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక చవితి ఉత్సవాలను



విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజయ వాణి సంస్థల ప్రతినిధి నాయిని మహేష్ కుమార్, పిల్లారి జీవన్ ప్రకాష్, లీలా కుమార్, నాగ్, అరుణ్ కుమార్, శెట్టి పవన్ కుమార్, కొమ్ము అర్జున్ రాయల్, కుంచి నరేష్, కుంచి రాజేష్, సాగర్ నాయుడు, దీపు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న హరీశ్‌రావు రాజీనామా చేయాలి

- రైతుల ముసుగులో బీఆర్ఎస్ కార్యకర్తల ధర్నాలు సిగ్గుచేటు
- టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

**నంగునూరు, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):**సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు మండల ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.హరీశ్‌రావు ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నప్పటికీ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టడం లేదని యాదగిరి విమర్శించారు. గతంలో ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా ఎమ్మెల్యేగా హరీశ్‌రావుపై ఉందన్నారు. అయితే వాటి గురించి పట్టించుకోకుండా ప్రతిరోజూ



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అర్థంపర్థంలేని విమర్శలు చేస్తూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్షం అంటే ప్రతిరోజూ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం కాదని యాదగిరి అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారానికి నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకులపై ఉందన్నారు. కానీ హరీశ్‌రావు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నప్పటికీ, విద్యుత్ కోతలు విధిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తూ రైతుల ముసుగులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ధర్నాలు చేయించడం సిగ్గుచేటని యాదగిరి అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా విద్యుత్ కోతల సమస్య ఉన్నట్లు చిత్రీకరించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం మానుకోవాలని సూచించారు.హరీశ్‌రావు తన రాజకీయ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎక్కువగా మాట్లాడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలపై మాత్రం తగిన స్థాయిలో స్పందించడం లేదని యాదగిరి విమర్శించారు. ప్రజల కోసం పనిచేయలేని పరిస్థితిలో ఎమ్మెల్యేగా కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, లేదంటే ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ మండల నాయకులు దాసరి కిషన్, కందికట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన కారు.. మహిళ మృతి.

- కిష్టయ్యగూడెం ఎక్స్‌రోడ్ వద్ద ఘటన.. మరో ఇద్దరికి గాయాలు
- మెరుగైన చికిత్స పొందుతూ నిర్మల మృతి.
- కారు డ్రైవర్‌పై కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగింపు.

**కొండాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):**కొండాపూర్ మండల పరిధిలోని కిష్టయ్యగూడెం ఎక్స్‌రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 10న ఉదయం సుమారు 10:50 గంటల సమయంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన నిర్మల విధి నిమిత్తం ప్యాసింజర్ ఆటోలో కొండాపూర్ మండలానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కిష్టయ్యగూడెం ఎక్స్‌రోడ్



వద్దకు చేరుకోగానే టీఎస్ 15 ఎ 1323 నంబర్ గల కారు ఆటోను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న నిర్మల, సుమిత్రలకు గాయాలయ్యాయి. నిర్మలకు తల, ఛాతీపై తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో తొలుత సంగారెడ్డిలోని గోకుల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నల్లగండ్లలోని సిటిజన్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న నిర్మల సెప్టెంబర్ 11న రాత్రి సుమారు 10:50 గంటలకు మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. మృతురాలు నిర్మల మృతదేహానికి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనపై కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొండాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. సోమేశ్వరి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బాలికలు సమతుల్యాహారం తీసుకోవాలి..

- సర్పంచి భిక్షపతి గౌడ్



**ప్రజావాణి,ఇనుగుర్తి:**ఎదిగే వయసులో సమతుల్య ఆహారం తీసుకోవాలని సర్పంచి మద్దెల భిక్షపతి గౌడ్ కిశోర బాలికలకు సూచించారు. మండలంలోని కోమటిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శనివారం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి స్థానిక సర్పంచి భిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. కిషోర బాలికలు ఎక్కువగా రక్తహీనతకులోనై బరువు కోల్పోయి నీరసంగా ఉంటున్నారని దీనిని అధిగమించడానికి ఐరన్, కాల్షియం,ప్రోటీన్లు అధికంగా ఉండే పోషకాహారాన్ని భుజించాలని చెప్పారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు చిర్రగోని రాజకుమారి,చిర్రగోని కవిత, ఆడెపు జ్యోతి కిశోర బాలికలకు ప్రభుత్వం అందించే పథకాలతో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ వయసులో తీసుకోవలసిన జాగ్రత్తలు,మానసిక ఆరోగ్య స్థితి,ఋతుపరిశుభ్రత పై బాలికలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ మూర్తి, మాజీ సర్పంచి నీలం యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ యాకయ్య, సీఏ శిరీష, ఆశా వర్కర్లు మల్లిక,విజయ కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమారూర్ గ్రామంలో పోషణ మాసం.. అవగాహన కార్యక్రమం



**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబర్ 11 :**చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీపీఓ శ్రీశైలం,ఉపాధ్యాయురాలు షబానా మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిక్కుళ్లు, గుడ్లు, మాంసం తదితర పోషక పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. శరీరానికి అవసరమైన శక్తి కోసం గోధుమలు, బియ్యం, రాగులు, జొన్నలు వంటి ధాన్యాలతో పాటు తగిన మోతాదులో కొవ్వు పదార్థాలు తీసుకోవాలన్నారు. సరైనపోషకాహారం తోనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, శోభారాణి, సుజాత, మాధవి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ సోఫా కాలనీలోని నియో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు మట్టి వినాయకుల పంపిణీ




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 12(మన సమగ్ర ప్రజావాణి):-**నల్లగండ్ల డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్,సోఫా కాలనీలో ఉన్న నియో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులనే పూజించాలనే సందేశాన్ని విద్యార్థులకు అందిస్తూ,మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్,రాజు నాయక్ పాల్గొని విద్యార్థులకు మట్టి వినాయకులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను ఉపయోగించడం ద్వారా ప్రకృతిని కాపాడవచ్చని తెలిపారు.విద్యార్థులు,ప్రజలు మట్టి వినాయకులను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# మంథని మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

- హైదరాబాద్‌లో పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో అభినందనలు



**మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, సెప్టెంబర్ 12, ప్రజావాణి:**హైదరాబాద్ రాజమౌళి లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్, కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్‌ను సంఘం నాయకులు, కులబాంధవులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరభద్ర అనిల్‌కుమార్, కార్పొరేషన్ చైర్మన్ గూడెం వెంకటరమణ, ఎల్.రమణ, గుండు టి సుధారాణి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ వలస నీలయ్య, మాజీ సర్పంచ్ మేముని వెంకటేశ్వామి, సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ సర్పంచ్ రామ్ రామ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరై వొడ్నాల శ్రీనివాస్‌ను సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన సంఘం నాయకులకు, పాల్గొన్న కులబాంధవులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# మృత్తిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి



**ప్రజావాణి శాయంపేట** మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అంబరగొండ రాజేశ్వర్ రావు భార్య కీ॥శే॥ స్వప్న అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి, పాడే మోసి, నివాళులు అర్పించారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారపెల్లి నందం,దాసి శ్రావణ్ కుమార్, గాదె రాజేందర్, చెన్నబోయిన అజయ్ కుమార్, నర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి అభిమానుల స్టేట్ కన్వీనర్ జీఎల్ శ్రీధర్‌కు ఘన స్వాగతం



**చిలుకూరు సెప్టెంబర్ 12(ప్రజావాణి):** తిరుపతిలో దేవదర్శనం ముగించుకుని కోదాడ మీదుగా ప్రయాణిస్తున్న నందమూరి అభిమానుల కన్వీనర్ జీఎల్ శ్రీధర్ వారి మిత్రులు సాయి బాబా,సాంబా రెడ్డి, బద్రి నారాయణ,మురళీ, శ్రీధర్లను కోదాడ లోని తారా టీ స్టాల్ వద్ద నందమూరి అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తూనం వెంకటేశ్వర్లు, చిలుకూరు మండలం రామాపురంకు చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ కోదాడ టౌన్ అధ్యక్షుడు షేక్ మీరాసాహెబ్ ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జీఎల్ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.అభిమానులు ఆయనను ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందమూరి అభిమానుల ఐక్యత, అభిమాన సంఘాల బలోపేతం, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. అభిమానులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అభిమానులను ఆకాంక్షించారు.కార్యక్రమంలో నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. జీఎల్ శ్రీధర్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీతారాం ఏచూరి ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

● కందునూరి శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజా వాణి ) లౌకిక విలువల కోసం, భారతదేశం లో సోషలిజం సాధన కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం అనునిత్యం తపించిన ఆదర్శ కమ్యూనిస్టు సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం నేటితరం యువత ఉద్యమించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతిలు పిలుపునిచ్చారు. ప్రజా పోరాట యోధుడు సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభను గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,జీవించినంత కాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్న మార్క్సిస్ట్ మేధావి సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తామని అన్నారు.పార్లమెంట్ లోను, బయట ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడు అని, మతోన్మాద ప్రమాదం పై రాజ్యాంగ పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేసిన నేత అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం,శ్రామిక రాజ్యం సాధన కోసం, పోరాటం చేయడమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లపల్లి లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి మంథని మండలం, చిల్లపల్లి గ్రామం లో , ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. గ్రామ మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి సాధించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కుట్టు శిక్షణ శిబిరాన్ని మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి రంగంలో రాణించాలని, ఈ శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలతో సొంతంగా కుట్టు దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ మహిళల కోసం మరిన్ని ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.మహిళలు స్వంతంగా కుట్టు మిషన్ షాపులు పెట్టుకొని మరియు అనేక రంగాలలో ముందుకు పోవాలని ప్రభుత్వం వారికి బ్యాంకు నుండి లోన్స్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో *MSME ట్రైనర్ రజిత మరియు ALEAP సంస్థ ట్రైనర్ వనిత , ఋణా ఆరె. సౌజన్య మరియు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రతి మహిళా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగే వరకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు

# విద్యుత్ ఆపరేటర్ ను గదిలో నిర్బంధించిన రైతులు

● కొండంరాజుపల్లి సబ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత





ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 12:విద్యుత్ కోతలకు నిరసనగా కొండంరాజు పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం రైతులు నిర్వహించిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. నంగునూరు – గట్లమల్యాల– ఖాతా రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ కోతలను నిరసిస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందించేందుకు నాయకులు, రైతులు సుమారు 40 నిమిషాల పాటు వేచి చూశారు. ఏఈ మారుతి అక్కడికి రాకపోవడంతో నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ ఆపరేటర్ నరేశ్ ను కొంతసేపు గదిలో నిర్బంధించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం లైన్ ఇనస్పెక్టర్ రాములు అక్కడికి చేరుకోవడంతో ఆయనకు నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# కొండాపూర్‌లో 13 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

● రూ.5 లక్షల విలువైన చెక్కుల పంపిణీ.. నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం.





కొండాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):కొండాపూర్ మండలంలో అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) అండగా నిలిచింది. మండలంలోని 13 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తూ, ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని నాయకులు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని లబ్ధిదారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు జోగన్న గారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదతో క్షణక్షణం భయం.. భయం!

■ గరిడేపల్లి మండలంలో గుంపులు గుంపులుగా సంచారం -- ప్రజలకు తప్పని తిప్పలు

■ ఇళ్లలోకి చొరబడి వస్తువులు ఎత్తుకెళ్తూ.. పలువురిపై దాడులు

■ పంటలను నాశనం చేస్తున్న వానర సైన్యం -- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్





గరిడేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి వస్తున్న కోతులు వీధుల్లో హల్‌చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయో తెలియక చిన్నారుల నుంచి వృద్ధుల వరకు క్షణక్షణం భయంతో గడుపుతున్నారు.

ఇళ్లలోకి, దుకాణాల్లోకి చొరబడుతున్న కోతులు ఆహార పదార్థాలతో పాటు ఇతర వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. వాటిని తరిమే ప్రయత్నం చేస్తే తిరిగి దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. కోతుల దాడుల్లో ఇప్పటికే పలువురు గాయపడిన ఘటనలు ఉండటంతో ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది.

**పిల్లలు బయటకు రావాలంటే భయమే..**

కోతుల గుంపులు ఇళ్ల పరిసరాల్లో తిరుగుతుండటంతో చిన్నారులు ఇంటి బయట ఆడుకోవడానికి భయపడుతున్నారు. వృద్ధులు కూడా ఆరుబయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమైన సమయంలో కోతులు ఇళ్లలోకి వస్తుండటంతో అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది.

**రైతులకు మరో కష్టం**

కోతుల బెడద గ్రామాలకే పరిమితం కాకుండా వ్యవసాయ పొలాలకూ చేరింది. రైతులు సాగు చేసిన కూరగాయలు, పండ్లు, ఇతర పంటలను కోతులు నాశనం చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు పొలాల వద్ద కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోతుల బెడద కారణంగా కొన్ని రకాల పంటలు సాగు చేయడానికి రైతులు వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అడవులు తగ్గిపోవడంతో గ్రామాల వైపు..**

అడవులు, చెట్ల విస్తీర్ణం తగ్గిపోవడం, సహజ ఆవాసాలు కనుమరుగవుతుండటంతో కోతులు ఆహారం, నీటి కోసం గ్రామాల వైపు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు వెంటనే స్పందించాలి**

గరిడేపల్లి మండలంలోని ప్రజలకు, రైతులకు ఇబ్బందిగా మారిన కోతుల బెడదపై ప్రజాప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు గ్రామాల్లో కోతుల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే వరకు వేచి చూడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి గరిడేపల్లి మండల ప్రజలకు కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎండపల్లి మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన

● పలు కుటుంబాలకు పరామర్శ

● అశ్రునయనాల నడుమ సింహాచలం జగన్ అంతిమయాత్ర



జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 12(ప్రజావాణి):ఎండపల్లి మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం విస్తృతంగా పర్యటించి, పలు దివంగత నాయకుల, పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. గొడిసెలపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి చక్రపాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అదే గ్రామానికి చెందిన గర్వె లచ్చవ్వ, దుంపేటి రాజయ్య ల కుటుంబాలను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. కన్నీటిపర్యంతమైన మాజీ మంత్రి.. పాడె మోసిన కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గం, ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ అకాల మరణ వార్త వినగానే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెంటనే జగన్ స్వగృహమైన గుల్లకోట గ్రామానికి చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు. పార్టీకి జగన్ అందించిన సేవలకు గుర్తుగా బిఆర్ఎస్ జెండాను ఆయన భౌతికకాయంపై కప్పి అత్యున్నత గౌరవాన్ని ప్రకటించారు. తీవ్ర దుఃఖంలో మునిగిపోయిన కొప్పుల ఈశ్వర్ స్వయంగా జగన్ పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజలకు జగన్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కష్టసమయంలో జగన్ కుటుంబసభ్యులకు, బంధువులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శలు ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు





రాయికల్; సెప్టెంబర్ 12 (ప్రజావాణి):కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల్లో భాగంగా రాయికల్ మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు జోరందుకున్నాయి. సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం రెండు చోట్ల ఘనంగా పోషణ ఉత్సవాలు నిర్వహించారు."సరైన పోషణ – దేశానికి రక్షణ"లి అనే నినాదంతో ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారి ఆరోగ్యంగా ఉండాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

**జగన్నాథ్ పూర్ గ్రామంలో...**

జగన్నాథ్ పూర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ పరాచ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, రక్తహీనతను నివారించడానికి ఇనుము, ఫోలిక్ యాసిడ్ ఉన్న ఆకుకూరలు, పండ్లు ఎంత అవసరమో వివరించారు.బిడ్డ ఆరోగ్యం తల్లి తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుంది.సమతుల్య ఆహారం తీసుకుంటేనే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారు" అని టీచర్ ప్రభావతి సూచించారు.అనంతరం అందరితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుర్ర మల్లయ్య, ఆయాలు జయసుధ, రేణుక, జంగుభాయి, పద్మ, గర్భిణీలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

**రాయికల్ పట్టణం 3వ కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణ...**

రాయికల్ పట్టణం 3వ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా సాగింది. ఇక్కడ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. బల్లలపై ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు, చిరుధాన్యాలు, మిల్లెట్స్ ఉంచి వాటి ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి మాట్లాడు తూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచి ఇంటి భోజనం అలవాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొంగోని సింధూరి, సుమలత, పుష్పలత, ఆయా రాజమణి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు వందనం - ఆత్మీయ సత్కారం కార్యక్రమం.

● శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతికి స్వర్ణ నంది పురస్కారం






ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువందనం, ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా కళలు, సాహిత్యం, సంస్కృతి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ మంత్రి శ్రీ సముద్రాల వేణుగోపాలచారి హాజరై పలువురు ప్రముఖులను సత్కరించారు.ఉపాధ్యాయులు, కళాకారులు, సాంస్కృతిక రంగ ప్రముఖులను గౌరవిస్తూ గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి (అర్చక పురోహితులు, వాస్తు--జ్యోతిష్య పండితులు)ను సాంస్కృతిక,ఆధ్యాత్మిక రంగాల్లో చేస్తున్న సేవలను గుర్తిస్తూ స్వర్ణ నంది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు.ఆధ్యాత్మిక,ధార్మిక,వాస్తు,జ్యోతిష్య రంగాల్లో సేవలందిస్తూ ప్రజలకు మార్గదర్శకత్వం చేస్తున్న సదానిరంజన్ సిద్ధాంతికి స్వర్ణ నంది పురస్కారం లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని,సమాజానికి తన వంతు సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.తనకు స్వర్ణ నంది పురస్కారం అందజేసి ఆత్మీయంగా సత్కరించినందుకు కళానిలయం సాంస్కృతిక సంఘ సంస్థ నిర్వాహకులు, ఏ.సురేందర్,శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సాంస్కృతిక, సాహిత్య,ఆధ్యాత్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు,కళానిలయం సభ్యులు,ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మల తొలగింపుపై వివాదం..

- సెస్ సిబ్బందిపై ఫారెస్ట్ అధికారి దురుసు ప్రవర్తన?
- క్షమాపణ చెప్పే వరకు విద్యుత్ సమస్య పరిష్కారం కాదంటున్న సెస్ సిబ్బంది

**తంగళ్లపల్లి ప్రజావాణి సెప్టెంబర్ 12** విద్యుత్ లైన్లకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మల కారణంగా పద్మనగర్, బదనపల్లి, ఇందిరమ్మ కాలనీ, సారంపల్లి,కేసీఆర్ కాలనీ గ్రామాలకు తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని సెస్ అధికారులు తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను సెస్ సిబ్బంది తొలగించే చర్యలు చేపట్టారు.అయితే, చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సమయంలో ఫారెస్ట్ అధికారి



నాగేశ్వర్‌రావు అక్కడికి వచ్చి తమపై దురుసుగా ప్రవర్తించారని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడటంతో పాటు బూతులు తిట్టారని సెస్ అధికారులు, లైన్‌మెన్లు ఆరోపించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విధులు నిర్వహిస్తున్న తమ సిబ్బందితో ఫారెస్ట్ అధికారి వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఆయా గ్రామాలకు చెందిన సెస్ లైన్‌మెన్లు, హెల్పర్లు, అధికారులు నిరసన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారి నాగేశ్వర్‌రావు తమ వద్దకు వచ్చి క్షమాపణ చెప్పే వరకు చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ విషయంలో ముందుకు వెళ్లే ప్రసక్తే లేదని సెస్ సిబ్బంది స్పష్టం చేసినట్లు తెలిపారు.చెట్ల కొమ్మల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, సెస్ సిబ్బంది చేసిన ఆరోపణలపై ఫారెస్ట్ అధికారి నాగేశ్వర్‌రావు స్పందన తెలియాల్సి ఉంది.

# శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలి

- ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ సెప్టెంబర్ 12 (ప్రజావాణి):**గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో గురువారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ రామ్ నర్సింహారెడ్డితో పాటు వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ హాజరై, ఉత్సవ కమిటీ సభ్యులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండపాల వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. వైర్లు చెల్లాచెదురుగా ఉంచకుండా, పిల్లలకు అందకుండా అమర్చాలని, అత్యవసర



సమయాల్లో బయటకు వెళ్లే మార్గాలను ఉంచాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం డీజేలు, అధిక శబ్దాలు ఇచ్చే లౌడ్‌స్పీకర్లు వాడకూడదని, అసభ్యకరమైన పాటలు, నృత్యాలు నిర్వహించరాదని హెచ్చరించారు. మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నిమజ్జనం వేళ పాటించాల్సిన జాగ్రత్తలు

నిమజ్జన వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించరాదని. వాహన చోదకులు మద్యం సేవించకూడదని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని. ఈత రాని వారు నీటిలోకి దిగవద్దని, పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు, నిమజ్జనం సమయంలో విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల అప్రమత్తంగా ఉంచుకోవాలని. నిమజ్జనం అనంతరం చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను నీటి వనరుల్లో వేయకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని చెప్పుకొచ్చారు, ఈ ఉత్సవాలను సామరస్యంగా ముగించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్సై పి ఉదయ్ కుమార్ కోరారు.

ఈ సమావేశంలో వెల్గటూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సుమారు 150 మంది గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి... తండాల ఆశాదీపం!

- గిరిజనుల గొంతుకగా మారిన బీజేపీ నేత భూక్యా సురేందర్.
- సురేందర్ చొరవతో కదిలిన జాతీయ కమిషన్: మూడు తండాల దాహం తీర్చడమే లక్ష్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు!

**కేసముద్రం సెప్టెంబర్ 12,ప్రజావాణి.**

నాయకుడంటే కేవలం ఓట్లు అడిగేవాడు కాదు... కష్టాల్లో ఉన్నప్పుడు నేనున్నానంటూ ముందు నిలబడేవాడని బీజేపీ నారాయణపురం గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా సురేందర్ మరోసారి నిరూపించారు. నారాయణపురం గ్రామంలోని తులస్య తండా, చెరుకొమ్ము తండా, మరియు జారుడుబండ తండాల ప్రజలు దశాబ్దాలుగా గుక్కెడు మంచి నీటి కోసం పడుతున్న అవస్థలను చూసి చలించిపోయిన ఆయన, వారి కష్టాలకు శాశ్వత విముక్తి ప్రసాదించేందుకు భగీరథ ప్రయత్నం చేశారు.

సమస్యల సుడిగుండంలో తండాలు -- అండగా నిలిచిన సురేందర్:

తాగునీరు లేక, శుద్ధమైన జలం అందక ఆయా తండాలలోని



గిరిజన మహిళలు, చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులను సురేందర్ స్వయంగా పరిశీలించారు.శనివారం నాడు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ( ఎన్ సి ఎస్ టి ) సభ్యులు పర్యటనకు వచ్చిన తరుణంలో, ఎవరూ ఊహించని విధంగా సురేందర్ గిరిజన ప్రజల తరపున ఒక గొంతుకై నిలబడ్డారు. తండాల ప్రజల తాగునీటి కష్టాలను కళ్లకు కట్టినట్లు కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు.

కమిషన్ సానుకూల స్పందన -- సురేందర్ పోరాటానికి దక్కిన విజయం:

భూక్యా సురేందర్ అందించిన క్షేత్రస్థాయి నివేదిక, ప్రజల పట్ల ఆయనకున్న తపనను చూసి జాతీయ కమిషన్ సభ్యులు ముగ్ధులయ్యారు. తక్షణమే స్పందించిన కమిషన్, ఈ మూడు తండాల ప్రజల దాహం తీర్చేందుకు గాను మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేస్తున్నట్లు అక్కడికక్కడే సంచలన ప్రకటన చేసింది. నిత్యం నీటి కోసం మైళ్ల దూరం నడిచే గిరిజన మహిళల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.తమ సమస్యను సొంత ఇంటి సమస్యగా భావించి, ఢిల్లీ స్థాయి అధికారులను సైతం ఒప్పించి మినరల్ వాటర్ ప్లాంట్ సాధించిన తమ ప్రియతమ నాయకుడు భూక్యా సురేందర్‌పై తండాల ప్రజలు పూలవర్షం కురిపిస్తున్నారు. "మా కష్టాలు తీర్చే నిజమైన నాయకుడు దొరికాడు" అంటూ గిరిజన సోదరులు, మహిళలు సురేందర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక సమరసత కోసం గురు రవిదాస్ బోధనలు ఆదర్శం

**మెదక్:** సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మట్టి కలశ యాత్రను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఇన్‌చార్జి సురేఖ సూచనలతో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు మస్కూరి బాల్‌రాజు, దంతేపల్లి సర్పంచ్, జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు ప్రణయ్‌క్, జిల్లా నాయకులు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఎస్సీ మోర్చాలో మొత్తం 35 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో మహిళలకు



ప్రాధాన్యత కల్పిస్తూ 8 మందికి అవకాశం కల్పించగా, 26 మంది పురుషులకు అవకాశం కల్పించారు. నూతనంగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేసి, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ నుంచి తీసుకువచ్చిన పవిత్ర మట్టి కలశాన్ని జిల్లా పార్టీకి అందజేశారు. జిల్లా కేంద్రం నుంచి మండలాల వారీగా, గ్రామాల వారీగా మట్టి కలశ యాత్ర నిర్వహించి విజయవంతం చేయాలని నాయకులు సూచించారు.సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ సామాజిక సమరసత, సమన్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గొప్ప సందేశాన్ని అందించారని నాయకులు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనతో సమాజాన్ని ముందుకు నడిపిన ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సామాజిక సమరసత, సమన్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సిఐ సమీక్ష.

**హుజూర్నగర్ సెప్టెంబర్ 12 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం లోని మట్టపల్లి కృష్ణానది వద్ద ఈనెల 14 నుండి 25 వరకు జరిగే వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై హుజూర్నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులు సమీక్ష నిర్వహించారు. ఘాట్ ను పరిశీలించి లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, బారికేట్లు, భద్రతా వలలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణపై సూచనలు చేశారు. నాగార్జున సిమెంట్, సాగర్ సిమెంట్ యాజమాన్యాలు సహకరించాలని సిఐ చరమంద రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, మట్టపల్లి సర్పంచ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల ప్రజాసేవకు ఘన సన్మానం

- జడ్పీటీసీ దామోదర్ రాజుకు ఘన వీడ్కోలు



**మన ప్రజావాణి చిత్తూరు, సెప్టెంబర్** చౌడేపల్లి జడ్పీటీసీ సభ్యుడు దామోదర్ రాజుకు ఘన వీడ్కోలు, సన్మానం లభించింది. చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ సభ్యుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రాజును జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు శాలువా కప్పి సత్కరించి అభినందించారు.ఐదేళ్ల పదవీకాలంలో చౌడేపల్లి జడ్పీటీసీ సభ్యుడిగా దామోదర్ రాజు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన తీరు ఈ సందర్భంగా పలువురి ప్రశంసలు అందుకుంది. నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పోషించిన పాత్రను పలువురు గుర్తుచేసుకున్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జడ్పీ సీఈఓ ప్రకాష్ నాయుడు తదితరులు దామోదర్ రాజును అభినందిస్తూ, ప్రజాప్రతినిధిగా తన పదవీకాలంలో అందించిన సేవలను కొనియాడారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు తమ ఐదేళ్ల అనుభవాలను పంచుకుని పరస్పరం అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# మరణంలోనూ నేత్రదానంతో వెలుగులు

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 12(ప్రజావాణి):**ఎండపల్లి మండల భారత రాష్ట్ర సమితి తాజా మాజీ అధ్యక్షుడు, గుల్లకోట గ్రామానికి చెందిన సింహాచలం జగన్ శనివారం రోజున ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. జీవించి ఉన్నప్పుడు ప్రజాసేవలో ముందున్న ఆయన, మరణిస్తూ కూడా తన



నేత్రాలను దానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. చనిపోతూ కూడా నలుగురికి ఉపయోగపడే గొప్ప మనసు తనదని ఆయన మరొకసారి నిరూపించుకున్నారు. జగన్ అకాల మరణం, ఆయన చేసిన అవయవదానం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

# స్కూల్ గేమ్స్‌లో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థుల సత్తా



**చిలుకూరు, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):** రామాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన చిలుకూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్--17 విభాగంలో వాలీబాల్, ఖోఖో క్రీడల్లో ప్రథమ బహుమతులు సాధించగా, అండర్--14 విభాగంలో ఖోఖోలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.విజేత విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, మట్టయ్య, లెనిన్‌లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏటీపీ బ్రహ్మచారి, ఉపేందర్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యా పర్యటనకు కల్వల హెచ్‌ఎమ్ నరేందర్ ఎంపిక!

- మహబూబాబాద్ జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం.
- ఫిన్లాండ్, జపాన్ దేశాల విద్యా విధానాలపై పరిశోధన.
- మండల విద్యాధికారి కాలేరు యాదగిరి హర్షం.

**కేసముద్రం సెప్టెంబర్ 12,ప్రజావాణి.**గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విదేశీ విద్యా విధానాల పరిశీలన కార్యక్రమానికి జిల్లా నుండి ఆయన ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి కాలేరు యాదగిరి తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. నరేందర్ పాఠశాల ప్రగతికి, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన విశేష కృషికి ఈ అరుదైన గుర్తింపు దక్కిందన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం, చైనా దేశాలలో అమలవుతున్న



ఆధునిక విద్యా పద్ధతులు, అభ్యసన నైపుణ్యాలు మరియు పాఠశాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. అక్కడ నేర్చుకున్న ఉత్తమ పద్ధతులను మన విద్యా వ్యవస్థలో అమలు చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, హెచ్‌ఎమ్ నరేందర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్‌పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటరామిరెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాగర్, ఉపాధ్యక్షులు ఏవి.శ్రీధర్‌రావు, కే.నరోత్తమరెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్ జాయింట్ సెక్రటరీ డి.రాజు, సీనియర్ జర్నలిస్టులు కొలనుపాక చంద్రమౌళి, పి.మహేందర్‌రెడ్డి, మండల శ్రీశైలం తదితర జర్నలిస్టులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఫిన్లాండ్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు..

● మోడల్ స్కూల్ "అంజుమ్ సుల్తానా"ఎంపికైంది



ప్రజావాణి,నెల్లికుదురు:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోషల్ స్టడీస్ టిజీటి గా,తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తున్న ఎం.ఏ. అంజుమ్ సుల్తానా ఫిన్లాండ్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ ఫిన్లాండ్‌లోని వినూత్న, అనుభవాత్మక, కార్యకలాప ఆధారిత బోధనా పద్ధతులు, సాంకేతికత వినియోగం,సమ్మిళిత విద్య, మూల్యాంకన విధానాలను తెలుసుకోవడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్ దేశంలో పొందిన జ్ఞానం, అనుభవాలను తన విద్యార్థులకు తరగతి గది కార్యకలాపాలు, ప్రాజెక్టులు, డిజిటల్ వనరుల ద్వారా అందించి చదువును మరింత ఆసక్తికరంగా, అర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు జిల్లా అధికారుల అనుమతి తో జిల్లా లోని సహ ఉపాధ్యాయులతో పంచుకుంటానని తెలిపారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం కీలకం



చెన్నారావుపేట సెప్టెంబర్ 12 ప్రజావాణి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.రాధ అన్నారు.ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తల్లి తీసుకునే ఆహారం గర్భంలోని శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని, పోషకాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.సర్పంచ్ చిలపాక అనిత మొగిలి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు వంటి ఆహారం తీసుకోవాలన్నారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతోనే తల్లులు, పిల్లల్లో పోషక లోపాలను అధిగమించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రజిత, సరోజన, ఏఎన్ఎం రమ, ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం మత్స్య సంఘానికి ఏకగ్రీవ సారథ్యం



చెన్నారావుపేట సెప్టెంబర్ 12 ప్రజావాణి మండలంలోని కోనాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. గ్రామ పెద్దలు, సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అన్నెబోయిన సారంగం, ఉపాధ్యక్షుడిగా అన్నెబోయిన రాకేష్, కార్యదర్శిగా నూనె చిరంజీవి ఎన్నికయ్యారు.డైరెక్టర్లుగా మండల అనిల్, కీసరి సాంబశివ, బోనాల భద్రయ్య, మిట్టపల్లి నవీన్, గొర్రె రవి, అన్నెబోయిన శ్రీను ఎంపికయ్యారు.కమిటీ ఎన్నిక సఖ్యతతో ఏకగ్రీవంగా జరగడంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.మత్స్యకారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతోపాటు సంఘ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

# తెలంగాణలో నాన్-డెయిరీ పనీర్‌పై ఏడాది నిషేధం




కూకట్‌పల్లి (ప్రజావాణి)సెప్టెంబర్ 12 ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నాన్-డెయిరీ, కృత్రిమ, అనలాగ్ పనీర్ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. ఈ నిషేధం 2026 సెప్టెంబర్ 10 నుంచి తక్షణమే అమల్లోకి వచ్చింది.తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్--2006లోని సెక్షన్ 30(2)(ఖ) కింద ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 10న గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 807 విడుదలైంది. అసలు పనీర్‌కు బదులుగా నాన్-డెయిరీ పదార్థాలు:పాల కొవ్వు లేదా పాల ఘనపదార్థాలను పూర్తిగా లేదా కొంతవరకు వెజిటబుల్ ఆయిల్, వెజిటబుల్ ఫ్యాట్, స్టార్చ్ వంటి నాన్-డెయిరీ పదార్థాలతో భర్తీ చేసి తయారు చేసే ఉత్పత్తులను అనలాగ్ పనీర్‌గా పరిగణిస్తారు. వీటిని పనీర్‌గా పేర్కొంటూ విక్రయించడం కూడా నిషేధ పరిధిలోకి వస్తుంది.నిబంధనలు ఉల్లంఘించి ఇలాంటి ఉత్పత్తులను తయారు చేసినా, నిల్వ చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అయితే చట్టబద్ధంగా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా తయారయ్యే స్టాండర్డైజ్డ్ ఆహార ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తించదని పేర్కొన్నారు.ఈ నిర్ణయంతో వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన పాల ఉత్పత్తులు అందేలా చర్యలు మరింత కఠినతరం కానున్నాయి.

# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం



మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 12 క్రమశిక్షణతో కూడిన క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని క్రీడల గౌరవ కార్యదర్శి, ఏరియా సీనియర్ పిఓ ఎం కార్తీక్ తెలిపారు. శనివారం పట్టణంలోని సింగరేణి మైదానంలో 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ, నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు క్రీడలు మంచి ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడాకారులు ఏరియా స్థాయిలోనే కాకుండా కంపెనీ స్థాయి కోలిండియా స్థాయి పోటీల్లో సైతం పాల్గొని, సింగరేణి ఖ్యాతిని నలుదిశలా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకుడు, సిఈఆర్ క్లబ్ సెక్రెటరీ పెద్దపల్లి బానయ్య, క్రీడల సమన్వయకర్త శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన గణనాథుడు..

■ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో 300 ఉచిత విగ్రహాల పంపిణీ.
■ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.
■ ఓజో ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు.





హుజూర్‌నగర్ సెప్టెంబర్ 12 (ప్రజావాణి) వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. భక్తి, సేవ, ఐక్యత అనే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ఒక్కో గ్రామంలో ఒక్కో గణపతి ప్రతి వీధిలో పండుగ సందడి వినాయక చవితి వేడుకలకు హుజూర్‌నగర్ నియోజకవర్గం సిద్ధమవుతున్న వేళ భక్తులకు వినాయక విగ్రహాలను ఉచితంగా అందించే సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని భక్తులకు 300కు పైగా వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. వినాయక చవితి అంటే కేవలం పూజలు, ఉత్సవాలకే పరిమితం కాకుండా ప్రజలను ఒకచోట చేర్చే పండుగగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత, భక్తులు ఉత్సాహంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకుని పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ వినాయక చవితి భక్తికి మాత్రమే కాకుండా జ్ఞానం, ఐక్యత, సోదరభావం, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను గుర్తుచేసే పర్వదినమన్నారు. ప్రతి గ్రామంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. 300కు పైగా విగ్రహాల పంపిణీతో నియోజకవర్గం లోని గ్రామాల్లో గణేష్ ఉత్సవాల సందడి మరింత పెరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

● ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి.





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు.శనివారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపురం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల అందుబాటు, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతోపాటు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం--6, పేర్ల తొలగింపునకు ఫారం--7, వివరాల సవరణకు ఫారం--8 దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్. విజయభాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సాత్విక్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

● సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ





మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 12 ప్రతి ఒక్కరు పర్యావరణ హితుగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. సింగరేణి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు తీవ్రంగా కాలుష్యం చెంది, జలచరాలు నశిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణే ధ్యేయంగా ఏరియాలో సింగరేణి యాజమాన్యం వేలాది మొక్కలను నాటిందని, ఆనాడు నాటిన చిన్న మొక్కలే నేడు మహావృక్షాలుగా మారి పట్టణానికి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. విఘ్నేశ్వర పూజ అంటేనే ప్రకృతి ఆరాధన అని, గణపతి ఆగమనం నుండి నిమజ్జనం వరకు ప్రతి ఘట్టం ప్రకృతితోనే ముడిపడి ఉందన్నారు. వినాయకునికి సమర్పించే 21 రకాల పత్రి కేవలం పూజాద్రవ్యాలు మాత్రమే కాకుండా మానవాళికి ఆరోగ్యాన్ని ఇచ్చే దివ్యమైన మూలికలని తెలిపారు. ప్రకృతి సమానత్వాన్ని, పర్యావరణ పరిరక్షణ చాటి చెప్పే వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకుని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కౌన్సిల్ సభ్యుడు ఈ రాజేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పీఓ సత్యనారాయణ, అధికారులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరీషునికి ఘనంగా వసంతోత్సవ సేవ...

● అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం.
● శోభాయమానంగా జల నారాయణుడికి నక్షత్ర హారతి.







సెప్టెంబర్ 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్ప మాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యా లతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను స్వామి వారికి సమర్పించారు. ఉదయం 10:30 లకు శ్రీవారికి పట్టు పితంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నేటి సాయంత్రం ఆలయ తిరు మడ వీధులలో స్వామివారిని ఊరే గించారు. స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణుడికి నక్షత్ర మంగళ హారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. బాద్రపద మాసం సందర్భంగా రాత్రి 8 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవను నిర్వహించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు . చెరును మానేపలి మురళీకృష్ణ గోపికృషలు తెలిపారు.

# ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ దిశా నిర్దేశం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బందువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు.

ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.

అత్యవసర మెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు





ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత



పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో రిపోర్టర్ ఐలయ్య మృతి

● ఐలయ్య మృతి జర్నలిస్టులోకానికి తీరని లోటు,

● పూల మాల వేసి సంతాపం తెలిపిన పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు





**పెద్దవంగర; సెప్టెంబర్ 12 ప్రజావాణి** రిపోర్టర్ చింతల్ ఐలయ్య మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటు అని పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు. శనివారం మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల ఐలయ్య(35) హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ నందు బ్రెయిన్ ట్యూమర్ మరియు స్ట్రోక్ తో మరణించడం జరిగింది. గత కొంతకాలంగా బ్రెయిన్ లో ఏర్పడిన గడ్డ వల్ల అనారోగ్యానికి గురై చికిత్స కోసం గత కొంత కాలంగా వరంగల్ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స కోసం వెళ్లగా డాక్టర్లు హైదరాబాద్ హాస్పిటల్ కు రెఫర్ చేయగా శుక్రవారం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ నందు చికిత్స కోసం వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల శనివారం మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు ఐలయ్య మృతదేహానికి పూల మాలవేసి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కొండ సతీష్, తులసి వేణు, రాయారపు రాజు, సుధగాని యాకన్న, గంగారపు మధు, దోనాల రత్నాకర్ రెడ్డి, తాళ్లపల్లి మల్లేష్, సుంచు మురళి, ఎరుకల సమ్మయ్య, జాటోత్ దామోదర్, చట్టు యాకన్న, యాసారపు భాస్కర్, కూతాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బెక్కెం గ్రామంలో బీపీల్ సీజన్-8 ఎస్ ఆర్ బి సన్ రైజర్స్ టీం ప్రాక్టీస్ జెర్సీ లాంచ్





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 12** ఎస్ ఆర్ బి సన్ రైజర్స్ టీం ప్రాక్టీస్ జెర్సీని స్పాన్సర్ చేసిన చింతకుంట మాజీ సర్పంచ్ కుమారుడు డి. చందుకిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ముందుగా టీం ప్రాక్టీస్ జెర్సీ స్పాన్సర్ అయిన ఙ. చందుని సన్ రైజర్స్ కెప్టెన్ డి .మహేష్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అనంతరం స్పాన్సర్ తో కలిసి ప్రాక్టీస్ జెర్సీని లాంచ్ చేయడం జరిగింది. టీం సభ్యులకు కూడా ప్రాక్టీస్ జెర్సీని అందజేయడం జరిగింది. మాపై చూపిన అభిమానానికి, అందించిన సహకారానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో టీం కెప్టెన్ : డి. మహేష్ వైస్ కెప్టెన్ : డి. పవన్ వికెట్ కీపర్ : జిక్కి విష్ణు ఆల్ రౌండర్ : జగన్ శరత్ బన్నీ నాగపురి రాములు తదితరులు పాల్గొనడం జరిగింది జెర్సీ మాత్రమే కాదు... గెలుపుకి స్ఫూర్తినిచ్చాడు! బిపిఎల్ -8 ఎస్ ఆర్ బి టీం ప్రాక్టీస్ జెర్సీ స్పాన్సర్ డి . చందుకి టీం తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం

● విద్యార్థులకు మెరుగైన విద్య, మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం.

● పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోగిల రాంబాబు.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ములుగు జిల్లా జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, వసతి గృహ నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, భద్రత, నాణ్యమైన భోజనం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోగిల రాంబాబు మాట్లాడుతూ పాఠశాల/కళాశాల అభివృద్ధి తమ కమిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు, వారికి అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రమైన వాతావరణం, స్వచ్ఛమైన తాగునీరు, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, వసతి గృహ పరిస్థితులు, నాణ్యమైన భోజనం వంటి అంశాలను కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి




విద్యతోపాటు ఆరోగ్యం, పోషకాహారం, సురక్షిత వాతావరణం, వసతి సౌకర్యాలు ఎంతో కీలకమని రాంబాబు అన్నారు. పాఠశాల/కళాశాలలో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు తల్లిదండ్రులు వాటిని పేరెంట్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సమస్యలను కమిటీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే సంబంధిత అధికారులతో సమావేశమై పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల



యాజమాన్యం, పేరెంట్స్ కమిటీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలతోపాటు, సౌకర్యవంతమైన వసతి, ఆరోగ్యకరమైన భోజనం, సురక్షితమైన వాతావరణం కల్పించడమే కమిటీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కిషన్, ప్రధాన కార్యదర్శి రాజేష్, సహాయ కార్యదర్శి ప్రీతి, సభ్యులు కల్పన, రాజబాబు, రవికుమార్, సైదులు, రాజు తదితరులతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో పాడెద్దు మృతి



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 12. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధి లోని, పడమటి తండా గ్రామపంచాయతీ లో కొక్యతండాకు చెందిన, భూక్య దేవ్లాకు సంబంధించిన వ్యవసాయ కాడెద్దు భారీ వర్షాలు రావడంతో, కరెంటు స్తంభాల కరెంటు తీగలు తెగి పాడెద్దు పై పడటంతో, కరెంటు షాక్ తో అక్కడికక్కడే కాడెద్దు మృతి చెందింది. వ్యవసాయానికి పనికొచ్చే యెద్దు మృత్యువాత పడడంతో దేవ్లా అనే రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పడమటి తండా గ్రామ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

# నేషనల్ హైవే అధికారులు....జర మా కోతులనడుమ కు దారి చూపెట్టండి

● ఎన్ హెచ్ అధికారులకు కనపడని కోతులనడుమ

● అండర్ పాస్ నిర్మించాల్సిందే.లేనిచో ఆందోళనలు మరింత ఉధృతం.

● ఎన్‌హెచ్--563పై కోతులనడుమ గ్రామస్తుల ధర్నా నినాదాలు..

**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-** ఎల్కతుర్తి మండలంలోని కోతులనడమ గ్రామం వద్ద ఎన్‌హెచ్--563 రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో గ్రామానికి అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ రైతులు, గ్రామస్తులు శనివారం ఎన్‌హెచ్--563 రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ డిమాండ్‌ను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



ఎన్‌హెచ్--563 రోడ్డు నిర్మాణం కారణంగా గ్రామం నుంచి రైతులు తమ వ్యవసాయ భూములు,బావులు,పశువుల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు దాటి వెళ్లాల్సిన పరిస్థితిలో రెండు నుంచి మూడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామ సమీపంలో తప్పనిసరిగా అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సొసైటీబ్యాంకు మాజీ అధ్యక్షులు తో పాటు పలువురు రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు. అండర్‌పాస్ మంజూరు చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం అని వారు హెచ్చరించారు. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి సీఐ శ్రీను ఆధ్వర్యంలో ఎల్కతుర్తి ఎస్ఐ నర్సింహారావుతో పాటు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా కొనసాగడంతో ఎన్‌హెచ్--563పై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గ్రామ రైతుల సమస్యను అధికారులు,ఎన్‌హెచ్ అధికారులు పరిశీలించి, గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# ప్రజల అందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి

● కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్







**ప్రజావాణి సెప్టెంబర్ 12** కమలాపూర్ ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఊరి కోసం ఒక్కరోజు శ్రమదాన కార్యక్రమం 18వ వారం కమలాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి శ్రమదానం నిర్వహించారు పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు తొలగించి శుభ్రం చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు ఎవరి పరిసరాలను వారు శుభ్రంగా ఉంచుకుంటే గ్రామశీ స్వచ్ఛ కమలాపూర్ గా మారుతుందన్నారు పారిశుద్ధ పరిరక్షణతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఊరి కోసం ఒక్కరోజు పేరుతో ఈ పాఠశాల ఆవరణమును పరిశుభ్రంగా చేశారని ముళ్ల పొదలు పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన పాఠశాల ఆవరణ ఇప్పుడు చాలా అందంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు మార్కా అశోక్ తిరుపతి పిల్లి సతీష్ ఎండవెల్లి మల్లారెడ్డి రామిశెట్టి రాజయ్య తుమ్మ రాకేష్ గంధసిరి బిక్షపతి పుల్లా ఐలయ్య మౌటం సంపత్ రత్నం కనుకుంట్ల రవీందర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సర్పంచ్ స్థానంలో భర్త.. 'పెత్తనం'పై చర్చ

**(పుల్కల్ ) మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పెద్దరెడ్డిపేట గ్రామంలో మహిళా సర్పంచ్‌గా కుమ్మరి అనసూయ ఎన్నికైనప్పటికీ, ఆమె స్థానంలో భర్త లింగయ్య సర్పంచ్ కుర్చీలో కూర్చొని విధులు నిర్వహిస్తున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ కార్యాలయంలో ఆయన కూర్చున్న ఫొటోలు, అలాగే 5 సంవత్సరాలు నాదే..ఏం చేసుకుంటారో చేసుకోండి.. చూసుకుందాం.. ఊరికే ఒకడే రాజు ఉంటాడు. అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న స్టేటస్‌పై గ్రామంలో చర్చ జరుగుతోంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ, ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో భర్తలు లేదా కుటుంబ సభ్యులు అధికారాలు చెలాయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎన్నికైన సర్పంచ్ అనసూయ స్వయంగా అధికారిక విధుల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మహిళా సాధికారత లక్ష్యం నెరవేరేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.





# ప్రజల ఓటు హక్కును కాపాడాలి

- 22ఏ భూవ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలి



**కూకట్‌పల్లి విలేజ్, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):** ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగు ఆనంద్ రావు అన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు.అదేవిధంగా కూకట్‌పల్లి పరిధిలోని 22ఏ భూవ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని మొలుగు ఆనంద్ రావు డిమాండ్ చేశారు. 22ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ఆస్తులు, హక్కులకు సంబంధించిన అంశాల్లో అధికారులు పూర్తి పారదర్శకత పాటించాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని మొలుగు ఆనంద్ రావు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత




**మేడిపల్లి సెప్టెంబర్ 12( మన ప్రజావాణి)** ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 63/26,39లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాన్ని శనివారం మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వ స్థలాలను కాపాడటమే రెవెన్యూ శాఖ బాధ్యత అని,నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మా ణాలు చేపట్టే వారిపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు.

# 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండల కేంద్రంలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పీఎం శ్రీ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) గ్రౌండ్స్ లో ఈ క్రీడలను ఏర్పాటు చేశారు.ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రేగ కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడాకారులు చదువును నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, క్రీడలు మరియు చదువు రెండూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ మండల స్థాయి క్రీడల్లో మండలంలోని 8 వివిధ పాఠశాలలకు చెందిన జేడీపీ, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14, అండర్-16 విభాగాల్లో కోకో, కబడ్డీ, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. సుమారు 400 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేవతి అధ్యక్షత వహించగా, మండల క్రీడా కన్వీనర్ ఎంఈఓ శ్రీనివాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ యలం ఆదినారాయణ, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ వంక రాంచందర్, ఫిజికల్ డైరెక్టర్ గడ్డం లక్ష్మీనారాయణ, విజయ, పీఈటీలు సతీష్, కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో? రైతు ఆవేదన




**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా: (ప్రజావాణి): మంచాల. సెప్టెంబర్ 13** మంచాల గ్రామానికి చెందిన రైతు గ్యార మైసయ్య కరెంటు సమయానికి రాక తన పొలంలో వరి నాటు ఎండిపోయింది. వర్షాభావ పరిస్థితులలో బోర్లపైనే ఆధారపడిన రైతు. విద్యుత్ సమస్య చాలా కీలకంగా మారుతుంది.బావి దగ్గర కరెంటు లేకపోవడం వల్ల రైతు ఆవేదనకు గురి అవుతున్నారు.వ్యవసాయ బావుల దగ్గర విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా, శారీరకంగా మరియు మానసికంగా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.పంటలు ఎండిపోవడం ఉ ఆర్థిక నష్టం దిగుబడి తగ్గడం: పంటలకు సరైన సమయంలో నీరు అందక పంటలు ఎండిపోతాయి. దీనివల్ల పెట్టుబడి కూడా చేతికి రాకుండా పోతుంది.ఆర్థిక భారం: కరెంటు లేనప్పుడు ప్రత్యామ్నాయంగా.ధరలు ఎక్కువగా ఉండటం వల్ల పెట్టుబడి ఖర్చు విపరీతంగా పెరుగుతుంది. రైతు రాత్రి వేళల్లో సాగు: ప్రభుత్వం పగటిపూట కాకుండా అర్ధరాత్రి వేళల్లో కరెంటు ఇచ్చినప్పుడు రైతులు నిద్రలేకుండా బావుల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. పాముల భయం: చీకట్లో బావుల వద్దకు వెళ్లడం వల్ల పాము కాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రతి ఏటా ఎంతో మంది రైతులు రాత్రి పూట పొలాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.విద్యుత్ షాక్‌లు: కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, మోటర్ల వద్ద ఫ్యూజ్‌లు వేసే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.కరెంటు లో-వోల్టేజీ (లో వాల్టెజ్ ) రావడం వల్ల మోటర్లు కాలిపోతుంటాయి. వాటిని రిపేరు చేయించడానికి వేల రూపాయలు ఖర్చవుతాయి. సమయ పాలన లేకపోవడం: రోజుకు కొన్ని గంటలు మాత్రమే కరెంటు ఇవ్వడం, అది కూడా ఎప్పుడు వస్తుందో గ్యారంటీ లేకపోవడంతో నీటి తడులు సక్రమంగా పెట్టడం సాధ్యం కరెంటు లేకపోవడంతో పంట పండుతుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇది రైతులను మానసిక వేదనకు గురిచేస్తుంది. కరెంటు 24 గంటలు వేయగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దళిత స్పీకర్ పై బీఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ మహా ధర్నా

**ప్రజావాణి సెప్టెంబర్ 12** దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా శనిగరం కూడలిలో 500 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ఆందోళన దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ ను తెలంగాణ సమాజం తరిమికొట్టాలి కాంగ్రెస్ నాయకుల పిలుపు శాసనసభ స్పీకర్ దళితనేత గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కమలాపూర్ మండలం శనిగరం గ్రామం కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహాధర్నా నిర్వహించారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని బీఆర్ఎస్ తీరును తీవ్రంగా వ్యతిరేకించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు దళితుల పట్ల బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు దళిత వ్యతిరేక విధానాలను పాల్పడుతున్న బిఆర్ఎస్ ను తెలంగాణ సమాజం తిరస్కరించాలని పిలుపునిచ్చారు






ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని వ్యక్తిగత విమర్శలు అనుచిత వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి మంచిది కాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు ఈ మహా ధర్నాలో డిసిసి ఇన్చార్జీలు పాడి కల్పన రాజేశ్వరరావు ముఖ్య నాయకులు తౌటం రవీందర్ బాలసాని రమేష్ డాక్టర్ మౌటం కుమారస్వామి తడక శ్రీకాంత్ మాట్లా రమేష్ బొల్లం రాజిరెడ్డి విష్ణు దాస్ వంశీధర్ రావు ఆడేపు విజయ పుల్ల శోభన్ రెక్కల నారాయణరెడ్డి గూడెం నాంపల్లి



ప్రభాకర్ జనగాని కృష్ణ గట్టు శ్రీధర్ నెగ్గుల లింగయ్య మాట్ల కళ్యాణ్ కొండ తిరుపతి పరశు రాములు పల్లె సమ్మిరెడ్డి దూడ శ్రీకాంత్ రెడ్డి నవీన్ భాషబోయిన రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మధిర "అభివృద్ధి" పనులపై కలెక్టర్ ఆకస్మిక పర్యటన తనిఖీలు...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకడమిక్ బ్లాక్‌లు, డార్మెటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలల నిర్మాణ పనులు మమ్మురంగా జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే మధిర నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత




గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌళిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి భవనాల అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌళిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని



సదుపాయాలు కల్పించాలన్నారు.నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చింతకాని మండలంలోని లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట బోనకల్ తహసీల్దారు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# థ్రెడ్ ఆర్ట్‌తో జగ్గారెడ్డికి చిత్రపటం.. చదువు కొనసాగించేందుకు భూమి సమస్య పరిష్కారం కోసం శివాని విజ్ఞప్తి

**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 12 ( రాయికోడ్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి 12 ఏళ్లుగా వివాదంలో ఉండటంతో చదువు కొనసాగించాలా.. ఆపేయాలా అనే సందిగ్ధంలో పడింది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన విద్యార్థిని శివాని. అయితే చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకూడదనే పట్టుదలతో ఆమె చేసిన ప్రయత్నం ప్రత్యేకంగా నిలిచింది.శివాని మోడల్ స్కూల్‌లో చదువుకుంది. ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ ( ఎ సి సి ఏ ) కోర్సు చేస్తోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది.శివాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించేందుకు ఆ భూమే ప్రధాన ఆధారం. అయితే భూమి 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

చదువు ఆపేయాలని తండ్రి సూచించినా..

కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక చదువు మానేయాలని తండ్రి సూచించినా, శివాని మాత్రం చదువును మధ్యలోనే ఆపేయడానికి సిద్ధపడలేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తన చదువును కొనసాగించవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కారం చూపగలరనే నమ్మకంతో జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది.

జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ఒక ప్రత్యేకమైన బహుమతి



ఇవ్వాలని భావించిన శివాని.. చిన్నప్పటి నుంచే ఉన్న ఆర్ట్‌పై ఆసక్తితో థ్రెడ్ ఆర్ట్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ తయారీని నేర్చుకుని, ఏకంగా పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది.

పది రోజుల శ్రమతో చిత్రపటం

తన చేతులతో రూపొందించిన చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించేందుకు గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్‌ను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది.

శివాని తాను పది రోజుల పాటు కష్టపడి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి బహూకరించింది.

కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

చిత్రపటం వెనుక ఉన్న శివాని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతోంది తదితర వివరాలను



అడిగి తెలుసుకున్నారు.

తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో ఉందని, రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్‌లో ఉందని శివాని వివరించింది. భూమి సమస్య పరిష్కారమైతే తిరిగి చదువు కొనసాగించి చార్టర్డ్ అకౌంటెంట్‌గా తన లక్ష్యాన్ని చేరుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది.

శివాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి.. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి భూమి సమస్యపై మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువును మధ్యలో ఆపకుండా తన లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని శివానిని ప్రోత్సహించారు.ఒక చిత్రపటాన్ని బహూకరించేందుకు వచ్చిన శివాని.. తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వెళ్లింది. ఆమె చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతే కావచ్చు.. కానీ దాని వెనుక ఉన్న చదువుకోవాలనే తపన, కుటుంబాన్ని నిలబెట్టాలనే బాధ్యత, సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల ఈ కలయికను ప్రత్యేకంగా నిలిపాయి.

# యాకయ్య మృతికి జక్క అశోక్ సంతాపం

**చెన్నారావుపేట సెప్టెంబర్ 12 ప్రజావాణి** మండల కేంద్రంలోని జల్లి గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది యాకలక్ష్మి భర్త జిల్ల యాకయ్య మృతిచెందడంతో మండల మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్ శనివారం ఆయన నివాసానికి వెళ్లారు. యాకయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని అశోక్ యాదవ్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ యాట సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కారోబార్ దొంతరబోయిన రాజేందర్, పంచాయతీ సిబ్బంది కాలపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాల్యానికి భరోసా.. కిశోరాల ఆత్మరక్షణే ధ్యేయం!

● కేసముద్రంలో బాలికల సంఘాల అవగాహన సదస్సు। ఆరోగ్యం, విద్యే ఆయుధాలుగా ఎదగాలని పిలుపు.



కేసముద్రం, సెప్టెంబరు 12, ప్రజావాణి.నేటి కిశోర బాలికలే రేపటి సమాజానికి దిశానిర్దేశకులు. వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుంది. ఇదే లక్ష్యంతో కేసముద్రం మండల కేంద్రంలో కిశోర బాలికల సంఘాల సభ్యులకు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. బాలికల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ఈ సదస్సు సాగింది.

హక్కుల రక్షణ.. ఐక్యతతోనే సాధ్యం!

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. బాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

విద్యే అసలైన ఆయుధం:

ప్రతి బాలిక ఉన్నత చదువులపై దృష్టి సారించి, తమ కలలను నిజం చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం:

కిశోర ప్రాయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు.

సామాజిక రుగ్మతలపై పోరు:

బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, వాటి నివారణకు అందరూ నడుం బిగించాలని కోరారు.

ఆత్మరక్షణే కవచం:

ఆపద సమయాల్లో తమను తాము కాపాడుకునేందుకు ఆత్మరక్షణ విద్యల ప్రాధాన్యతను బాలికలకు కళ్లకు కట్టినట్లు వివరించారు తమ సమస్యలను నిర్భయంగా పంచుకున్న బాలికలకు, వాటి తక్షణ పరిష్కార మార్గాలను అధికారులు, సంఘాల ప్రతినిధులు సూచించారు. సంఘాల ద్వారా ఐక్యంగా ఉంటూ.. హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారుఈ వినూత్న కార్యక్రమంలో వీఓఏలు గంధసిరి లావణ్య, మోడెం హరిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ముత్యాల రేణుక, కెంచ సౌందర్య కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు వెంకటమ్మ, నవీన, సృజన, యాకాంత మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత జర్నలిస్టు మహాసభల విజయానికి కార్యాచరణపై చర్చ



మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 12 (సంగారెడ్డి ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధిసంగారెడ్డి జిల్లా కేంద్రం: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్‌లో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, విధివిధానాలపై జిల్లా అధ్యక్ష బృందం, రాష్ట్ర నాయకులు విస్తృతంగా చర్చించారు. మహాసభలకు దళిత జర్నలిస్టులను పెద్ద సంఖ్యలో తరలించే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, సభ నిర్వహణ ఏర్పాట్లు, బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై నాయకులు చర్చించారు. మహాసభలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమష్టి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఎయిర్‌టెల్ సిమ్ రీప్లేస్‌మెంట్ పేరిట విచ్చలవిడి దోపిడీ: నిబంధనలకు విరుద్ధంగా రూ. 300 డిమాండ్ చేసిన రిటైలర్!

● రూ. 50 రుసుముకు రూ. 300 వసూలు... ప్రశ్నిస్తే సేవలు నిరాకరణ! అమాయక ఏజెన్సీ ప్రజల సొమ్ము ఎంత దోచుకున్నారో తేల్చాలని వినియోగదారుల ఆగ్రహం







వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 12 (ప్రజావాణి):టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ నిర్ణయించిన ఉమ్మడి సర్వీసు నిబంధనలను కాలరాస్తూ, ఏజెన్సీ ప్రాంత వినియోగదారుల నుంచి అక్రమంగా అదనపు సొమ్ములు దండుకుంటున్న ఉదంతం మండల కేంద్రంలో కలకలం రేపింది. అధికారిక నిబంధనల ప్రకారం సిమ్ రీప్లేస్‌మెంట్ లేదా సిమ్ స్వాపింగ్ ప్రక్రియకు వినియోగదారుడు చెల్లించాల్సిన చట్టబద్ధమైన సర్వీస్ రుసుము కేవలం రూ. 50 మాత్రమే. కానీ, స్థానిక ఎయిర్‌టెల్ రిటైలర్ ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఏకంగా రూ. 300 వసూలు చేస్తున్నట్లు స్పష్టమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుడు సిమ్ మార్పిడి కోసం సదరు రిటైలర్ దుకాణానికి వెళ్లగా, రీప్లేస్‌మెంట్ కోసం రూ. 300 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు. ఎయిర్‌టెల్ కంపెనీ అధికారికంగా నిర్ణయించిన ధర రూ. 50 మాత్రమే అని ప్రశ్నించగా, రూ. 50కి సేవలు అందించేది లేదంటూ రిటైలర్ అహంకారంతో సమాధానమిచ్చి సిమ్ మార్చడానికి స్పష్టంగా నిరాకరించాడు. ఏజెన్సీ పరిధిలో అధికారిక కస్టమర్ కేర్ సెంటర్లు లేదా కంపెనీ ఎక్స్‌ప్రెస్ స్టోర్లు అందుబాటులో లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని, అత్యవసర పనిలో ఉన్న వినియోగదారుల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఇంతకాలంగా సమాచారం లేక, నిబంధనలపై అవగాహన లేక అమాయక ఏజెన్సీ ప్రజల దగ్గర సదరు రిటైలర్లు ఇంకెంత మొత్తం దోచుకున్నారోనని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రిటైలర్లపై ఎయిర్‌టెల్ యాజమాన్యం మరియు భారతీయ టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రై) తక్షణమే స్పందించాలి! నిర్దేశిత రుసుము కంటే ఏకంగా ఆరు రెట్లు అదనంగా డిమాండ్ చేస్తూ వినియోగదారులను దోపిడీకి గురిచేస్తున్న సదరు రిటైలర్‌పై వెంటనే తనిఖీలు చేపట్టి, ఏజెంట్ లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారులు సైతం ఇకపై ఏ ఒక్కరూ ఇలాంటి అక్రమ అదనపు వసూళ్లకు లొంగకూడదని హెచ్చరిస్తూ, ఎయిర్‌టెల్ నోడల్ ఆఫీస్ లేదా 121 / 198 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లకు నేరుగా ఫిర్యాదు చేయాలని పత్రికాముఖంగా కోరుతున్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.



కొత్తగూడెం/మన ప్రజావాణి (12 సెప్టెంబర్ 26): సెప్టెంబర్ 27 28 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరుగుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు ధర్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల బ్రోచర్ను శనివారం రోజు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆవిష్కరించి, అమర్ సింగ్ మాట్లాడుతూ హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, తాను నాయక్ నంగారా ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మహాసభల సందర్భంగా గిరిజన సంప్రదాయ, సాంస్కృతి కార్యక్రమాలను తాను నాయక్ పేరిట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా గిరిజన సంఘం మహాసభలో చర్చించి, భవిష్యత్తు ఉద్యమానికి రూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలను ఐక్యంగా సంఘటిత పరిచి, భవిష్యత్తులో వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షణ్ముఖ, జిల్లా నాయకులు తేజావత్ వెంకన్న, భూక్య రమేష్, గుగులోత్ జగన్, సత్యభాయి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

● యంగ్ ఇండియా సేవా సమితి సీతానాగారం ఆధ్వర్యంలో



గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 12. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని సీతానాగారం గ్రామ శివారు, కొమ్ములవంచ గ్రామంలో ఇటీవల మైదం సోమయ్య భార్య సోమాక్క అనారోగ్యంతో మృతి చెందారు. సీతానగరం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలకు నిరంతరం అండగా ఉంటూ, తమ వంతు సహాయ సేవలను అందిస్తున్న, యంగ్ ఇండియా సేవా సమితి వారు, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ... తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని, సీతానాగారం గ్రామ సర్పంచ్ భూక్యమంగిలాల్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వలబోజు వెంకటేశ్వర్లు చారి ల ఆధ్వర్యంలో అందజేశారు. తధానంతరం మృతురాలి కుమారులు మైధం ఉపేందర్, యాకంతం లకు అండగా ఉంటామంటూ.. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా సేవ సమితి సభ్యులు మైధం రాజు పటేల్, సెగ్గం కృష్ణ సీఆర్పీఎఫ్, గోపు రంగారెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు చారి, భుక్యా మంగిలాల్ నాయక్, దిగోజు శ్రీనివాస్ చారి, కొమ్మినేని సాయిలు, ప్రసాద్ , మహేందర్, బొమ్మరతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అడవులు,వన్య ప్రాణాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● గూడూరు ఫారెస్ట్ రేంజర్ అధికారి జి.ప్రసాదరావు





గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 12. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, అడవులు, వన్యప్రాణాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గూడూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. ప్రసాదరావు అన్నారు. శనివారం జిల్లా అధికారులు శ్రీమన్నారాయణ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ లతో కలిసి, కొత్తగూడ మండలం శ్రీ శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి, దేవాలయ ప్రాంగణం, భీముని పాదం, అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ -- మనందరి బాధ్యత. మానవ మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు అడవులు, వన్యప్రాణులు అత్యంత కీలకమైనవి. అడవులు మనకు స్వచ్ఛమైన గాలి, నీరు, వర్షాలు అలాగే ప్రాణవాయువును అందిస్తే, వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అయితే పెరుగుతున్న పట్టణీకరణ, అటవీ నిర్మూలన, అదేవిధంగా మానవ కార్యకలాపాల వల్ల అనేక రకాల జీవరాశులు అంతరించిపోయే ప్రమాదంలో పడ్డాయి. అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అటవీ మరియు పర్యావరణశాఖ పిలుపును ఇస్తోంది. అటవీ విస్తీర్ణాన్ని పెంచడం: మన ఇంటి పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలి. అడవులను నరకడం, చెట్లను నరికివేయడం చట్టరీత్యా నేరం. వన్యప్రాణులను వేటాడటం, వాటి సహజ ఆవాసాలను నాశనం చేయడం తీవ్రమైన నేరం. వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టకూడదు. అటవీ ప్రాంతాల్లోకి విహారయాత్ర లకు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల అడవి జంతువులు ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి. అడవుల్లో నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం వల్ల వేలాది ఎకరాల అడవితో పాటు అరుదైన జీవరాశులు బూడిదమయం అవుతున్నాయి. ప్రజలు ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వన్యప్రాణులు గాయపడినా లేదా గ్రామాలు/పట్టణాల్లోకి వచ్చినా ప్రజలు స్వయంగా వాటిపై దాడి చేయకుండా, వెంటనే సమీపంలోని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, సూచనల ప్రకారం జిల్లాలో అడవి, వన్యప్రాణాల సంరక్షణ హరిత హారం, వనమహోత్సవం కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ చేయాలి.

● గిరిజన సంక్షేమశాఖ మంత్రిని కలిసిన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు





భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (12 సెప్టెంబర్ 26): భద్రాచలం ఐటీడీఏ (విద్యా విభాగం) భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ చేయాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఎమ్మెల్యేలు, కొత్తగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఖానాపూర్ ఎమ్మెల్యేల సహకారంతో కూడిన అప్‌గ్రేడ్ మెమొరాండంను అశ్వారావు పేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ట్రైబల్ మినిస్టర్ ని కలిసిన ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ / అప్‌గ్రేడ్ కావలసిన ఉపాధ్యాయులు. అసెంబ్లీలో గిరిజన సంక్షేమశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ చేయాలని శాసనసభలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రస్తావించారు. డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ చేశారు. కానీ నా మాతృ శాఖ అయిన గిరిజన సంక్షేమశాఖ పరిధిలో గిరిజన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ కాలేదని, చేయవలసి ఉన్నదని వారు అసెంబ్లీ సమావేశంలో అన్నారు. తదనంతరం గిరిజన సంక్షేమశాఖ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వ విప్, గిరిజన ఎమ్మెల్యేలు, కొత్తగూడెం ఎమ్మెల్యే సహకారంతో కూడిన మెమొరాండంను ట్రైబల్ మినిస్టర్ కి అందజేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఖచ్చితంగా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు యంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్, గూగులోత్ నరేష్, బానోత్ హరికిషన్, సురేష్ బాబు, నాగ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

# అపశృతితో పొరపాట్లు.. జరపైలం...

■ వినాయక చవితి సందర్భంగా గణేశ్ మండపం వద్ద తప్పక పాటించాల్సిన భద్రతా, జాగ్రత్తలు
■ భక్తి ఉత్సాహంలో భద్రతను మర్చిపోవద్దు...
■ ఒక్క చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణం కావచ్చు!



లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (12 సెప్టెంబర్ 26):మన హిందూదేశంలో అత్యంత పవిత్రంగా కొలిచే దేవతలలో ప్రతిఒక శుభకార్యాలలో మొదటి పూజా నిర్వహించేది శ్రీ విఘ్నేశ్వర స్వామిని, ఆ స్వామి యొక్క నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న సమయంలో పాటించాల్సిన జాగ్రతలు.

విద్యుత్ విషయంలో: అత్యంత అప్రమత్తంగా ఉండాలి మండపంలో లైటింగ్, సీరియల్ బల్బులు, సౌండ్ సిస్టమ్ కోసం నాణ్యమైన వైరింగ్ మాత్రమే ఉపయోగించాలి. వైర్లు బయటకు వేలాడకుండా, నీరు తగలకుండా చూడాలి. ఓవర్‌లోడ్ కనెక్షన్లు పెట్టకూడదు. అగ్ని ప్రమాదాలపై ప్రత్యేక: జాగ్రత్త కర్పూరం, దీపాలు, అగరబత్తులు వెలిగించే ప్రదేశంలో మండే వస్తువులు ఉండకూడదు. మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ అందుబాటులో ఉంచడం మంచిది. రద్దీ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు: పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చినప్పుడు క్యూలు, క్రమబద్ధంగా ఉండేలా వాలంటీర్లను ఏర్పాటు చేయాలి. తోపులాట జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలి. సౌండ్ సిస్టమ్ బాధ్యతగా: ఉపయోగించాలి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, నిబంధనలు, నిర్ణీత సమయాలను పాటిస్తూ, స్పీకర్లను ఉపయోగించాలి. వర్షం విషయంలో: ముందస్తు జాగ్రత్త మండపం పైకప్పు, విద్యుత్ కనెక్షన్లు, జనరేటర్ విషయంలో చర్యలు తీసుకోవాలని పెద్దతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లావుడ్యా పూర్ణ జాగ్రత్తలు సూచించారు.

# మున్సిపల్ పరిధిలోని అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో 16వ వార్డ్ ప్రజలు

● అధికారుల పరిశుద్ధ కార్మికుల నిర్లక్ష్యం ● సామాజిక కార్యకర్తపుల్లూరి ప్రశాంత్







జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజావాణి)జమ్మికుంట మున్సిపాలిటీ పరిది 16వ వార్డ్ లో అధికారుల పరిశుద్ధ కార్మికుల నిర్లక్ష్యం ఎక్కువగా ఉంది.బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి సామాజిక కార్యకర్త పుల్లూరి ప్రశాంత్ మాట్లాడుతూ వార్డ్ లో వీధి వీధి రోడ్డు శుభ్రత లేదుపచ్చి గడ్డిని తీయడం లేదు మురికి కాలువలు తీయడం లేదు శానిటేషన్ చేయడం లేదుమరి ఎందుకు 16వ వార్డ్ ప్రజల పై ఎందుకు ఇంత చిన్న చూపు వార్డ్ ప్రజలు ఇంటి నల్ల పన్నులు కట్టడం లేదాపోలీస్ క్వార్టర్స్ లో ఉన్న ప్రజలు పన్నులు కడుతున్నారాపోలీస్ క్వార్టర్స్ లో ఉన్న శుభ్రత వార్డ్ మొత్తం లో ఎందుకు ఉంటాలేదుకేవలం పాత గ్రామపంచాయతీ నుంచి పోలీస్ క్వార్టర్స్ వరకు మాత్రమే రోడ్ పై ఊడ్చుడం క్వార్టర్స్ లో గడ్డి తొలగించడం జరుగుతుంది వార్డ్ లో సంబంధం లేనట్టు మున్సిపల్ జవాన్ కార్మిక సిబ్బంది పట్టించుకోని కనీసం వార్డ్ వైపు చూడని కౌన్సిలర్ ఇక నైనా వార్డ్ లో పరిశుభ్రత లేకున్నా, మురికి కాలువలు ఎప్పటికెప్పుడు తీయకున్నాఉంటే వార్డ్ ప్రజలతో రోడ్డు కు ఎక్కి మరి ధర్నా చేసి ఉండాలిసివస్తది మా వార్డ్ పరిశుభ్రంగా ఉంచండి

# బిగ్‌బాస్ షో రద్దు చేయాలి

● హైకోర్టు న్యాయవాది ఆర్. కరుణాకర్ డిమాండ్




**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):** తెలుగు బిగ్‌బాస్ షో కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలని హైకోర్టు న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఆర్. కరుణాకర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. బిగ్‌బాస్ వంటి రియాలిటీ షోలు యువతపై, కుటుంబ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలకు విరుద్ధంగా ప్రసారమయ్యే అంశాలపై ప్రభుత్వం, సంబంధిత ప్రసార నియంత్రణ సంస్థలు సమగ్రంగా పరిశీలించాలని కరుణాకర్ కోరారు. కార్యక్రమంలో అనైతిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నాయంటూ ఆయన పలు ఆరోపణలు చేశారు. అయితే ఇలాంటి ఆరోపణలపై సంబంధిత అధికారులు వాస్తవాలను నిర్ధారించి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.బిగ్‌బాస్ షోకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులు, మహిళా సంఘాలు, మేధావులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమించాలని కరుణాకర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా, చట్టపరమైన మార్గాల్లోనే కొనసాగాలని కోరారు. తన ఆరోగ్య పరిస్థితి కారణంగా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నప్పటికీ, సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన తెలిపారు

# పెయింటర్ అసోసియేషన్ నూతన అధ్యకులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించుకుని ఏకగ్రీవంగా అధ్యక్షులు చొల్లేటి శ్యామ్ ఉపాధ్యక్షులు పొడేటి మొగిలి గౌరవ అధ్యక్షులు జక్కే రవీందర్ తో పాటు ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో పెయింటింగ్, పుట్టి, సీలింగ్ తదితర నిర్మాణ రంగాలకు సంబంధించిన పనులు చేసే కార్మికులు,పెయింటర్లకు నూతన కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు కమిటీ సభ్యులందరూ ఐక్యతతో పనిచేస్తూ,పెయింటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు పెయింటర్లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి భవన నిర్మాణం, పెయింటింగ్ పనుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు,లేబర్ కార్డులు,హెల్త్ కార్డులు తదితర ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా అవసరమైన సహకారం అందిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో చుంచూ శివ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జక్కే ప్రభాకర్,చరణ్,నర్సయ్య యాదగిరి,జమీర్ జానీ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని 24వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తన చెల్లెలు మొలుగు ప్రణీత గెలిచిన తర్వాత విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకొన ుటకు మండపం నిర్మించాలని వార్డు ప్రజలు కోరగా తప్పకుండా రానున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలకు మండపం నిర్మాణం చేయిస్తామని నాడు మాట ఇచ్చి నేడు ఇచ్చిన మాట ప్రకారం మండప నిర్మాణం చేయించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ చైర్మన్ కి ధన్యవాదములు తెలిపిన వార్డు ప్రజలు ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము,అఖిల్,రాజేష్, సాగర్,రాజేష్,వీరస్వామి,పాపయ్య,నాని,తేజ,శ్రీరామ్,సురేష్ పొచాలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్





**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- సెప్టెంబర్ 12** నిరుపేద కుటుంబాలకు అండగా అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేదల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని జిల్లాలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ కు చెందిన ఎం శివ నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,50,000 రూపాయల విలువగల ఎల్ఓసి ని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంజూరు చేయించి, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మియాపూర్ కు చెందిన యు సూర్య సైతం అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతుండగా, మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చొరవతో సిఎంఆర్ఎఫ్ కింద 2 లక్షల రూపాయల విలువగల ఎల్ఓసి ని మంజూరు చేయించి, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మొత్తంగా రెండు కుటుంబాలకు నాలుగు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి లు అందించి, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులు మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే దంపతులకు బాధిత కుటుంబాలు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్ లో 32 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మొత్తం 32 కుటుంబాలకు 18,64,400 విలువ గల ఫండ్ రిలీజ్ చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదలయ్యాయి. వివిధ డివిజన్లకు చెందిన మొత్తం 32 పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.18,64,400 విలువ గల చెక్కులను శు క్రవారం మందుముల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు జవీ=ఖీ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాగా, కష్ట కాలంలో తమకి అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి కి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జవీ=ఖీ లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారుల వివరాలు బొజ్జ సంతోష్ కుమార్ మీర్ పేట్ కైలాసగిరి ఎదీ కాలని 47500 లక్కాకుల స్వప్న న్యూ రామ్ నగర్ కాలని ఉప్పల్ 60000 ముత్తయ్య చీవష విజయపురి కాలనీ ఉప్పల్





60000 నర్సన్ పద్మారాణి కురుమ నగర్ ఉప్పల్ 46000 చింతల యాదగిరి బాలాజీ నగర్ రామంతపూర్ 60000 గౌస్ బాలాజీ నగర్ రామంతపూర్ 60000 బోయిని సాయి చిలకనగర్ ఉప్పల్ 60000 పిన్నింటి బాలమణి కుమ్మరి బస్తి ఉప్పల్ 35000 ఎండి అక్రమ్ హుస్సేన్ భరత్ నగర్ ఉప్పల్ 60000జీవన్ కుమార్ చుక్క గాంధీనగర్ ఉప్పల్ 12000 కేసారం శ్రీనివాస్ కుషాయిగూడ ఉప్పల్ 60000 కంచి బొట్ల నాగసుధ మారుతి నగర్ కాప్రా 60000 తేజస్వి శాఖ భరత్ నగర్ ఉప్పల్ 37000 సల్ల వికాస్ చిల్కానగర్ ఉప్పల్ 18000 మారుబుట్ల వెంకటరమణ జై జవాన్ కాలనీ కాప్రా 42500 కోట ధనరాజ్ రాఘవేంద్ర నగర్ ఉప్పల్ 1.22.400 దర్పనేని బ్రహ్మ ప్రకాష్ ఆకుల నారాయణ కాలనీ సైనికపురి 1.40.000 జెట్టా మౌనిక వాసవి నగర్ రామంతపూర్ 60000 వట్టే రాజప్రసాద్ రెడ్డి బాపునగర్ అంబర్పేట్ 60000 బాయికడి మమత గాంధీనగర్ కాప్రా 25000 చిరాకుల్లా సురేష్ గౌడ్ వెంకట్ రెడ్డి నగర్ రామంతపూర్ 60000 మెతుకుపల్లి కొండల్ రెడ్డి చేగుంట మెదక్ 15000 చింతల నవీన్ కుమార్ వెంకట్ రెడ్డి నగర్ రామంతపూర్ 60000 మహమ్మద్ రషీద్ ఖాన్ అన్నపూర్ణ కాలనీ ఉప్పల్ 60000 సిహెచ్ మాధవి బాలాజీ నగర్ రామంతపూర్ 47500 మహమ్మద్ అబ్దుల్ సమీర్ రవీంద్ర నగర్ హబ్సిగూడ 29000 మారం సుగుణమ్మ బీరప్ప గడ్డ ఉప్పల్ 47500 కుంట్ల ఆది రెడ్డి విజయపురి కాలనీ ఉప్పల్ 1.80.000 గజ్వేల్లి రాంరెడ్డి కిష్టారెడ్డి కాలనీ ఉప్పల్ 60000దోమ అరుణ గణేష్ నగర్ ఉప్పల్ 60000శ్రీకాంత్గా శాంతినగర్ ఉప్పల్ 60000 పి మహేశ్వరావు కాప్రా ఉప్పల్ 60000 ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# పాంచజన్య సంకల్ప సభ ను విజయవంతం చేద్దాం..

- టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్..
- షాద్ నగర్ లో సంకల్ప సభ పోస్టర్ విడుదల
- ముఖ్య అతిథిగా హాజరైన సభ ఇంచార్జ్ రంజిత్ కుమార్
- ఈ నెల 20న కోస్గి లో పాంచజన్య సంకల్ప సభ.



**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 12 :**టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీమల రమేష్ కురుమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్‌లో పాంచజన్య సంకల్ప సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పాంచజన్య సంకల్ప సభ ఇన్‌చార్జ్ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీమల రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ, సామాజిక న్యాయం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రజల్లో చర్చకు తీసుకురావడమే పాంచజన్య కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఈ నెల 20న కొడంగల్ నియోజకవర్గం కోస్గి కాలేజ్ గ్రౌండ్ లో చేపడుతున్న పాంచజన్య సంకల్ప సభకు నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభకు భారీగా తరలి రావాలి అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, పాంచజన్య సంకల్ప సభ ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రజలకు వివరించనున్నట్లు పాంచజన్య సంకల్ప సభ ఇన్‌చార్జ్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మహిళా అధ్యక్షురాలు ఎన్ ప్రవీణ, షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు రంగన్న గౌడ్, ఫరక్ నగర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు అర్చన, యువజన అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ సలహాదారులు దివిటి వెంకటయ్య, నాయకులు సీమల వెంకటేష్, అప్పారావు మల్లేష్, మౌనిక, పార్టీ నాయకులు, మహిళ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాదుల పాత్ర చారిత్రాత్మకం

- బీజేపీ పోరాట ఫలితంగానే విమోచన చరిత్రకు అధికారిక గుర్తింపు: మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు
- ఓట్ల కోసం సెప్టెంబర్ 17 చరిత్రను వక్రీకరించొద్దు: ఎన్. రాంచందర్ రావు
- బైరాన్‌పల్లి, పరకాల ఘటనలు నిజాం నిరంకుశ పాలనకు నిదర్శనం: డా. కె. లక్ష్మణ్
- విమోచన చరిత్రను భావితరాలకు అందించడమే లక్ష్యం: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 12 :**తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాద సంస్థలు, దేశభక్తులు పోషించిన పాత్ర చారిత్రాత్మకమని వక్తలు పేర్కొన్నారు. "తెలంగాణ విమోచనం--జాతీయవాదుల పాత్ర" అంశంపై తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక మేధావుల సదస్సులో పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ సి.హెచ్. విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్, కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ గవర్నర్ సి.హెచ్. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో ఆర్య సమాజ్, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, హిందూ మహాసభ తదితర జాతీయవాద సంస్థలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించాయని పేర్కొన్నారు.

1998 నుంచే బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో ఉద్యమం ప్రారంభించిందని విద్యాసాగర్ రావు గుర్తుచేశారు. ఈ పోరాటంలో తనను కూడా భాగస్వామిని చేసి అనేక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఏళ్ల తరబడి బీజేపీ నిర్వహించిన పోరాటాలు, విమోచన దినోత్సవ కార్యక్రమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

నిజాం ప్రపంచంలోని అత్యంత సంపన్న పాలకుల్లో ఒకరిగా పేరు పొందినప్పటికీ, ఆయన పాలనలో సామాన్య ప్రజలు పేదరికం, అణచివేత, దోపిడీకి గురయ్యారని అన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం జరిగిన పోరాట చరిత్రను ఎవరూ మరుగున పడనివ్వకూడదని స్పష్టం చేశారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల విమోచనకు సంబంధించిన చారిత్రక దినమన్నారు. ఓట్ల కోసం, రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా సెప్టెంబర్ 17 చరిత్రను వక్రీకరించడం సరికాదని అన్నారు.

తెలంగాణ విమోచనం ఏ ఒక్క పార్టీ చేసిన పోరాటం కాదని, సామాన్య ప్రజలు, మహిళలు, యువత, రైతులు కలిసి సాగించిన ప్రజా పోరాటమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సెప్టెంబర్ 17ను అధికారికంగా హైదరాబాద్ లిబరేషన్ డేగా నిర్వహిస్తోందని తెలిపారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనంతరం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ లిబరేషన్ డేగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని రాంచందర్ రావు ప్రకటించారు. చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ బైరాన్‌పల్లి, పరకాల ఘటనలు నిజాం, రజాకార్ల దమనకాండకు నిదర్శనాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి మరుగున పడనివ్వకూడదని పేర్కొన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాద సంస్థలు, దేశభక్తులు పోషించిన పాత్రకు చరిత్రలో సముచిత గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం సాగిన ఈ పోరాటం భారత చరిత్రలో ముఖ్యమైన అధ్యాయమని తెలిపారు.

తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర దోపిడీ, అణచివేతకు గురయ్యారని అన్నారు. నిజాం అపారమైన సంపదను కూడబెట్టుకున్న సమయంలో ఆయన పాలించిన ప్రాంతంలోని సామాన్య ప్రజలు మాత్రం పేదరికంలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజల సంపద, వనరులపై ఆధిపత్యం ద్వారా సంపద కూడబెట్టుకున్నప్పటికీ, అది సామాన్య ప్రజల జీవితాలను మార్చలేదన్నారు.

రజాకార్ల అరాచకాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలు సాగించిన పోరాటమే తెలంగాణ విమోచన పోరాటమని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. విమోచన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వాస్తవ చరిత్రను యువతకు అందించేందుకు తెలంగాణ విమోచన కమిటీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.

తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాదుల పాత్రను ప్రజలకు వివరించడంతో పాటు, వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సెప్టెంబర్ 17ను రాజకీయాలకు అతీతంగా ప్రజల చరిత్రగా గుర్తించి తెలంగాణలో అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలనే డిమాండ్‌తో బీజేపీ, తెలంగాణ విమోచన కమిటీ నిరంతరం పోరాడుతాయని స్పష్టం చేశారు.

ఈ సదస్సులో మేధావులు, చరిత్రకారులు, కళాశాలలు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వైద్యులు, మాజీ సైనికులు, విద్యార్థులు, జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు, అశోక్‌తో పాటు కమిటీ సభ్యులు బంగారు శృతి, డా. ప్రకాష్ రెడ్డి, కప్పర ప్రసాద్, కిరణ్ గౌడ్, వెంకట్ రెడ్డి, సంజయ్,సందీప్,సాయి,రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు..

# కళ తప్పిన వినాయక మట్టి విగ్రహాలు..

## ● కళాకారులకు ఆదుకోనీ ప్రభుత్వము





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వం పర్యావరణ సంరక్షణకు వినాయక పూజల్లో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరుతున్నా మట్టి విగ్రహాలను తయారు చేసే కళాకారులకు మాత్రం పూర్తిస్థాయి సహాయం ప్రభుత్వాల నుంచి అందడం లేదు. కాశీబుగ్గ పూజారి వీధిలో 150 సంవత్సరాల నుంచి మట్టి విగ్రహాలను తయారు చేసుకుని బతుకుతెరువు సాగిస్తున్న మూడు నాలుగు కుటుంబాలు కళాకారులుగా ఉంటూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడకూడదని ఎన్నో ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్న అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు కానీ కేవలం మట్టినే నమ్ముకుని మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న కళాకారులకు మాత్రం కొనుగోలు చేసే లబ్ధిదారులు తీవ్రంగా బేరసారాలు ఆడుతుండడంతో వారు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మట్టి దొరకకా పోవడము, గడ్డి, కర్రలజరేట్లు పెరగడం,కలర్స్ ఇతర ఆభరణాలకు ఎక్కువగా ఖర్చులవుతుండడంతో మట్టితో తయారు చేసే కళాకారులూ విగ్రహాల తయారీ కి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ప్రభుత్వాలు మట్టి విగ్రహాలు వాడుకోవడము ఉత్తమమని, ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు వాడకూడదని ప్రచారాలు చేస్తున్న ఇటువంటి మట్టి విగ్రహాల పైనే ఆధారపడే కళాకారుల బతుకులు మాత్రం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది . ఒక్క మట్టి విగ్రహానికి నాలుగు ఐదు రోజులు పడుతుందని, ఎంతో కష్టపడి తయారు చేస్తే కొనుగోలు చేసే వారు మాత్రం ప్లాస్టర్ ఆఫ్ పరిస్థితి విగ్రహాలకే మక్కువ చూపిస్తుండడ ముతో రానున్న రోజుల్లో మట్టి విగ్రహాలు తయారు అనేది కష్టతరంగా మారుతుందని రామ కుమార్ పండా అనే కళాకారుడు వాపోయాడు.తాను 50 సంవత్సరాల నుంచి మా కుటుంబము ఇదే వ్యాపకంలో ఉంటుందని, తాను 40 సంవత్సరాలుగా విగ్రహాలను తయారు చేస్తూ వస్తున్నానని తెలిపారు. ఈ ఏడాది ఎదుర్కొన్న సమస్యలు ఎప్పుడు ఎదుర్కోలేదని, కరోనా అనంతరం నుంచి మా మట్టి కళాకారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, రానున్న రోజుల్లో ఈ విధానం ఉంటుందో లేదో తెలియదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వం మట్టితో విగ్రహాలు తయారు చేసే కళాకారులకు ఎంతో కొంత సౌకర్యాలు మరియు ఆర్థిక ఇబ్బందులను తొలగించి వారు మునుముందు విగ్రహాలు చేసే విధంగా సహకారం అందించాలని చూడాలని కోరుతున్నారు.

# లోక్ అదాలత్ లో 3500కు పైగా కేసులు పరిష్కారం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ వీరయ్య




**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- సెప్టెంబర్ 12**జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 3500 పైగా కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీమార్గంతో ఇరువర్గాల వారు వారి కేసుల నుంచి విముక్తి పొందాలని, రాజీమార్గమే రాజమార్గమని సూచించారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాల్లో జిల్లా, తాలూకా స్థాయిలో నేడు జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే జిల్లా వ్యాప్తంగా సైతం లోక్ అదాలత్ నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9 లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేశామని, ఈ లోక్ అదాలత్ వలన కక్షిదారులకు సమయం వృథా కాకుండా, అప్పీళ్లు లేకుండా ఇరువర్గాల వారు గెలిచినట్లుగా తీర్పు అంతిమంగా ఉంటుందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 3500కు పైగా కేసులు పరిష్కరించామని, అందులో 32 సివిల్ దావాలు, 3300కు పైగా క్రిమినల్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు 2లలో 17,000 రూపాయలు, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు 16లలో 9,84,000 రూపాయలు ఇతర కేసులతో కలిపి మొత్తం 3500 కేసులు పరిష్కరించామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి జి కవిత, ఏ నిర్మల, సీనియర్ సివిల్ జడ్జి డి రామ్మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సభ్యులు, పోలీస్ లైజన్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన టీడీ జనార్దన్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12 మన ప్రజావాణి** జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో ఆదివారం జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను నిర్వాహకులు ఒకరోజు ముందుగానే పరిశీలించారు.జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ మరియు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ముఖ్య నాయకులు, నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం కళ్యాణ మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, ఉద్యోగాల కోసం వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా టీడీ జనార్దన్ మాట్లాడుతూ... యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జయప్రద ఫౌండేషన్ ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తోందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకే వేదికపై పలు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ మేళా యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. "యువతకు ఉద్యోగం – కుటుంబానికి భరోసా – సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో జయప్రద ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# అక్కినేని అమలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గణేష్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజావాణి):**ప్రముఖ సినీ నటి, జంతు ప్రేమికురాలు అక్కినేని అమలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు గణేష్ డ్రైవర్. ఈ సందర్భంగా ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని గణేష్ ఆకాంక్షించారు. అమలా జంతు సంక్షేమం కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని గణేష్ పేర్కొన్నారు. సమాజ సేవలో ఆమె మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటో ప్రస్తుతం ఆకట్టుకుంటోంది

# క్లిష్ట దశలో ఆర్ఎస్ఎస్, బిజెపి



ఆర్ఎస్ఎస్ తన ఒరిజనల్ తరహాలో తమ లక్ష్యాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగమన వేగం కూడా ఆధారపడిందన్న మాట. బిజెపి ఎన్నికల ప్రచారానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడటంలోని ఉపయోగాన్ని కాదనటం లేదు. కాని, అధికారంలోని ఉపయోగం మహాశక్తివంతమైనది. ఆర్ఎస్ఎస్ ప్రచారం బిజెపి విజయానికి ఉపయోగపడే దానికి అనేక రెట్లు, బిజెపి రాజకీయాధికారం ఆర్ఎస్ఎస్ లక్ష్యాలకు ఉపయోగపడుతుంది. దీనిని బట్టి తేలుతున్నదే మంటే, బిజెపి అధికార చక్రం, లేదా పరిపాలనా చక్రం లేదా ప్రజాదరణ చక్రం సజావుగా ముందుకు సాగకపోతే ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు ముందుకు పోయే చక్రం కూడా కుంటుపడుతుంది. ాూశ్రీంశీ =ఝుం – తీర ప్రాంత నగరాలకు తీరని ముప్పు ాూంజవతీఱంవవవత్ సుదీర్ఘ లక్ష్యాల కోసం ఒక సుదీర్ఘ ప్రస్థానాన్ని సాగిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఇటీవల ఒక క్లిష్ట దశలోకి ప్రవేశించాయని చెప్పాలి. ఆ లక్ష్యాల మంచి చెడులు ఏమిటన్నది ఒక చర్చ అవుతే, అవి ఏమైనప్పటికీ వారి ప్రయాణం ఆ దశలో ఏ విధంగా ఉంది? వారు ఆ లక్ష్యాలకు చేరువవుతున్నారా? అన్నవి మరొక చర్చ. లక్ష్యాలు ఏవైనప్పటికీ ఆ ప్రయాణం సవ్యంగా సాగనట్లయితే వారు విఫలమవుతున్నట్లే భావించాలి. కనుకనే ఆ రెండు సంస్థలకు క్లిష్ట దశ ఎదురవుతున్నది. మరిన్ని కనుగొనండి చీవషం ుఱవవ ఱ ఝుశ్రీవఅఝుతీం లైఫ్ స్టైల్ ాూశ్రీంశీ =ఝుం – చేరువవుతున్న చేనేత కులాలు క్లుప్తంగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ లక్ష్యం భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చటం. ఇది వారు అనేదే గనుక మనం ఊహిస్తున్నది ఏమీ లేదు. ఆ సంస్థకు అనుబంధంగా మొదట ఏర్పడిన జనసంఘ్, తర్వాత స్థాపితమైన బిజెపిల లక్ష్యం ప్రభుత్వాధికారాన్ని సంపాదించి, దానిని హిందూ రాజ్యస్థాపన కోసం ఆర్ఎస్ఎస్కు ఒక సాధనంగా మార్చటం. ఆర్ఎస్ఎస్కు కార్యరంగం హిందూ మతం, తత్సంబంధిత ధార్మిక క్షేత్రం, సాంస్కృతిక రంగం. భారతదేశంలో అత్యధికులు హిందుకులు అయినందున, వారిలో వ్యక్తులుగా, కుటుంబాలుగా, సామాజికులుగా మత విశ్వాసాలకు, ఆచరణలకు పరిమితమై ఉన్న మతాన్ని వారి మధ్య ఒక బంధనంగా మరింత బలపరచటం, వారి సుదీర్ఘ లక్ష్యంలో మొదటి అడుగు.దేశంలోని ఇతర మతాలు, విశ్వాసాల వారిని ప్రత్యర్థులుగా, శత్రువులుగా భావింపచేయటం రెండవ అడుగు. దేశంలోని భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు వాటి ఉనికితో అవి జీవించటం వల్ల దేశ ఉనికికి, ఐక్యతకు ప్రమాదం వాటిల్లుతుందని, అందువల్ల వాటి ప్రత్యేక ఉనికి రద్దయిపోయి తాము నిర్దేశించే ఏక త్రితభాష, సంస్కృతి ఆధిపత్యాలలోకి ఒదిగిపోయేట్లు చేయాలన్నది మూడవ అడుగు. చివరగా వేర్వేరు ప్రాంతాలు, సామాజిక తరగతుల వారికి తమవైన వేర్వేరు రాజకీయ సిద్ధాంతాలు, విశ్వాసాలు ఉండేందుకు అనుమతించరాదని, అటువంటి భిన్నత్వాలను అణచివేసి, తమ లక్ష్యాలకు అనుగుణమైన రూపాలు మాత్రమే మిగిలి ఉండేట్లు చూడాలన్నది నాల్గవ అడుగు. ఆయా భిన్నత్వాలు తాము చెప్పే ఏకత్వానికి భంగకరమన్నది వాదన. ఈ పద్ధతిలో తాము సాంస్కృతికంగా, సామాజికంగా ముందుకు వెళితే సరిపోతుందని, వేరే రాజకీయ సాధనాలను సృష్టించనక్కరలేదని మొదట కొన్ని దశాబ్దాల పాటు భావించారు. ఆ తర్వాత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడి తద్వారా ఎన్నికలూ అధికారాల దశను గమనించటంతో, తగిన చర్చల తర్వాత ప్రత్యక్ష రాజకీయాల పట్ల వ్యతిరేకతను మార్చుకున్నారు. తమ లక్ష్యాల కోసం రాజకీయాలను, ప్రభుత్వాధికారాన్ని కూడా మరొక సాధనంగా ఉపయోగించుకోవచ్చునని నమ్మారు. ఆ విధంగా తిరిగిన మలుపు జనసంఘ్గా మొదలై బిజెపి వరకు వచ్చింది. ఒకవైపు మతం, సంస్కృతి, సామాజిక రంగాలలో ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు పనిచేస్తూ పోగా, మరొక వైపు వారి రాజకీయ పార్టీలు అధికార సంపాదన, దానిని ఉపయోగించి ఆర్ఎస్ఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకుపోయే ప్రయత్నాలలో నిమగ్నమయాయి. ఈ విధమైన డబుల్ ఇంజన్ కృషి కొంతకాలం సజావుగా సాగి మంచి ఫలితాలనే ఇచ్చింది. ఒకవైపు హిందూ మత భావనలు, ఐక్యతలు, పరమతాల పట్ల వ్యతిరేకతలు, సెక్యులరిజం అనే యోచనల తిరస్కరణ, ఇది హిందువుల దేశం మాత్రమే అన్న నమ్మకాలు విస్తరించటం, బలపడటం కనిపించింది. మరొక వైపు బిజెపి అధికార విస్తరణ కూడా సాగింది. స్వంత బలంతో కొంత జరగగా, మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు స్వయంకృతాపరాధాలతో బలహీనపడగా ఆ శూన్యంలోకి ప్రవేశించటం, పెద్ద పార్టీని ఆశ్రయిస్తే తమకు కొన్ని అవకాశాలు లభిస్తాయనే అవకాశవాద చిన్న పార్టీలు ఇటువైపు మళ్లటం వల్ల మరికొంత జరుగుతూ వచ్చింది. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఎడిటోరియల్ కాలమ్స్ ాావస్త్రఅంశ్రీఖ్అజవ దీతీఝుఅష్ట్ర మొత్తం మీద అటు ఆర్ఎస్ఎస్, ఇటు బిజెపిల పురోగతి కొంతకాలం పాటు వారి దృష్టిలో సంతృప్తికరంగా సాగింది. ఆ ప్రయాణం అదే విధంగా మరికొంత కాలం నిరాఘాటంగా జరిగి ఉంటే ఏమియేది? ఇక్కడ జోస్యం ఏమీ చెప్పటం లేదుగాని, తార్కికంగా ఆలోచించినట్లయితే వారి లక్ష్యాలు ఇంకా చాలా వరకు ముందుకు పోయేవి. సూటిగా అనుకోవాలంటే ఆర్ఎస్ఎస్ తొలుత లక్ష్యంగా పెట్టుకున్న హిందూ రాజ్యం సంపూర్ణ రూపంలో కాకపోయినా, ఒక మసాయిదాగా సిద్ధించి ఉండేదేమోననిపిస్తుంది. కాని ఆ పథకం క్రమంగా భంగపడుతున్నట్లు తోస్తున్నది. ఆర్ఎస్ఎస్ వైపు నుంచి, బిజెపి వైపు నుంచి, వారిద్దరిని కలిపిన డబుల్ ఇంజిన్ సారథ్యం వైపు నుంచి కూడా. వారికి ఒక క్లిష్ట దశ మొదలైందని మొదట అనుకున్నది అందువల్లనే. మరిన్ని కనుగొనండి వార్తల సేకరణ టెక్ ట్రెండ్స్ ఆధ్యాత్మిక కంటెంట్ అది ఎట్లానో కొన్ని వివరాలు చూద్దాము. ఇక్కడ మొదట గుర్తించవలసింది ఏమంటే, ఆర్ఎస్ఎస్ తన ఒరిజనల్ తరహాలో తమ లక్ష్యాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగమన వేగం కూడా ఆధారపడిందన్న మాట. బిజెపి ఎన్నికల ప్రచారానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడటంలోని ఉపయోగాన్ని కాదనటం లేదు. కాని, అధికారంలోని ఉపయోగం మహాశక్తివంతమైనది.

ఆర్ఎస్ఎస్ ప్రచారం బిజెపి విజయానికి ఉపయోగపడే దానికి అనేక రెట్లు, బిజెపి రాజకీయాధికారం ఆర్ఎస్ఎస్ లక్ష్యాలకు ఉపయోగపడుతుంది. దీనిని బట్టి తేలుతున్నదేమంటే, బిజెపి అధికార చక్రం, లేదా పరిపాలనా చక్రం లేదా ప్రజాదరణ చక్రం సజావుగా ముందుకు సాగకపోతే ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు ముందుకు పోయే చక్రం కూడా కుంటుపడుతుంది. ఇందులో మరొక సూక్ష్మం కూడా ఉంది. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ను ఆవరించుకుని కనిపిసున్న బలంలో, లేదా సమూహాలలో, తగినంత కృత్రిమత్వం కూడా ఉంది. ఆ సంస్థ సహజమైన బలం కొంత కాగా, బిజెపి రాజకీయ అధికారంతో కలిగిన ఆకర్షణ, అందువల్ల చేరి వచ్చిన సమూహాల బలం కొంత. ఒకసారి అధికారం పోతే ఈ ఆకర్షణలు తగినంత తగ్గుతాయి. యథాతథంగా ఆర్ఎస్ ఎస్ భావజాలం చాలా బలమైనదే. కాని, ఏ భావ జాలానికి సంబంధించి ఏ వ్యవస్థలోనైనా సమాజం వైపు కొంత కృత్రిమత్వం ఉండి తీరుతుంది. అటువంటి సహజస్థితే ఆర్ఎస్ఎస్ విషయంలో బిజెపి అధికారం మూలంగా కనిపిస్తున్నది. ఇక్కడనే రెండవ సూక్ష్మం కూడా ఒకటున్నది. పైన అనుకున్నట్లు, మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు విఫలమైనందు వల్ల ఏర్పడిన శూన్యంలోకి బిజెపి రాజకీయంగా, వచ్చిచేరటమే గాక, ఆర్ఎస్ఎస్ భావ జాలం కూడా ఆయా నిరాశ చెందిన వర్గాలకు ఆకర్షణ గా మారింది. అటువంటి శూన్యం లేనట్లయితే బిజెపికి గాని, ఆర్ఎస్ఎస్కు గాని అవకాశాలు లభించటం తేలికయేది కాదు అనగా, ఇతర శక్తులు తమ వైఫల్యాలను సవరించుకుని, ఆ శూన్యాన్ని తగ్గించగలిగితే ఆర్ఎస్ఎస్ పట్ల, బిజెపి పట్ల ఆకర్షణలు తగ్గుతాయి. సేవ ఆర్ఎస్ఎస్, బిజెపిలకు ఇది క్లిష్ట దశ అవుతుండటానికి కారణాలు ఏమిటో ఇపుడు చూద్దాము. ఒక్క మాటలో చెప్పాలంటే, వారిద్దరి ఉమ్మడి లక్ష్యాలకు ప్రధాన సాధనం అనుకున్న రాజకీయాధికార నిర్వహణలో, పరిపాలనలో బిజెపి విఫలం కావటం మొదలైంది. వైఫల్యాలు కేంద్రంలో, రాష్ట్రాలలో అనేక రూపాలలో కనిపిస్తున్నాయి. హిందూ మత ప్రభావ పరిధిలోకి వచ్చిన వారితో సహా వేర్వేరు తరగతులకు ఆశలు, భ్రమలు తగ్గుతున్నాయి. ఆ లక్షణాలు 2024 ఎన్నికల నాటి నుంచే మొదలు కావటం వల్ల బిజెపి సీట్లు అంచనాలకు తగినట్లు పెరగకపోగా 2019 కన్న, 2014 కన్న తగ్గాయి. ఇతరులపై ఆధారపడి తప్ప ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. ఓట్ల శాతాలు సైతం పడిపోవటం కనిపిస్తున్నది. లోటుపాట్లను గుర్తించి సరిదిద్దుకునేందుకు బదులు, దిక్కుతోచని భయానికి గురికావటం కనిపిస్తున్నది. ఆ భయంతో కొత్త తప్పులు, కొత్త వైఫల్యాలు మొదలయ్యాయి. అవేమిటో అందరూ గమనిస్తున్నదే గనుక ఇక్కడ ప్రత్యేకించి చర్చించనక్కరలేదు. ఆ తప్పులు, వైఫల్యాల మూలంగానే 2024 ఫలితాల నుంచి ఈ రెండేళ్లలో భయాలు కలిగి, భిన్నాభిప్రాయాలు పెరిగి, ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ రెండుసార్లు బిజెపి నాయకత్వాన్ని బహిరంగా విమర్శించవలసి వచ్చింది. తర్వాత కూడా చెదురు మదురు మందలింపులు వినవస్తూనే ఉన్నాయి. కాని అధికారం ఎటువంటిదంటే, దానిని తగినంతకాలం ఎదురులేని రీతిలో అనుభవించి ఆ మత్తు ఆవరించిన వారు, ఆత్మ పరిశీలన చేసుకుని తమను తాము సంస్కరించుకోవటం అరుదుగా తప్ప జరగదు. వెరశి ఫలితం మాత్రం బిజెపి అధికార పురోగమనానికి, ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగతి ఇంతకాలం వలె సాగేందుకు వీలు కాని క్లిష్ట దశ మొదలైంది.

**– టంకశాల అశోక్( దూరదృష్టి)**
**(రచయిత సీనియర్ సంపాదకులు)**

# మీ కంటి చూపుకు మేము భరోసాగా ఉంటాము




**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా. (ప్రజావాణి): మంచాల సెప్టెంబర్ 13** : BRR ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆరుట్ల గ్రామంలో BRR ఫౌండేషన్, సాయి కీర్తన రెడ్డి లెగసి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా కంటిచూపు సమస్య ఉన్న వారికి ఉచితంగా వైద్యం అందించి కళ్లద్దాల పంపిణీ మరియు ఆపరేషన్ అవసరం ఉన్న వారికి నిన్న సాధురాం కంటి ఆసుపత్రి సిబ్బంది విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి తగిన జాగ్రత్తలు చెప్పి క్షేమంగా ఇంటికి పంపించడం జరిగింది పేదల ఆరోగ్యమే మా ప్రధాన ఎజెండా: బూడిద రాంరెడ్డి :BRR ఫౌండేషన్ సభ్యులు. రావుల శంకర్. అశ్వాలా బాలరాజు. మొగిలి మహేష్. మల్లలింగం మెరుగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీ పెంచాలి సిపిఐ డిమాండ్

**కామవరపుకోట, సెప్టెంబర్ 11, (కింగ్ ఏలూరు జిల్లా ప్రతినిధి),**
కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీని పెంచాలని కామవరపుకోట సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు డిమాండ్ చేశారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు సచివాలయానికి వెళ్లి వెనక్కి వస్తున్నారని, ఈ నెలాఖరు వరకు కూడా గడువు పెంచాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు ఆదివారం పండగ రూపంలో రెండు రోజులు వృధా అయ్యాయని ఈ నెలాఖరు వరకు పెంచాలన్నారు. దీంతోపాటు సచివాలయ ఉద్యోగులు ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ అంటూ సచివాలయం వద్ద ఉండటం లేదని, డిజిటల్ అసిస్టెంట్లు సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల హామీలలో భాగంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాగ్దానాలను అమలు పరచాలన్నారు. అలాగే పెన్షన్ల దరఖాస్తు కోసం కుల ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని, వయసు మాత్రమే పరిగణలోకి తీసుకుని పెన్షన్ అందజేయడానికి అర్హతే ప్రామాణికంగా అందించాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అంగన్వాడి ఆశ వర్కర్లకు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పెన్షన్ పొందే అర్హత లేదని అనటం విడ్డూరంగా ఉందన్నారు. పదివేల రూపాయల ఉద్యోగస్తులు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వ పథకాలు అందకుండా చేయటం దారుణం అన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా 50 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, గుద్దేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలి: సిఐ సుభాష్

**ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, సెప్టెంబర్ 12, (కింగ్ న్యూస్ ప్రతినిధి)**
ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలనీ జంగారెడ్డిగూడెం సిఐ సుభాష్ సూచించారు. శనివారం సాయంత్రం కామవరపుకోట మండలం తడికలపూడి శివాలయం వద్ద జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుభాష్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాట్లు, నిమజ్జనం, కార్యక్రమాలు వివరాలను ఆన్లైన్లో పొందుపరచడంతో పాటు పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. శాంతియుతంగా ఎటువంటి గొడవలు లేకుండా ఉత్సవాలను ఆధ్యాత్మిక భావనలతో జరుపుకోవాలని సూచించారు. ఎస్సై వల్లి పద్మ ఉత్సవ నిర్వహకులు పాల్గొన్నారు

# నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో టీమిండియా టీ20



## ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం మ్యాచ్

## సవాల్‌గా మారిన తుది జట్టు ఎంపిక

శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు ఇటీవలే జింబాబ్వే పర్యటనను దిగ్విజయంగా ముగించుకుంది. ఈ సిరీస్ ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్ లల్లో చవి చూసిన పరిపూర్ణ ఓటముల గాయాన్ని జింబాబ్వే సిరీస్ కొంతవరకు నయం చేయగలిగింది. ఇక.. మూడు టీ20 మ్యాచ్ ల సిరీస్ ఆడబోతోంది. ఆఫ్ఘనిస్తాన్ తో తలపడబోతోంది. ఈ మూడు మ్యాచ్ లకు ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యాన్ని ఇస్తోంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమౌతాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. జింబాబ్వేపై సాధించిన విజయ పరంపరను కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. తుది జట్టును ఎంపిక చేయడం పెద్ద సవా వాల్‌గా మారింది. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ జట్టులోకి తిరిగి రావడంతో ఈక్వేషన్లు మారాయి. జింబాబ్వే పర్యటనకు దూరమైన శాంసన్ ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 180.99 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 400 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీమిండియా ఓపెనింగ్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొంది. జింబాబ్వే సిరీస్‌లో వరుసగా రెండు హాఫ్ సెంచరీలు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్న వైభవ్ సూర్యవంశీ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుత ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లో అతను కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. మొదటి మ్యాచ్‌లో అభిషేక్ రాణించకపోతే, మిగిలిన రెండింటికీ సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా ఓపెనర్ రేసులో ఉన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై 270 పరుగుల రికార్డు ఇన్నింగ్స్‌తో ఇషాన్ తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. దీంతో అతను నాలుగో స్థానంలో ఆడే అవకాశాలు ఉన్నాయి. ఇక మిడిల్ ఆర్డర్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ జట్టుకు వెన్నెముకగా నిలవనున్నారు. ఆల్‌రౌండర్ కోటాలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై తర్జన భర్జన జరుగుతోంది. శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఒకరికి అవకాశం దక్కొచ్చు. ఎవరిని ఆడిస్తారనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. బ్యాటింగ్ డెప్త్ పెంచాలనుకుంటే దూబే వైపు, బౌలింగ్ ఆప్షన్ వైపు మొగ్గు చూపితే నితీష్ రెడ్డిని ఎంపిక చేసే అవకాశం ఉంది. బౌలింగ్ విభాగంలో మేనేజ్‌మెంట్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై దృష్టి సారించింది. అర్ష్‌దీప్ సింగ్, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ ఈ మ్యాచ్ లో కీలకం కానున్నారు.

# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్



రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026-27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరపున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.

# 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం



## చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు.

సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

# బుమ్రాను ఎదుర్కొనేందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి

## - ధీమా వ్యక్తం చేసిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్

గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలున్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం" అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. "ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది" అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. "గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగుపరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు.



# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.



# నా సినిమాలను నేను చూడలేను: ప్రీతి జింటా

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.

# రచ్చ లేపడానికి రెడీ..

## ఒక్క పోస్టుతో 'స్వయంభూ'పై అంచనాలు పెంచేసిన నిఖిల్



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రం 'స్వయంభూ'పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై నిఖిల్ తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ పంచుకున్నారు. ఒకే సినిమా కోసం 175 రోజులు షూటింగ్ చేయడం, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉండటం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆయన తెలిపారు. మంచి ప్రయత్నాలకు సమయం పడుతుందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు.ఈ మేరకు నిఖిల్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ""స్వయంభూ' ఒక పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచి పనులకు సమయం పడుతుంది. మేము దాదాపు ఆ దశకు చేరుకున్నాం. ఒకే సినిమా కోసం 175 రోజులు షూట్ చేస్తానని, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉంటాయని నేను ఎప్పుడూ ఊహించలేదు. కానీ... రచ్చ లేపడానికి రెడీ. త్వరలోనే విడుదల తేదీ ప్రకటన ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.ఇటీవల హీరోయిన్ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా, ఆమె పోషిస్తున్న 'భూమి' పాత్రకు సంబంధించిన ఒక బీటీఎస్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె పడిన కష్టం స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కోసం సంయుక్త ఎంతో ధైర్యంగా ఒక ప్రమాదకరమైన స్టంట్ చేశారని దర్శకుడు భరత్ కృష్ణమాచారి గతంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో, కింద నది ప్రవహిస్తుండగా కేవలం ఒకే ఒక్క హార్నెస్ సాయంతో ఆమె రెండు రోజుల పాటు తాడుపై వేలాడుతూ పర్వతాన్ని అధిరోహించారని వివరించారు.ఈ సినిమా కోసం హీరో నిఖిల్ కూడా వియత్నాం వెళ్లి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రెండు చేతులతో కత్తి యుద్ధం చేయడంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు.

కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా సినిమాలో నటించిన వందలాది మంది సహాయ నటీనటులకు కూడా వియత్నాం నుంచి వచ్చిన నిపుణులతో కత్తి యుద్ధంలో శిక్షణ ఇప్పించారు

. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 60 రోజుల పాటు భారీ క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు.

# విడుదలకు ముందే 'స్పిరిట్' పై రగడ..

## రివ్యూవర్స్‌కు సందీప్ వంగా సోదరుడి సవాల్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న 'స్పిరిట్' చిత్రంపై అప్పుడే ఓ కొత్త వివాదం రాజుకుంది. సినిమా విడుదల కాకముందే, సినీ విమర్శకులను ఉద్దేశించి సందీప్ సోదరుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రణయ్ రెడ్డి వంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. 'స్పిరిట్' సినిమాను తమ రివ్యూలతో 'చంపేయండి' చూద్దాం అంటూ ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు.

ఇటీవల ఆయన నిర్మాణంలో వచ్చిన 'రోమాంచకం' చిత్రానికి మిశ్రమ స్పందన లభించిన నేపథ్యంలో ప్రణయ్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక సినిమాను తెరకెక్కించడానికి పడే కష్టం తెలియకుండా విమర్శకులు సులభంగా రివ్యూలు రాస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

"మీరు నిర్మాణ రంగంలోకి వస్తేనే ఒక దర్శకుడు కథను తెరపైకి తీసుకురావడానికి ఎంత కష్టపడతాడో, ఎన్ని సమస్యలు ఎదురవుతాయో తెలుస్తుంది" అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే తమ తదుపరి భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' గురించి ప్రస్తావిస్తూ.. "వారికి నిజంగా సత్తా ఉంటే, 'స్పిరిట్' విడుదలైనప్పుడు చూద్దాం. ఆ సినిమా రిలీజ్ అయ్యాక దాని స్పిరిట్‌ను 'కిల్' చేయడానికి ప్రయత్నించండి, అప్పుడు చూసుకుందాం" అని ప్రణయ్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

'స్పిరిట్' సినిమా విషయానికొస్తే.. ప్రభాస్-సందీప్ వంగా కలయికలో వస్తున్న తొలి చిత్రమిది. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ తృప్తి డిమ్రీని ఖరారు చేశారు. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. సల్మాన్ ఖాన్ సినిమాతో పోటీని తప్పించుకోవడానికి 'స్పిరిట్' విడుదల 2027 ఈద్ నుంచి వాయిదా పడుతుందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని చిత్ర నిర్మాణ సంస్థ టీ-సిరీస్ కొట్టిపారేసింది. "సినిమా విడుదల తేదీలో ఎటువంటి మార్పు లేదు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే షూటింగ్ జరుగుతోంది. 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా 'స్పిరిట్' ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని టీ-సిరీస్ ప్రతినిధి స్పష్టం చేశారు.




# రామ్ పోతినేని సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ర్యాపో23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.

నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి.

# పెళ్లి గుర్తుగా పురుషులు కూడా ఏదైనా ధరించాలి: నటి నమిత



ఒకప్పుడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత... పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా వివాహ వ్యవస్థ, మహిళలపై అమలవుతున్న సంప్రదాయ నిబంధనలపై చేసిన వ్యాఖ్యలతో మరోసారి చర్చల్లో నిలిచారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల జీవితాలను, భావోద్వేగాలను కలిపే సమానమైన బంధమని... అలాంటప్పుడు పెళ్లికి సంబంధించిన నియమాలు, బాధ్యతలు కేవలం మహిళలకే ఎందుకు పరిమితం కావాలని ఆమె ప్రశ్నించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.వివాహ ఆచారాల గురించి మాట్లాడుతూ... పెళ్లి తర్వాత మహిళలు ఎలా ఉండాలి, ఏం ధరించాలి, ఏయే సంప్రదాయాలను పాటించాలి అనే విషయంలో సమాజంలో ఎన్నో నియమాలు ఉంటాయని నమిత అన్నారు. కానీ పురుషుల విషయంలో ఇలాంటి నిబంధనలు, ఆంక్షలు చాలా తక్కువగా ఉండటం సరైనది కాదని... మారుతున్న కాలానికి అనుగుణంగా అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వివాహానికి గుర్తుగా మహిళలు మాత్రమే తాళిబొట్టు ఎందుకు ధరించాలని, పెళ్లయిందనే గుర్తింపుగా పురుషులు కూడా ఏదో ఒక గుర్తును ఎందుకు ధరించకూడదని ఆమె అన్నారు.నమిత చేసిన ఈ వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఆధునిక కాలంలో భార్యాభర్తలిద్దరికీ సమాన హక్కులు, ప్రాధాన్యత ఉండాలని కోరుకునే కొందరు నెటిజన్లు ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తుండగా... మరికొందరు మాత్రం తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాల ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని విమర్శలు గుప్పిస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com